fb/prajasakti, www.prajasakti.com

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 38 సంచిక : 74 | విజయవాడ, శుక్రవారం 16 మార్చి 2018 | 12 + 12 పేజీలు వెల : 4.00



టిడిపి ఎంపిలవి

అబద్ధాలు

- అపాయింట్‌మెంట్ అడగలేదు
- రైల్వే జోన్ పరిశీలనలో ఉంది
- కేంద్రమంత్రి పియుష్ గోయల్

2

మోడీ సర్కార్‌పై అవిశ్వాసం

నోటీసిచ్చిన వైసిపి.. టిడిపి మద్దతు

- నేడు సభ ముందుకు
- ప్రత్యేక హోదాకు మద్దతిస్తాం: ఏచూరి
- పలు పార్టీలు సహకరిస్తున్నాయి : వైసిపి ఎంపి



అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరిని కోరుతున్న వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ/ అమరావతి బ్యూరో

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నరేంద్రమోడీ ప్రభుత్వంపై వైసిపి అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎంపి వైవి సుబ్బారెడ్డి లోక్‌సభ సెక్రటరీ జనరల్ శ్రీ వాస్తవ్‌కు గురువారం నోటీస్ అందచేశారు. పార్లమెంట్ నిబంధనలు 17వ చాప్టర్ లోని198(బి) కింద తాము ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నామని, దీనిని శుక్రవారం సభలో ప్రవేశపెట్టాలని ఈ నోటీస్‌లో ఆయన కోరారు. ఈ మేరకు శుక్రవారం తమ పార్టీ ఎంపీలు అందరూ సభకు హాజరయి, అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయాలని వైసిపి విప్‌ను జారీ చేసింది. ఇదే విషయాన్ని వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ధృవీకరించారు. గుంటూరు జిల్లా పాదయాత్రలో ఉన్న ఆయన నరేంద్రమోడీ ప్రభుత్వంపై తాము అవిశ్వాస తీర్మానానికి నోటీస్ అందచేసినట్లు ధృవీకరించారు. మరోవైపు ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అమరావతిలోని టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నివాసంలో సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీంతో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు మినహా మిగిలిన వారందరూ అవిశ్వాసతీర్మానానికి మద్దతుగా నిలవనున్నారు. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టడానికి తాము ప్రయత్నిస్తున్నామని, వివిధ పార్టీల నుండి సానుకూల స్పందన లభిస్తోందని వైసిపి ఎంపి సుబ్బారెడ్డి తెలిపారు. తొలుత ఈ నెల 21వ తేదిన అవిశ్వాసం ప్రతిపాదిస్తామని, మార్చి ఆరున తమ ఎంపీలు రాజీనామా చేస్తారని వైసిపి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, పార్లమెంటు సమావేశాలను ఈ నెలలోనే ముగించే మిగతా 9లో

బిజెపితో కటీఫ్ ?

నేడు టిడిపి పొలిట్‌బ్యూరో నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపితో బంధాన్ని తెంచుకునేందుకు టిడిపి సిద్ధమయ్యిందా ? గత రెండురోజులుగా జరుగుతున్న చర్చలు, సమావేశాలను పరిశీలిస్తే అదే నిజమని తెలుస్తోంది. బిజెపి క్రమంగా తమపై ఒత్తిడి పెంచుతోందని, తమిళనాడు తరహాలో నాయకత్వాన్ని దెబ్బతీసే కుట్ర జరుగుతోందని టిడిపి అధినాయకత్వం కూడా అనుమానిస్తోంది. బుధవారం పవన్‌కళ్యాణ్ విమర్శలతో దాదాపు తమ అనుమానం నిజమే అనే అభిప్రాయానికి మిగతా 9లో

తండ్రి మృతి చెందినా...

కన్నీటితో టెన్త్ పరీక్ష రాసిన ఇద్దరు విద్యార్థినులు

విశాఖ జిల్లా రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థి దుర్మరణం



తండ్రి మరణంతో పుట్టెడు దు:ఖంతో శైలజ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ/అనంతపురం/కశింకోట(విశాఖ)

టెన్త్ పరీక్షలు ప్రారంభమైన గురువారమే పలు జిల్లాల్లో విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ఇద్దరు విద్యార్థినులు వారి తండ్రులు వివిధ కారణాల వల్ల మృతిచెందగా, బాధను దిగమించి తోటి సహచరులు, ఉపాధ్యాయులు ఇచ్చిన మానసిక స్థైర్యంతో పరీక్షలు రాశారు. విశాఖ జిల్లాలో తండ్రితో పాటు బైక్‌పై పరీక్షా కేంద్రానికి వెళుతుండగా కారు ఢీకొనడంతో విద్యార్థి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.

తిరుపతిలో కంటతడితోనే పరీక్షా కేంద్రానికి యమున.

అందరిలాగే ఏడాది పాటు కష్టపడి చదివింది యమున. గురువారం రాత్రంతా చదివి ఆలస్యంగా పడుకుంది. వేకువజామునే లేచి మళ్లీ చదవడం ప్రారంభించింది. మరో గంటలో పరీక్ష. అవసరమైన ప్యాడ్, పెన్ను, జామెంట్రీబాక్స్, హాల్‌టికెట్ సర్దుకుంటోంది. ఇంతలో ఉన్నట్లుండి పిడుగులాంటి వార్త. పక్కగదిలో తల్లి రోదన. వెళ్లిచూస్తే తండ్రి విగతజీవిగా పడి ఉన్నారు. నిద్రలోనే ప్రాణం పోయింది. తల్లీచెల్లె బోరున విలపిస్తున్నారు. ఒకపక్క కనిపెంచి జీవితాన్ని ఇచ్చిన తండ్రి మరణం, మరోపక్క జీవితాన్ని నిర్దేశించే పదో తరగతి పరీక్ష. ఆ చిట్టితల్లి మనస్సు విలవిలలాడింది. అంతలోనే తేరుకుని తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో.. ఆయన ఆశయం కోసం తండ్రి లేడనే బాధను దిగమింగి పరీక్షకు పయనమైంది. చదువు చెప్పిన ఉపాధ్యాయులు ధైర్యాన్ని అందించారు. తోటి స్నేహితులు, బంధువులు మానసిక స్థైర్యాన్ని నింపారు. తెలుగు పరీక్ష రాసిన వెంటనే ఇంటికి వచ్చి 'నాన్నా నేను పరీక్ష బాగా రాశాను. నీ పేరు నిలబెడతాను' అంటూ గుండెలు బాదుకుంటూ ఏడవడం అందరినీ కంట తడిపెట్టించింది. యమున నివాసం మిగతా 9లో

ప్రత్యేక హోదాపై

పవన్‌తో కలిసి పోరాటం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

9న కార్యాచరణ ప్రకటన



సిపిఎం నేతలు మధు, వైవి, గఫూర్‌లతో సమావేశమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్

9



దినకరన్ కొత్త పార్టీ

'అమ్మ మక్కల్ మున్నేట్ర కజగమ్'

8



అమెరికా విద్యార్థుల

ఆందోళన

తుపాకీ సంస్కృతికి అతిపెద్ద నిరసన

8

బిజెపిపై

పెరుగుతున్న వ్యతిరేకత

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

- పార్లమెంట్ నిర్వహణలో వైఫల్యం
- త్రిపురలో అరాచకం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా బిజెపిపై వ్యతిరేకత పెరుగుతోందని, అందుకు ఉత్తరప్రదేశ్, బీహార్‌లో జరిగిన ఉపఎన్నికల ఫలితాలు తాజా ఉదాహరణ అని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. మోడీ సర్కార్ తీరుతో 60 ఏళ్లుగా కాపాడుకుటున్న పార్లమెంటరీ విలువలను నిర్వీర్యం అవుతున్నాయని, హక్కులకు భంగం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ నిర్వహణలో బిజెపి సర్కార్ విఫలమౌతోందని, చరిత్రలో ఎన్నడూ లేని సాంప్రదాయాన్ని అమలు చేసేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపైన, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపైన చర్చ జరగటం లేదని, ఇందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరే కారణమని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ లోపల, బయట సమస్యలు తలెత్తినప్పుడు అన్ని పక్షాలతో చర్చించే సాంప్రదాయానికి మోడీ సర్కార్ పూర్తిగా తిలోదకాలిచ్చిందని, ప్రజా స్వామ్యానికి ఇది ఎంత మాత్రం మంచిది కాదని ఏచూరి పేర్కొన్నారు. గురువారం నాడిక్కడ సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌ను సజావుగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని పక్షాలతో చర్చలు జరపాలని, స్తబ్ధతను తొలగించాలని హితవు పలికారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్లమెంటరీ విలువలను దిగజార్చడమే ముఖ్య ఉద్దేశ్యంగా పెట్టుకుందని విమర్శించారు. గుజరాత్ మోడల్ అంటున్నారని, గుజరాత్‌లో అసెంబ్లీ ఏడాదికి కనీసం 30 రోజులు కూడా జరగటం లేదని, అదే విధంగా పార్లమెంట్‌ను తయారు చేసేందుకు మోడీ పూనుకున్నారని ఏచూరి దుయ్యబట్టారు. 2018-19కు సంబంధించిన పది లక్షల కోట్ల బడ్జెట్‌ను ఏవిధంగా కేటాయింపులు చేస్తుందో, ప్రజలకు ఏం చేస్తోందో చర్చించకుండా, ఎవరి అభిప్రాయం కూడా వినకుండా గందరగోళం మధ్య ఆర్థిక బిల్లును మిగతా 9లో



బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి ఈటల

తెలంగాణ బడ్జెట్

లక్షా 74 వేల కోట్లు

అప్పుల ఊబిలోకి రాష్ట్రం: సిపిఎం

12

పార్లమెంట్‌లో కొనసాగిన

హోదా 'పోరు'

- వాయిదాల పర్వంలో సభ
- చర్చ లేకుండా బిల్లులు ఆమోదం
- ఎజెండా ప్రతులు చించేసిన సిపిఎం ఎంపిలు



పార్లమెంట్ భవనంపై నుంచి నిరసన తెలుపుతున్న వైసిపి ఎంపి విజయ సాయిరెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో ఏపి ఎంపిలు చేస్తున్న ప్రత్యేక హోదా, విభజన హామీల పోరు గురువారం కూడా కొనసాగింది. తొలుత పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద టిడిపి ఎంపిలు, గేట్ నెంబర్ 1 వద్ద వైసిపి ఎంపిలు ఆందోళన చేశారు. విభజన హామీలు అమలు చేయాలని, ఏపికి న్యాయం చేయాలని, ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాల హోరెత్తించారు. ఏపికి ప్రత్యేక హోదా కల్పించాలంటూ వైసిపి ఎంపి వి. విజయ సాయిరెడ్డి పార్లమెంట్ భవనంపైకి ఎక్కి నిరసన తెలిపారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు చిత్తూరు ఎంపి శివ ప్రసాద్ రోజుకొక వేషధారణతో పార్లమెంట్ ఆవరణలో వినూత్న నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ముస్లిం వేషంతో నిరసన తెలిపారు. అనంతరం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. తొలుత లోక్‌సభలో టిడిపి, వైసిపి ఎంపిలు వెల్‌లోకి వెళ్లి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్, టిఎంసి, సిపిఎం, టిఆర్‌ఎస్, అన్నాడిఎంకె ఇతర పార్టీలు కూడా తమ తమ డిమాండ్లతో వెల్‌లో ఆందోళన కొనసాగించారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో లోక్‌సభ దద్దరిల్లింది. దీంతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో పరిస్థితి ఏం మారలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళన కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాల హోరెత్తించారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన నడుమ కేంద్ర మంత్రులు బిల్లులను ప్రవేశపెట్టారు. ఆ బిల్లులను ఆమోదించుకునేందుకు ప్రయత్నించగా కాంగ్రెస్ పక్ష ఉపనేత జ్యోతిరాధిత్య సింధియా లేచి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా స్పీకర్ సుమిత్రా మహాజన్ మాత్రం చర్చకు అనుమతించలేదు. బిల్లులపై పెట్టిన సవరణలు కూడా చర్చకు రాకుండా స్పీకర్ చేశారు. సవరణలు మిగతా 9లో



సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా గురువారం విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి ర్యాలీగా వస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

12

టిడిపి, వైసిపి కలిసి పోటీ చేస్తాయా?

బిజెపి యువ మోర్చా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి, వైసిపి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయా అనే అంశంపై ఆ పార్టీలు ప్రజలకు వివరణ ఇవ్వాలని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా కోసం ఎన్డీయేపై వైసిపి శుక్రవారం పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం పెడుతుంటే, టిడిపి మద్దతు ఇవ్వాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు. 2014లో సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్టీలు ఒకదానికి మరొకటి వ్యతిరేకంగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి రాజకీయ విధానాలు చిన్నపిల్లల చేష్టల్లా ఉన్నాయని ఆరోపించారు.



మానవహారం

కేంద్ర బడ్జెట్‌లో కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయించక పోవడంపై నిరసనగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడిన కార్మిక సంఘాలు

కార్మిక సంఘాల మానవ హారం

ప్రజాశక్తి-గాంధీనగర్ (విజయవాడ)

కేంద్ర బడ్జెట్‌లో కార్మికులకు నిధులు కేటాయించకపోవడంతో ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన మహాఘలం కార్యక్రమంలో భాగంగా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యాన స్థానిక లెనిన్ సెంటర్ వద్ద గురువారం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కోశాధికారి ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నెల మొదటి తేదీన ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో కార్మిక సంక్షేమాన్ని విస్మరించిందనీ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం తగదనీ చెప్పారు. కాంట్రాక్ట్ యాక్ట్ సవరణలో ఫిక్సిడ్ టర్మ్, ఎంప్లాయిమెంట్‌ను తొలగించాలన్నారు. ప్రభుత్వ రంగాలను పరిరక్షించాలని, బ్యాకుల నిరర్థక ఆస్తుల పేరుతో కుంభకోణాలకు పాల్పడుతున్న వారిని విదేశాలకు వెళ్లకుండా కట్టడి చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జి.ఓబులేశు మాట్లాడుతూ నూతన మోటారు వాహన చట్టాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, తూర్పు, సెంట్రల్, పశ్చిమ సిఐటియు కార్యదర్శులు గురుమూర్తి, ఎంవి సుధాకర్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, వైఎస్‌ఆర్‌టియు నాయకుడు విశ్వనాథం రవి, ఐఎఫ్‌టియు నాయకులు కోరపాటి రామారావు, శంకర్, ఎఐఎఫ్‌టియు నాయకుడు లక్ష్మణరావు, ఎఐటియుసి నాయకుడు మాజీ ఎంఎల్‌సి పిజె చంద్రశేఖర్ తదితరులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు.



రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

రాష్ట్రంలో గురువారం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అనంతపురం 39, కర్నూలు 38, తిరుపతి, గన్నవరం 37, నిజామాబాద్ 36, నెల్లూరు, రామగుండం, విశాఖ 35, కావలి, ఒంగోలు, కాకినాడ 34, బాపట్ల, మచిలీపట్నం 33, నర్సాపురం 32 డిగ్రీలు చొప్పున నమోదయ్యాయి.

ప్రజ్ఞ

1. నేపాల్ నూతన అధ్యక్షురాలు?
2. ఇటీవల దేశంలో పొడవైన జండాను ఎక్కడ ఆవిష్కరించారు?
3. ప్రపంచ హిందీ సచివాలయాన్ని ఎక్కడ ప్రారంభించారు?
4. ఇటీవల మరణించిన సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఏ దేశానికి చెందినవారు?
5. గ్యాస్ ఆధారిత 'జానోర్-గంధార్ థర్మల్‌పవర్ స్టేషన్' ఎక్కడ ఉంది?

సమాధానాలు 7లో

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. 94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగ పడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి దినపత్రిక, ఎంబి విజ్ఞానకేంద్రం, డోర్.నెం.27-30-4, గవర్నరుపేట, విజయవాడ-520002కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

టిడిపి ఎంపిలవి అబద్ధాలు

- అపాయింట్‌మెంట్ అడగలేదు
- రైల్వే జోన్ పరిశీలనలో ఉంది
- కేంద్ర మంత్రి పియుష్ గోయల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి ఎంపిలు తనను అపాయింట్ మెంట్ అడగలేదని కేంద్ర రైల్వే మంత్రి పియుష్ గోయల్ స్పష్టం చేశారు. గురువారం తన కార్యాలయం(రైల్వే భవన్)లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ఎంపిలను తాను ఉద్దేశ్యపూర్వకంగానే కలవలేదని వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ప్రతి మంగళవారం సాయంత్రం 4 గంటల నంచి 6 గంటల వరకూ ఎంపిలందరినీ కలుస్తుంటానని చెప్పారు. వాళ్లు ఇచ్చే విజ్ఞాపనలు స్వీకరిస్తానని పియుష్ స్పష్టం చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత కుమార్‌తో సమావేశం అయ్యేందుకు మంగళవారం సాయంత్రం



కొద్దిసేపు మాత్రమే తాను కార్యాలయంలో లేనని, అప్పుడు కొద్ది మంది ఎంపిలు తనకోసం ఎదురు చూశారని, అందులో టిడిపి ఎంపిలు ఎవ్వరూ లేరని వివరించారు. టిడిపి ఎంపిలెవరూ తనను అపాయింట్ మెంట్ అడగలేదని, తన కార్యాలయానికి వచ్చినట్లు కానీ తనకు సమాచారం లేదని పియుష్ గోయల్ స్పష్టం చేశారు. రైల్వే జోన్ అంశం పరిశీలనలో ఉన్నట్లు గోయల్ వెల్లడించారు. సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతామని, ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విభజన చట్టంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఎక్కడా లేదని, కేవలం పరిశీలించాలని మాత్రమే ఉందని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై పలు సందర్భాల్లో తాను సమాధానమిచ్చానన్నారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాలను పర్యవసనాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే జోన్‌పై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. సాంకేతిక అంశాలపై కమిటీ ఇంకా అధ్యయనం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. "ఏపికి రైల్వేజోన్ ఇవ్వడం లేదని బిజెడి ఎంపిలతో చెప్పలేదు. ఒరిస్సా ఎంపిలు వారి రాష్ట్రంలో మూడు కొత్త డివిజన్‌లు అడిగారు. అవి ఏర్పాటు చేయడం సాధ్యం కాదని చెప్పాను. ఏపిలో రైల్వేజోన్ ఏర్పాటు చేయలేమని ఒరిస్సా ఎంపిలతో చెప్పలేదు. వారు మీడియాతో అలా చెప్పితే అబద్ధాలు ఆడుతున్నట్టే" అని పియూష్ గోయల్ పేర్కొన్నారు.

తొలిరోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతం

- 99.52శాతం హాజరు
- వెంటాడిన అసౌకర్యాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో/ యాంత్రాంగం

పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. తొలిరోజు 99.52శాతం మంది పరీక్షలకు హాజరయ్యారని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ విఎస్ భార్గవ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,06,367 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 6,03,656 మంది పరీక్ష రాశారని వివరించారు. 2,830 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 2,711 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. రాష్ట్రంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోలేదని వివరించారు. విజయనగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలోగల ప్రయివేటు విద్యా సంస్థల కేంద్రాల్లో విరిగిపోయిన, చాలీచాలని బెంచీలు వేయడంతో పదో తరగతి విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. కొమరాడ మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. గతేడాది ఇచ్చిన ఐడి కార్డులతో ఇద్దరు సిబ్బంది పరీక్షా కేంద్రాల్లో తిరగడం ఈ ఆరోపణకు ఆస్కారమిచ్చింది. ప్రాం గుంటూరు జిల్లా మాచర్ల పట్టణంలోని జెడ్‌పి పాఠశాలలో



గుంటూరు జిల్లా మాచర్లలో పరీక్ష రాయలేకపోయిన విద్యార్థి, తల్లి

పాముల విజయ్‌కుమార్ అనే విద్యార్థి గతేడాది పరీక్షలు రాసి కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. వాటిని మళ్లీ రాయడం కోసమని పాఠశాలకు వెళ్లగా అక్కడ పని చేస్తున్న అటెండర్ వారి వద్ద డబ్బులు తీసుకుని హాల్‌టిక్కెట్ ఇస్తామని చెప్పినా ఇవ్వలేదు.గత హాల్ టిక్కెట్ తీసుకుని వచ్చిన అతనిని అధికారులు పరీక్ష రాయడానికి అనుమతించలేదు. కన్నీటితోనే విద్యార్థి, తల్లి వెనుదిరిగారు. చిత్తూరు జిల్లా నగరి బాలికల పాఠశాలలో మాస్‌కాపీయింగ్ జరిగింది. ప్రైవేట్ స్కూలు టీచర్లు కూర్చుని బిట్‌పేపర్లను రెడీ చేసి పంపించారు.

పవన్ ఏ పార్టీతోనో కుమ్మక్కైనట్టుంది

మంత్రి కళా వెంకట్రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


జనసేన అధినేత పవన్ టిడిపిపై చేసిన విమర్శల వెనుక ఏ పార్టీతోనో కుమ్మక్కైనట్లు స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి కళా వెంకట్రావు ఆరోపించారు. హోదా కోసం కేంద్రంతో పోరాడుతున్న సిఎం చంద్ర బాబుపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆవిర్భావ సభలో రాష్ట్రానికి ఏమి చేస్తారో, ఆ పార్టీ పాలసీ ఏమిటో పవన్ చెప్పకుండా కేవలం టిడిపిపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నట్లున్నారన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదివేముందు పవన్ ఒక్కసారైనా ఆలోశించుకోవాల్సిందని హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరే పార్టీ ఏదైనా కేంద్రాన్ని టార్గెట్ చేయాలిగానీ, సిఎం కుటుంబాన్ని లక్ష్యంగా చేయడమేమిటని ప్రశ్నించారు. హోదా ఇవ్వాల్సిన మోడీని ఒక్కమాట కూడా అనకుండా ముఖ్యమంత్రిపైనే దాడి కేంద్రీకరించడాన్ని ఆయన ఖండించారు. మంత్రి లోకేశ్‌పై కూడా నిరాధార ఆరోపణలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

ఎన్టీఆర్ నాకు దేవుడు

40 ఏళ్ల రాజకీయ జీవితంపై చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

"ఎన్టీఆర్ నాకు దేవుడు...తల్లిదండ్రుల కంటే ఆయననే గొప్పగా గుర్తుపెట్టుకుంటాను. ఎన్టీఆర్ నుంచి ఎంతో నేర్చుకున్నా...దేనికీ భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేసే చొరవ ఆయన నుంచే నేర్చుకున్నా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబుతో పాటు రెవిన్యూశాఖ మంత్రి కెఈ కృష్ణమూర్తి, బలరామ్మూర్తి, అశోక్‌గజపతిరాజులు శాసన సభ్యులుగా అసెంబ్లీలోకి అడుగుపెట్టి నేటికి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అభినందన తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ



సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో పని చేయడం తమకు దొరికిన అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తన రాజ కీయ ప్రవేశం, రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, జాతీయ స్థాయిలో రాజకీయాలో వచ్చిన అవకాశాలను గుర్తు చేశారు. ప్రజా సేవ చేయడానికి ఇతరులెవరికీ దక్కని అద్భుతమైన అవకాశం తనకు దక్కిందన్నారు. "ఇదో అరుదైన అనుభవం. అరుదైన అనుభూతి. రాజకీయ నాయకుడిగా కాదు....ప్రజా సేవకుడిగా 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని గుర్తు చేసుకుంటే చాలా సంతృప్తి కలుగుతోంది" అని అన్నారు. సభ్యులు తమ అనుభవాలు చెబుతుంటే పాత జ్ఞాపకాలన్నీ కళ్లముందు కనిపిస్తున్నా యన్నారు. పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా కుటుంబం కంటే కార్యకర్తలతోనే ఎక్కువగా గడిపానన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో భార్య భువనేశ్వరి సహకారం కూడా మరువలేనిదన్నారు. తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు గానీ, తాను సీఎంగా ఉన్నప్పుడు కానీ ముఖ్యమంత్రి కూతురిగా, భార్యగా ఏనాడూ ఆలోచించలేదన్నారు. ఎప్పుడూ సామాన్య మహిళలు ఆలోచించినట్లుగానే ఆలోచించేద న్నారు. ఇంత ధైర్యంగా పని చేస్తున్నానంటే...తన సతీమణి, కుటుంబ సభ్యులే కారణమన్నారు. వారంలో ఒక రోజు కుటుంబ సభ్యుల కోసం కేటాయించాలని వారు కోరుతున్నారని, అయితే వారి కోరిక తీర్చలేకపోవడం బాధగా ఉందన్నారు.

ప్రత్యేకం

పవన్ వ్యాఖ్యలతో టిడిపిలో కలకలం

- జాగ్రత్తగా విమర్శలు చేయాలని నేతలకు సీఎం సూచన
- బిజెపి హస్తం ఉందంటూ నేతల విమర్శలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జనసేన ఆవిర్భావ సదస్సులో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలపై టిడిపిలో కలకలం బయలుదేరింది. నిన్న మొన్నటి వరకూ తమకు మిత్రపక్షంగా ఉన్న పవన్ ఒక్కసారిగా తమ పార్టీపై చేసిన ఆరోపణలు ఆశ్చర్యానికి గురిచేశాయని టిడిపి నేతలు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. గురువారమంతా అసెంబ్లీ లాబీ, సచివాలయం సహా అన్ని జిల్లాల్లోనూ దీనిపైనే సంభాషణలు జరిగాయి. భూ కబ్జాలు, మహిళలపై అఘాయిత్యాలు వంటి వాటిపై టిడిపి అధిష్టానం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడాన్ని పవన్ ప్రస్తావించారు. దీనిపై టిడిపిలో అంతర్మథనం మొదలైంది. ఇప్పటికే బిజెపికి దూరం కావడం వల్ల వచ్చే ఎన్నికల్లో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ దూరం అయితే తమ ఓటు బ్యాంకుకు భారీగా గండిపడినట్టేనని టిడిపి నాయకులు మథన పడుతున్నారు. గత ఎన్నికల్లో కేవలం 1.5 శాతం ఓట్ల తేడాతోనే టిడిపి అధికారంలోకి వచ్చింది. గతంలో మద్దతుపలికిన సామాజిక వర్గాలు క్రమంగా దూరం అవుతున్నారు.



దీంతో పవన్ కళ్యాణ్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న టిడిపికి ఆయనే నేరుగా విమర్శలు చేయడంతో ఒక్కసారిగా కలవరపాటుకు గురవుతున్నారు. పవన్‌పై ఇప్పటి వరకూ ఎంతో గౌరవంగా ఉంటూ వచ్చామని కానీ ఆయన ఆకస్మికంగా చంద్రబాబు, లోకేష్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ఇప్పటి వరకూ ఇతరపార్టీలు చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అయిందని పలువురు టిడిపి నేతలు వాపోతున్నారు. పైకి గాంభీర్యంగా ఉన్నా పవన్ మాట్లాడిన విషయాల్లో ఇప్పటికే కొంత మంది టిడిపి ఎమ్మెల్యేలు, ఇతర నేతలు కూడా అంతర్గత సమావేశాల్లో ప్రస్తావించిన అంశాలే ఉన్నాయని వీటిపై చాలా కాలంగా పార్టీ అధినేత, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు పట్టించుకోక పోవడం వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్న మాట వాస్తవమేనని కొందరు నేతలు అంగీకరిస్తున్నారు. ఇటీవల మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు ప్రత్తిపాడు నియోజకవర్గంలో మంత్రి పుల్లారావు అనుచరులు రూ.100 కోట్ల మట్టి అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలపై ఉన్నత స్థాయిలో చర్యల్లేవు. పవన్ చేసిన ఆరోపణలకు సంబంధించి కొంత సమాచారం టిడిపిలో అస మ్మతి వర్గాల నుంచి కూడా పవన్ అనుచరులకు చేరి ఉంటుందనే చర్చ కూడా ఆ పార్టీలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో పవన్ ఆరోపణలు వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో ఎవరి స్థాయిలో వారు పవన్‌కు సన్నిహిత వర్గాల నుంచి సమాచారం తెలుసుకుంటున్నారు. ఇదిలా ఉండగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం ఉదయమే టిడిపి నాయకులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల వెనక బిజెపి నేతలున్నారని వారు రాసిన ఇచ్చిన స్క్రిప్టు పవన్ చదివారని చెప్పారు. దీనిపై మీరు ఆచితూచి విమర్శలు చేయండి. వ్యక్తిగత విమర్శలు చేయవద్దు... బిజెపితో పవన్ జతకట్టారన్న రీతిలో విమర్శలు చేయాలని దిశానిర్దేశ్యం చేశారు. రాష్ట్ర టిడిపి కార్యాలయంలో వేర్వేరుగా పలువురు నాయకులు మీడియా సమావేశాలు నిర్వహించారు. మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎండి హిదాయత్, రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగారావు, మాజీ మంత్రి శనక్కాయల అరుణ విలేకరులతో మాట్లాడుతూ పవన్ విమర్శల వెనుక బిజెపి ఉందన్నారు. చంద్ర బాబు నాయుడు, లోకేష్‌పై అవినీతి ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఆ తరువాత కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామాంజనేయులు, పాలదాసు కృష్ణమూర్తి,బ్రహ్మం చౌదరి, శోభారాణి తదితరులు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తప్పుపట్టారు. నాలుగేళ్లుగా అనేక సమస్యలపై చంద్రబాబును కలుస్తున్న పవన్‌కు ఇన్ని అంశాలు ఇప్పుడే గుర్తుకు వచ్చాయా ప్రశ్నించారు.

సంక్షిప్తం

రాజ్యసభకు ముగ్గురూ ఏకగ్రీవమే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాజ్యసభకు నామినేషన్ వేసిన ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన శాసనమండలి కార్యదర్శి సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు వైసిపి నుంచి ఎన్నికైన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి ఆయన నియామకపత్రాన్ని గురువారం అందించారు.

19న టెట్ ఫలితాలు

కన్వీనర్ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు వాయిదా పడ్డాయి. ఈ నెల 16న విడుదల కావాల్సిన ఫలితాలను 19న ప్రకటిస్తామని టెట్ కన్వీనర్ ఎ సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 21 నుంచి మార్చి 2 వరకు జరిగిన టెట్ పరీక్షకు 4,10,828 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-1కు 1,71,052,పేపర్-2కు 1,81,304, పేపర్-3కు 58,472 మంది హాజరయ్యారు. ఈ నెల 13న పరీక్ష ఫైనల్ కీ ని విడుదల చేశారు. శుక్రవారం విడుదల చేయాల్సిన ఫలితాలను ఈ నెల 16న మానవ వనరుల శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేయనున్నారు.

ప్రొఫెసర్ పోస్టులకు ఏప్రిల్‌లో పరీక్ష

ఎపిపిఎస్సీ

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రంగం సిద్ధమయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 13 యూనివర్సిటీల్లో సుమారు 1300 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్లు అన్ని యూనివర్సిటీలు విడివిడిగా విడుదల చేశాయి. స్క్రీనింగ్ పరీక్ష ఎపిపిఎస్సీకి ప్రభుత్వం అప్పగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఏప్రిల్ 9 నుంచి 13 వరకు పరీక్షలు ఉంటాయని ఎపిపిఎస్సీ కార్యదర్శి వైఎస్టీ సాయి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు psc.ap.gov.in వెబ్‌సైట్ చూడాలని కోరారు.

సిపిఎం అఖిల భారత మహాసభలపై విస్తృత ప్రచారం

- 25 నుంచి బస్సు జాతాలు
- ప్రచార కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో

సిపిఎం 22వ అఖిల భారత మహాసభలను పురస్కరించుకొని ప్రజా సమస్యలను ప్రతిబింబించే విధంగా విస్తృత ప్రచారం చేయాలని అఖిల భారత మహాసభల ప్రచార కమిటీ సమావేశం నిర్ణయించింది. మహాసభలకు సంబంధించి గోడ రాతలు రాయాలని, అదేవిధంగా అమరవీరుల స్మారకంగా పోరాట ఘట్టాలతో బ్యానర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రచార కార్యక్రమంపై సమీక్ష చేశారు. మార్చి 25 నుంచి రెండు బస్సు జాతాలు ఇబ్రహీంపట్నం, భువనగిరి నుంచి ప్రారంభించి 12 రోజులపాటు అన్ని జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ జాతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రజలపై మోపుతున్న భారాలు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సమావేశం అభిప్రాయపడింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాల ప్రధాన కూడళ్లలో జెండాలు, తోరణాలతో అలంకరణ చెయ్యాలని సమావేశం నిర్ణయించింది. మహాసభ ప్రచారంలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించి, యువతను భాగస్వాములను చేయాలని, వివిధ అంశాలపైన చైతన్యపరుస్తూ సెమినార్స్ నిర్వహించాలని నిర్ణయించింది. సమీక్షలో సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జాన్ వెస్లీ, జంగారెడ్డి, కిల్లె గోపాల్, అడివయ్య, వివిధ జిల్లాల ప్రచార కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

హోదాను నీరుగార్చేలా పవన్ వ్యాఖ్యలు

మంత్రి సిద్ధా రాఘవరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం ప్రత్యేక హోదా ఉద్యమం చేస్తుంటే దానిని నీరుగార్చేలా పవన్ కళ్యాణ్ మాట్లాడారని పర్యాటక, అటవీ శాఖ మంత్రి సిద్ధా రాఘవరావు అన్నారు. మోడీపై ఒక్క మాట కూడా మాట్లాడని, ప్రతిపక్ష నేత జగన్ అవినీతిపై దృష్టి సారించని పవన్ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడే సిఎంపై నిందారోపణలు చేశారని గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన విధివిధానాలు ప్రజలకు వివరించకుండా నిరాధార ఆరోపణలు చేశారని తెలిపారు. గత పదేళ్ల నుంచి చూస్తే కాంగ్రెస్ హయాంలో 2004 నుంచి 2011 వరకు దాదాపు 3816 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం విక్రయించగా కేవలరం రూ 69.7 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో దాదాపు 5252 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం విక్రయించి, ఆదాయం రూ 1231 కోట్లకు పెంచామని వివరించారు. అలాగే కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో 14,864 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేస్తే, ఈ మూడేళ్ల టిడిపి హయంలో 12, 474 మందిని అరెస్ట్ చేసి 2,101 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెడ్ శాండర్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ పటిష్టపరిచామని పేర్కొన్నారు.

బిందు, సూక్ష్మ సేద్యానికి రూ.1,125 కోట్లు

మంత్రి సోమిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బిందు, సూక్ష్మ సేద్యానికి రూ.1,125 కోట్లు ఖర్చు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మొత్తంలో కేంద్రం రూ.425 కోట్లు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.700 కోట్లు వెచ్చించిందన్నారు. మంగళగిరి హ్యాపీ రిసార్ట్స్ క్లబ్‌లో జరిగిన ఎఎంసి ఛైర్మెన్‌ల శిక్షణ తరగతుల్లో గురువారం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచి మరింత గిట్టుబాధర కల్పించేందుకు తీసుకున్న చర్యల ఫలితంగా వ్యవసాయ విభాగంలో 2017-18 ఏడాదికి 17.3 శాతం, హార్టికల్చర్‌లో 18.62 వృద్ధిరేటు సాధించామన్నారు. జాతీయ స్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వృద్ధి రేటు 2 శాతం మాత్రమే నమోదవగా రాష్ట్రంలో మొదటి అర్థ సంవత్సరంలో 25.6 శాతం నమోదయ్యిందన్నారు. 13.48 లక్షల మట్టినమూనాలు సేకరించి 54 లక్షల రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. వీటి ఆధారంగా రైతులకు సూక్ష్మ పోషకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కర్నూలులోని తంగెడెంచ గ్రామంలో 650 ఎకరాల్లో అమెరికాలోని అయోవా యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి పరిశోధన, సీడ్ ప్రాసెసింగ్ సదుపాయాల కల్పనకు రూ.650 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంట దిగుబడులు పెంచడానికి దృష్టి సారించడంతోపాటు రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర కల్పిడంపై దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ వి.వి.వి చౌదరి, గుంటూరు మిర్చి యార్డు ఛైర్మెన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు చిన్నారులకు మంత్రి అఖిల ప్రియ అభినందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూచిపూడి నృత్యం అద్భుతమైనదని, దాన్ని చిన్న వయసు నుంచే నేర్చుకుంటే బాగా రాణిస్తారని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే కూచిపూడి నృత్య రీతిని మరింతగా ప్రోత్సహించాలన్నారు. కూచిపూడి నృత్యంలో గిన్నిస్ రికార్డు సాధించిన చిన్నారులను మంత్రి అఖిల ప్రియ అభినందించారు. వెలగపూడి సచివాలయంలో గురువారం మంత్రి అఖిల ప్రియను పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందిన నృత్య కళాకారుల బృందం కలిసింది. శ్రీ లలితా కామేశ్వరి నృత్య సదనంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు డి నేహా, పి వర్షిణి, వై వెన్నెల గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని మంత్రి అన్నారు. ఈ చిన్నారులు ఇటీవల జరిగిన సిలికాన్ ఆంధ్రలో గంటపాటు నిర్విరామంగా ఆనంద తాండవం చేసి ఈ గిన్నిస్ రికార్డును సాధించారు. ఈ సందర్భంగా నృత్య సదనం టీచర్ జివివి అలివేలు ఉష, చిన్నారుల తల్లితండ్రులను మంత్రి అభినందించారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్, వెల్ఫేర్ సర్వీస్ పోస్టుల తుది ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి వైద్య విధాన పరిషత్‌లో ఎపిపిఎస్సీ నిర్వహించిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, వెల్ఫేర్ సర్వీస్ విభాగంలో నిర్వహించిన పోస్టుల తుది ఫలితాలను ఎపిపిఎస్సీ వెల్లడించింది. పోస్టులకు ఎంపిక అయిన అభ్యర్థుల జాబితాను psc.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కార్యదర్శి సాయి తెలిపారు.

ఉద్యోగుల హెల్త్ కార్డులు అమలు కావడం లేదు

700 మంది ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లివ్వాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కత్తి నరశింహారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు సక్రమంగా అమలు కావడం లేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కత్తి నరశింహారెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ హెల్త్ కార్డులు ఇతర రాష్ట్రాల్లో పనిచేయడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, హైదరాబాద్‌లో 20 ఆసుపత్రులు, బెంగళూరులో వైదేహి, రాయవేలూరులో సిఎంసి ఆసుపత్రుల్లో నగదురహిత సేవలందించే విధంగా హెల్త్‌కార్డుల పరిధిలోకి తీసుకొస్తామని అసెంబ్లీలో మంత్రి హామీ ఇచ్చారన్నారు. 2014 డిసెంబరు21న విడుదల చేసిన జీవో నెంబరు 159 ప్రకారం కడప, కర్నూలు జిల్లాలకు చెందిన వారు బిల్లులు క్లెయిమ్ చేసుకునే అవకాశం లేక పోవడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రెండు జిల్లాల ఉద్యోగులకు కూడా బిల్లులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ పాఠశాలలు, గ్రంథాలయాలు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. డిజిటల్ తరగతుల పేరుతో పాఠశాలలకు కంప్యూటర్లు సరఫరా చేశారని, బోధనా సిబ్బంది లేకపోవడంతో అవి అటకెక్కాయన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న 700మంది ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి ఆర్టీసి పార్సిల్ క్లియరెన్స్ వారోత్సవాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పార్సిల్ క్లియరెన్స్ వారోత్సవాలను శుక్రవారం నుంచి ఈ నెల 22 వరకు నిర్వహించనున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సి అండ్ పి) ఎన్ వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ కారణంతో నైనా పార్సిల్ డెలివరీ అందని పక్షంలో వాటి పరిష్కారం కోసం ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యల కారణంగా, నూతన సిబ్బంది పొరపాట్లతో ఆలస్యమైన పార్సిల్స్‌ను డెలివరీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి జోన్‌లోనూ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సలహాలు, సూచనలు కోసం 9121019061, 9121019062 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

రెండు రాష్ట్రాలూ పరిష్కరించుకోవాలి

సిఎంకు రఘువీరారెడ్డి ఐదు లేఖలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విభజన తర్వాత ఏర్పడిన సమస్యల్ని ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలని పిసిసి అధ్యక్షులు ఎన్ రఘువీరారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఐదు లేఖలు రాశారు. రెండు ప్రభుత్వాల వల్ల కాకపోతే కేంద్రం జోక్యంతో సరిచేసుకోవాలని సూచించారు. ఈ అంశాలన్నీ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నాయన్నారు. విభజన నేపథ్యంలో అన్యాయానికి గురై ఇబ్బందులు పడుతున్న తెలంగాణ స్థానికేతర ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలన్నారు. అలాగే 2018 సంవత్సరంలో డియస్సీ, పిఈటీ పోస్టుల పెంపుదల చేయాలన్నారు. రజక వృత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలని, వారి సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు.

అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలి



మహిళా సంక్షేమానికి వాళ్లే పునాది

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ వర్కర్లకు, ఉద్యోగులకు జీతాలు పెంచాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. మహిళా సంక్షేమానికి పునాది అంగన్‌వాడీలేనని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల ఆధారంగానే మహిళా శిశు సంక్షేమ శాఖ పనిచేస్తోందని, కానీ వారి సమస్యల్ని మాత్రం ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. మహిళా,శిశు సంక్షేమ శాఖకు గత నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా కేటాయించిన నిధుల వివరాలపై వైసిపి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, దేవసాని చిన్నగోవింద రెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామి అడిగిన ప్రశ్న గురువారం మండలిలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి వారి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టే అన్ని పథకాలను ప్రభుత్వం అంగన్‌వాడీలతోనే చేయిస్తోందన్నారు. ముందు వారి సంక్షేమం పట్టించుకుంటే మహిళల సంక్షేమం గురించి ఆలోచిస్తున్నట్లేనని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కనీస అర్హత కూడా లేని టీచర్లు ఇంగ్లీషును ఎలా బోధిస్తారన్నారు. మూడు అంగన్‌వాడీ కేంద్రాల్ని ఒకటిగా ప్రభుత్వం కలుపుతోందని, ఇలా అయితే పిల్లలు బడికి ఎలా వస్తారని ప్రశ్నించారు. యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రచార కర్తలుగా అంగన్‌వాడీలు పనిచేస్తున్నారని చెప్పారు. కనీస వేతనం రూ.18వేలు అందించి, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ గుడ్లు సరఫరా చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్లు సరఫరా చేసే కోడిగుడ్లు మూడు సైజుల్లో ఉంటున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు, వర్కర్లకు వేతనాలు పెంచిందని, రాష్ట్రప్రభుత్వం ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖతో అంగన్‌వాడీ కేంద్రాల్ని అనుసంధానం చేస్తే మంచి ఫలితాలొస్తాయన్నారు.

కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్ని మూసేయాలి : బిజెపి ఎమ్మెల్సీ సోము

బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయని, కొన్నింటిని మూసేయాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంలో భాగంగా ఇతర రాష్ట్రాల్లో చికిత్స పొందుతున్న రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బిల్లులు చెల్లించడం లేదని కత్తి నరసింహారెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పంచాయతీ కార్మికుల సమస్యలపై పిడిఎఫ్ వాయిదా తీర్మానం

తిరస్కరించిన చైర్మన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 151 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, వారి సమస్యల్ని పరిష్కరిం చాలని కోరుతూ శాసన మండలిలో పిడిఎఫ్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వర రావు, విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివా సులు రెడ్డి వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ ఎన్ ఎండి ఫరూక్‌కు గురువారం అందజేశారు. అయితే, చైర్మన్ ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. బకాయి జీతాలు చెల్లించాలని, గ్రామ కార్యదర్శుల పోస్టుల భర్తీలో 30 శాతం గ్రామ పంచాయతీ కార్మికులకు కేటాయించా లని ఎమ్మెల్సీలు కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎన్ఎంఆర్, పార్ట్‌టైం, ఫిక్స్‌డ్ పేతో సహా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గుర్తింపు కార్డులు, ఇపిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, పెన్షన్‌తో పాటు గ్రామ కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలని, హైకోర్టు తీర్పుకు అనుగుణంగా టెండర్స్ లేకుండానే కార్మికుల్ని ఉద్యోగులుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 13,14,15 తేదీల్లో సమ్మె గురించి ప్రభుత్వానికి ముందుగానే నోటీస్ అందజేశారని, ప్రభుత్వం నుంచి స్పందనా లేకపోవడంతో వేలాది మందితో గురువారం చలో అసెంబ్లీ చేపట్టారని వివరించారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకే రెండవ దశ సంస్కరణలు

మంత్రి కళా వెంకట్రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ఛార్జీలు వినియోగదారులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రెండవ దశ విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఆ శాఖ మంత్రి కళా వెంకట్రావు అన్నారు. శాసనసభలో 'ఇంధన రంగంలో నూతన ప్రేరణలు-పొదుపు' అనే అంశంపై గురువారం జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచేందుకు విద్యుత్ నిల్వపై దృష్టి సారించామన్నారు. అనంతపురంలో 160 ఎంయుల సోలార్, విండ్ హైబ్రిడ్ ప్రాజెక్ట్ విత్ స్టోరేజ్ కెపాసిటీని ప్రారంభించామన్నారు. రూ.600 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు, రూ.900 కోట్లతో లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 18 శాతం విద్యుత్ పంపిణీ నష్టాలుంటే, రాష్ట్రంలో ఇది 9.1 శాతంగా ఉందన్నారు. దీన్ని పూర్తిగా తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ళపై నుంచి వేసిన విద్యుత్ లైన్ల తొలగింపు, కండెక్టర్ల మార్పు చేపడతామన్నారు. అవసరాలకు తగ్గట్టుగా లైన్ల విస్తీర్ణాన్ని పెంచుతున్నామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి 17,520 మెగావాట్‌లుగా ఉందన్నారు. 2014లో 22 వేల మిలియన్ యూనిట్ల లోటును కేవలం రెండు నెలల్లో అధిగమించినట్లు చెప్పారు. అంతకు ముందు తణుకు ఎమ్మెల్యే ఎ.రాధాకృష్ణ మూర్తి, పాలకొల్లు ఎమ్మెల్యే ఎన్.రామానాయుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయ నాగేశ్వరరెడ్డి, కె.అప్పలనాయుడు 'విద్యుత్ రంగంలో నూతన ప్రేరణలు-పొదుపు' అనే అంశంపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్ని వివరించారు.

విజయనగరానికి తాగునీరు : మంత్రి దేవినేని

విజయనగరం పట్టణానికి తాగునీరు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీకుంటుందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శాసనసభలో సభ్యులు లేవనెత్తిన ప్రాధాన్యత గల అంశంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పూర్తయిన అనంతరం తాటిపూడి నుంచి విశాఖకు తరలిస్తున్న నీటిని విజయనగరం తాగు, సాగునీటి అవసరాలకు మళ్లించాలని కోరారు. పోలవరం ఎడమ కాల్వ పనులు 2018 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సిఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. పత్తిపాడు ఎమ్మెల్యే వి.సుబ్బారావు మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ నిండటం లేదన్నారు. కాల్వల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. విజయనగరం పట్టణానికి తాగునీరు, తాటిపూడి ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

పవన్ క్షమాపణ చెప్పాలి

భగ్గుమన్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పవన్ కల్యాణ్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని టిడిపి నేతలు హెచ్చరించారు. లోకేశ్‌పై చేసిన నిరాధారమైన ఆరోపణల్ని వెనక్కి తీసుకోవాలని, బహిరంగక్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై టిడిపి ప్రజాప్రతినిధులు భగ్గుమన్నారు. గురువారం జనసేన ఆవిర్భావ దినోత్సవ సభలో చంద్రబాబు, లోకేశ్‌లపై పవన్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. గురువారం మీడియా పాయింట్‌లో మంత్రి ఆదినారాయణ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాధరెడ్డి, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీమంత్రి పీతల సుజాత, ఎమ్మెల్యేలు అయినాబత్తిన ఆనందరావు, జివి ఆంజనేయులు, సుజాతమ్మ, మీసాల గీత, అనిత, బోండా ఉమామహేశ్వరరావు, జలీల్‌ఖాన్ మాట్లాడారు. పవన్ వ్యాఖ్యల వెనుక బిజెపి హస్తముందన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయాల్సిన తరుణంలో టిడిపి నేతలపై విమర్శలు చేయడం తగదన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టేలా సభలో మాట్లాడటం మంచిది కాదన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడని నాయకుడు ఒక్క చంద్రబాబే అని వారు తెలిపారు.

నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా : జలీల్‌ఖాన్

దుర్గగుడి పార్కింగ్ విషయంలో తనపై పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణల్ని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ నిరూపించలేక పోతే పవన్ కళ్యాణ్ రాజకీయాల నుంచి తప్పుకుంటాడా అని సవాల్ విసిరారు. మైనారిటీ ఎమ్మెల్యేను అవమాన పరిచేవిధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.

టిడిపిని దెబ్బతీసేందుకు మహాకుట్ర

పవన్ వ్యాఖ్యలపై బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తనను ఎవరు తిట్టినా వాటిని ఆశీర్వాదాలుగా స్వీకరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం ఉదయం ఎంపిలు, ఎమ్మెల్యేలు, నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలని మహాకుట్ర జరుగుతోందని, దీనివెనుక పెద్దలున్నారని తెలిపారు. లాలూచీ రాజకీయాలు ప్రజలు సహించరని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు అర్ధరహితమని, గతంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలనే ఇప్పుడు పవన్‌కళ్యాణ్ చేస్తున్నాడని తెలిపారు. పాత నివేదికలు పట్టుకుని పవన్ కళ్యాణ్ అవినీతి అనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఫాతిమా కళాశాల విద్యార్థులకు ఏమీచేయలేదనడం అబద్ధమని తెలిపారు. లోకేష్ ఎవరో కూడా తెలియదని శేఖర్‌రెడ్డి చెప్పారని, తమిళనాడు ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు అతన్ని బోర్డు మెంబరుగా నియమించామని తెలిపారు. తమిళనాడులో తరహా డ్రామాలు ఇక్కడ నడవవని తెలిపారు. బలంగా ఉన్న నాయకులను బలహీనపర్చే కుట్ర జరుగుతోందని తెలిపారు. కుట్రలో భాగంగానే టిడిపిపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై టివి ఛానల్ పోల్ నిర్వహిస్తే అవాస్తమని నివేదిక వచ్చిందని తెలిపారు.

తీవ్రమవుతున్న తాగునీటి సమస్య

శాసనసభ జీరో అవర్ సమస్యల ప్రస్తావన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే కె.ఈరన్న తెలిపారు. శాసనసభ జీరో అవర్‌లో గురువారం ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. ప్రస్తుతం 40 గ్రామాల్లో సమస్య ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని గ్రామాలకు విస్తరించే అవకాశముందన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జూనియర్ డాక్టర్ల డిమాండ్‌లకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా వారం రోజులుగా విశాఖపట్నం లోని ప్రభుత్వాసు పత్రిలో సమ్మె చేస్తున్నారని ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఫైరింగ్ రేంజ్ కోసం ప్రతిపాదించిన వ్యవసాయ భూమిని తీసుకున్నారని, ఇది మరో ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఫైరింగ్ రేంజ్‌ను ఈ ప్రాంతాన్ని మినహాయించాలని కోరారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిర్మించే పంచాయతీరాజ్ రోడ్డు 15 మీటర్ల వెడల్పు ఉండాల్సి ఉండగా, కేవలం 3.5 మీటర్లు మాత్రమే నిర్మిస్తున్నట్లు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ చెప్పారు. దీని వల్ల రోడ్డు ఎడ్జెస్(చివర్లు) ధ్వంసమవడం, ఆక్రమణలకు గురికావడం జరుగుతోంద న్నారు. యలమంచిలి నియోజకవర్గంలోని కొండకర్ల ఆవ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ కోరారు. 2,500 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చెరువు పూడికతీత చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకు అవసరమైన నిధుల్ని విడుదల చేయాలని కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కోరారు. చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా నియోజకవర్గంలోని ప్రజలు గుణదలలోని ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందన్నారు. నియోజవర్గం పరిధిలో కొత్త ఆసుపత్రికి స్థలం అందు బాటులో ఉందని, ప్రతిపాదనలు సిద్ధంగానే ఉన్నాయని చెప్పారు. కొవ్వూరు నియో జకవర్గానికి గృహనిర్మాణ పథకం కింద ప్రత్యేకంగా 5 వేల ఇళ్లను కేటాయించాలని ఎమ్మెల్యే పి.శ్రీనివాసులురెడ్డి కోరారు. గిరిజనులకు ఇళ్ల కేటాయింపులో నిబంధనల్ని సరళతరం చేయాలన్నారు. శెనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతుల వద్ద ఉన్న శెనగలను కొనుగోలు చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పొగాకు పండిస్తే ఇబ్బందులు ఎదురవుతున్నా యని, శెనగ సాగు చేస్తే కొనేవాళ్లు లేరన్నారు. శ్రీకాకుళం పట్టణానికి అవుటర్‌రింగ్ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే లక్ష్మీదేవి ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అధికారులు ప్రతిపాదనల్ని సిద్ధం చేశారని, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా లేదని ఎమ్మెల్యే గని వీరాంజనేయులు తెలిపారు. రాత్రి వేళల్లో విద్యుత్ కోత అధికంగా ఉంటోందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన టైలర్లకు మెటీరియల్ కొను గోలుకు సబ్సిడీ ఇవ్వాలని ఎమ్మెల్యే జి.సూర్యారావు కోరారు. టైలర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన అంశాల్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చారు.

మహిళలపై వేధింపులున్నాయి

విద్యా సంస్థల వద్ద పోలీసుల్ని నియమిస్తాం

హోం మంత్రి చిన్న రాజప్ప

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మహిళలపై వేధింపులున్నాయని హోం మంత్రి చిన్న రాజప్ప స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా స్పీకర్ కోడెల శివప్రసాదరావు గురువారం ప్రశ్నోత్తరాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల వద్ద జరుగుతున్న వేధింపులపై ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, శ్రీనివాసరావులు అడిగిన ప్రశ్నకు హోం మంత్రి సమాధానం చెప్పారు. చాలా సంస్థల్లో వేధింపులు జరుగుతున్నా ,ప్రతిష్టకు భంగం కలుగుతోందని బయట పెట్టడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. దీనిపై చిన్నరాజప్ప స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి వచ్చిన వాటిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అవసరమైతే పోలీస్ కానిస్టేబుల్ లేదా హోంగార్డును నియమిస్తామన్నారు. నిందితులపై 1997 ర్యాగింగ్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకొని అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహిస్తామన్నారు.

మూడున్నరేళ్లుగా తేలని నిరుద్యోగుల లెక్క

నిరుద్యోగ భృతి పథకం ప్రవేశ పెట్టి దానికి నిధులు కేటాయింపు జరిగినా గత మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారో లెక్క తేలకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల అధ్యయనానికి వేసిన కమిటీ త్వరలోనే తమ నివేదికను అందజేస్తుందని, దాని ఆధారంగా భృతిని చెల్లిస్తారని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది నిరుద్యోగులుండే అవకాశముందని, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

చెరువులు చరిత్రలో కలిసి పోతున్నాయి

గుడి కట్టాలన్నా, బడికట్టాలన్నా ప్రభుత్వ సంబంధిత ఏ భవనం కట్టాలన్నా చెరువుల్ని పూడ్చి వేస్తున్నారని, దీంతో మున్ముందు చెరువుల్ని చరిత్రలోనే చూడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయని ఎమ్మెల్యే వేణుగోపాల్‌రెడ్డి పేర్కొ న్నారు. చెరువుల్ని ఆక్రమించకుండా, ఎవరూ పూడ్చకుండా ప్రత్యేక చట్టాన్ని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చెరువులోని నీరు ప్రాణకోటి మనుగడకు అవసరమని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, వాటికి మరమత్తులు చేసి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఎమ్మెల్యేలు ఆశోక్‌రెడ్డి, బుచ్చయ్య చౌదరి, శ్రావణ్‌కుమార్ కోరారు. రాష్ట్రంలో 80 క్యూబిక్ మీటర్ల మట్టిని చెరువుల్లోంచి పూడిక తీశారని, ఇంకో 70 క్యూబిక్ మీటర్ల మట్టిని తీయాల్సి ఉందని, చెరువుల రక్షణకు అన్ని చర్యలూ తీసుకుంటామని మంత్రి దేవినేని ఉమ స్పష్టం చేశారు.

కలుషిత నీటితో క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు

నర్సాపురం నియోజకవర్గంలో కలుషిత తాగునీటితో ప్రజలు క్యాన్సర్, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని ఎమ్మె ల్యే మాధవనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ ఆయన మంత్రిని కోరారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపో వడం, పారిశ్రామిక వ్యర్థాలు కలవడంతో భూగర్భ జలాలతో పాటు కాలువ నీళ్ల కూడా వినియోగానికి పనికి రాకుండా పోతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విప్ పల్లె రఘునాధరెడ్డి, నిడదవోలు ఎమ్మెల్యే శేషారావు, కందుకూరు ఎమ్మెల్యే రామారావులు కూడా తమ ప్రాంత పరిధిలో ఉన్న నీటి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ సమస్యల్ని పరిష్కరించే దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని, వేసవిలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

గాలేరు నగరి పూర్తికి చర్యలు...

గాలేరు నగరి, సుజల స్రవంతి పథకాలకు నిధులు కేటాయించి 2019 మార్చికి పూర్తి చేస్తామని మంత్రి దేవినేని ఉమ స్పష్టం చేశారు. 2014-15కి రూ.74.85 కోట్లు, 2015-16కి రూ.542.79 కోట్లు, 2016-17కి రూ.1032.97 కోట్లు, 2018-19కి రూ. 349 కోట్లు ఖర్చు చేసినట్లు బనగానపల్లి ఎమ్మెల్యే జనార్థనరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

బుడగ జంగాలకు న్యాయం చేయాలి...

సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలా వెనుకబడిన బుడగ జంగాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేలు ప్రభాకరచౌదరి, ఎస్వీ మోహనరెడ్డి, పల్లా సూర్యారావు, బోడే ప్రసాద్‌లు మంత్రిని కోరారు. బుడగ జంగాలు గతంలో ఎస్సీ సామాజిక వర్గంలో ఉన్నా కొన్ని నకిలీ సర్టిఫికెట్లు వస్తున్నాయన్న ఫిర్యాదుతో ఎస్సీ జాబితా నుంచి తొలగించడం జరిగిందని మంత్రి ఆనంద్‌బాబు స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే ఏక సభ్య కమిషన్ వేసిందని కమిషన్ నివేదిక వచ్చిన తరువాత దాని ఆధారంగా బుడగ జంగాలకు తగు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పంచాయితీరాజ్ వ్యవస్థ పటిష్టతకు చర్యలు...

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ వ్యవస్థ పటిష్టానికి ఎన్నో చర్యలు చేపట్టినట్లు మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. పంచాయితీ రాజ్ పటిష్టత, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి పెందుర్తి ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రాజ్యాంగం ప్రకారం పంచాయితీలకు 29 అధికారాలు కల్పించాల్సి ఉన్నా 18 అధికారాలు మాత్రమే అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమన్న బాపూజీ మాటలు ఆదర్శంగా గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

'సింహాచలం' భూములు కేటాయించాలి..

విశాఖపట్నం ఉత్తరం ప్రాంతం మొత్తం కొండవాలుగా ఉంటుందని అక్కడ లబ్ధిదారులకు మధురవాడలో భూములు కేటాయిస్తున్నారని చెప్పిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు దగ్గరలో ఉన్న సింహాచలం భూములను లబ్ధిదారులకు కేటాయించి మధురవాడ లోని ప్రభుత్వ భూములను దేవస్థానానికి ఇవ్వాలన్నారు.

సంపాదకీయం

పవన్ విమర్శలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీ నాల్గవ ఆవిర్భావ దినోత్సవ సభా వేదికపై నుంచి ఎక్కుపెట్టిన విమర్శలు, ఆరోపణలు సహజంగానే రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచనలంగా మారాయి. అధికార తెలుగుదేశం పార్టీపై ఆయన చేసిన విమర్శలకు ఆ పార్టీ ఎంతగా బెంబేలెత్తుతోందో పార్టీ నేతలు చేస్తున్న ప్రకటనలే తెలియజేస్తున్నాయి. రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014 ఎన్నికలకు ముందు హడావిడిగా జనసేన పార్టీని ఏర్పాటు చేసి, ఎన్నికల్లో టిడిపి, బిజెపికి మద్దతిచ్చి, తదుపరి నాలుగేళ్లలో అరుదుగా రాజకీయ తెరపై తళుక్కున మెరిసి అంతలోనే నిశ్శబ్దం పాటిస్తూ వచ్చిన పవన్ కళ్యాణ్ అకస్మాత్తుగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణాస్త్రాలతో విరుచుకుపడడం వెనుక కారణాలేమిటన్నది పక్కన పెడితే ఆయన వేసిన ప్రశ్నలు మాత్రం సరైనవే, రాష్ట్ర ప్రభుత్వమూ, దాని అధినాయకుడూ సమాధానాలు చెప్పి తీరాల్సినవే. ప్రత్యేక హోదాపైనా, విభజన హామీల అమలుపైనా కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహం పట్ల కుతకుత లాడుతున్న ఆంధ్ర ప్రజానీకం ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో కూడా ఈ హామీలను విస్మరించడంతో భగ్గుమన్నది. వామపక్షాలు ఇచ్చిన బంద్ పిలుపుతో అది లావాలా ఎగిసిపడింది. ప్రజల భావాలకు అనుగుణంగానే పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై గళం విప్పారు. వేలాది మంది అభిమానులు హాజరైన మంగళగిరి సభలో ఆయన అధికార తెలుగుదేశంపార్టీపైనా, ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, ఆయన కుమారుడు లోకేష్‌పైనా చేసిన ఆరోపణలు తీవ్రాతి తీవ్రమైనవి. ఈ ఆరోపణలతో రాష్ట్ర రాజకీయాలు వేసవి రాకముందే వేడెక్కాయి. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో చంద్రబాబు విఫలమయ్యారని, కేంద్రం పట్టించుకోకపోవానికి కారణం సిఎం చేసిన అవినీతేనని విమర్శించారు. విభజనతో రోడ్డునపడ్డ రాష్ట్రాన్ని టిడిపి దోచుకుంటోందని, ద్రోహం తలపెట్టిందని తీవ్ర పదజాలం ప్రయోగించారు. లోకేష్ అవినీతి సిఎంకు తెలియదా అని ప్రశ్నించారు. ఇసుక, ఎర్ర చందనం, స్కాం మాస్టర్ శేఖర్‌రెడ్డితో లోకేష్‌కు సంబంధాలు, ఓటుకు నోటు.. ఇలా ఎన్నో అంశాలను ప్రస్తావించారు. బాబువి మూడు మాటలు, ఆరు అబద్ధాలని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అప్పుడు మద్దతిచ్చానని, ఇప్పుడెందుకు పక్కనపెట్టకూడదంటూ నిలదీశారు. పవన్ చేసిన అనేక ఆరోపణలు కచ్చితంగా టిడిపిని బోనులో నిలబెట్టేవే.

తన మిత్రుడు పవన్ సంధించిన విమర్శనాస్త్రాలకు టిడిపి, ముఖ్యమంత్రి తప్పకుండా సమాధానం చెప్పి తీరాలి. కానీ పవన్ సభపై సిఎం, ఇతర టిడిపి నాయకుల స్పందనలు కప్పదాట్లకుమల్లే ఉన్నాయి. పవన్‌ను ఎవరో వెనుకుండి ఆడిస్తున్నారని, మరెవరో స్క్రిప్టు రాసి ఇస్తే చదివిస్తున్నారని, ప్రతిపక్ష నేత జగన్ పత్రిక రాసిన వార్తలను పఠించారనే వ్యాఖ్యానాలు, విమర్శల వెనుక వారు అసలు ప్రశ్నలకు సమాధానాలు చప్పకుండా దాక్కుంటున్నారు. ఇటువంటి దాటవేత ధోరణి వల్ల పవన్ విమర్శలను పరోక్షంగా అంగీకరించనట్లవుతుంది తప్ప తాము అగ్నిపరీక్షలో నెగ్గిన పునీతులమని నిరూపించుకోడానికి పనికిరావు. నాలుగేళ్లలో పల్లెత్తు మాట్లాడని పవన్ ఇప్పుడెందుకు విజృంభిస్తున్నారు, రాత్రికి రాత్రి చంద్రబాబు ద్రోహి అయిపోయాడా అనే టిడిపి వాదన ఎంమాత్రం పొసిగేది కాదు. హోదా లేదు ప్యాకేజీ ఇస్తామని కేంద్రం చెబితే ఎందుకు ఒప్పుకున్నారని పవన్ వేసిన ప్రశ్నకు టిడిపికానీ, సిఎం కానీ సూటిగా జవాబు చెప్పడం లేదు. అదే సమయంలో మట్టి, ఇసుక దందాలపై పవన్ సంధించిన ప్రశ్నలకు కూడా టిడిపి నాయకుల వద్ద బుకాయింపేగాని సరైన సమాధానాలు లేవు. 2000 ఎకరాల్లో నిర్మించ గలిగే రాజధాని కోసం 50 వేల ఎకరాల భూమి రైతులనుండి లాక్కోవడమేమిటన్న ప్రశ్న చాలా కాలంగా చాలా మంది వేస్తున్నదే. ఇప్పుడు అదే ప్రశ్న పవన్ నోటి వెంట వచ్చింది.

అయితే టిడిపిపై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించిన పవన్ హోదా విషయంలో అసలు దోషి బిజెపి గురించి, మోడీ గురించి ప్రస్తావించకపోవడం గమనించదగ్గ విషయమే. ఇప్పటి వరకు నిర్వహించిన బహిరంగసభల్లో చంద్రబాబు, టిడిపి పట్ల మెతక వైఖరి వహించిన పవన్ బిజెపిని మాత్రమే తిట్టారు. ఇప్పుడు దానికి రివర్స్ జరుగుతోంది. గత ఎన్నికల్లో ఎన్‌డిఎకు మద్దతిచ్చిన పవన్ ఇంకా ఆ కూటమిలో ఉన్నారా లేక తెగతెంపులు చేసుకున్నారా అనే విషయాన్ని స్పష్టపర్చలేదు. ఏమైనా రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పవన్ లేవనెత్తిన పలు అంశాలు నేడు తక్షణం ప్రజలను వేధిస్తున్నవే. వాటిని ఎజెండాగా చేసుకుని ప్రజాందోళనకు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజధానిలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులను కలిసి ప్రత్యేక హోదా, విభజన హామీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తదితర అంశలపై చర్చించడం మంచి పరిణామం. ఈ సమస్యలపై ప్రజలను కదిలించి పెద్ద ఉద్యమం నిర్మించినప్పుడు మాత్రమే కేంద్రం దిగివస్తుంది.

ఇదీ విషయం



ఓటూ.. నీకో దండం
ఆడుకోకు జనంతోని...
తీపి చుట్టు చీమల్లా
నేతలంతా నీతోనే!


పదవీ దాహార్తులంత
నీకు పెద్ద ఫాన్లు...
లొంగదీసుకోడానికి నిను
రోజుకెన్నో ప్లాన్లు!

- కొల్లూరు వెంకట్

మరో ప్రస్థానానికి 'మహా' పిడికిళ్లు

'ఈ దేశం ఎవరిదిరా ఈ దేశం మనదేరా
దుక్కిని దున్నే రైతుది, మొక్కను నాటే కూలిది
ఇన్‌లోగోంకా జైత్రయాత్ర
చలా జా రహోహై చలో'

ముంబై పురవీధుల్లో కదం తొక్కిన మహారాష్ట్ర రైతన్నల నెత్తుటి ధారలతో పరవశించిన పాద ధూళి ఇప్పుడు ప్రపంచ ప్రజల మదిలో ఆశలు రేకెత్తించింది. యావత్ భారత దేశంలో మిణుకు మిణుకుమంటోన్న ఉద్యమ స్ఫూర్తి, మట్టిబిడ్డల నెత్తుటి బొబ్బల సాక్షిగా మళ్ళీ ప్రాణం పోసుకుంది. ఆనాడు చైనాలో మావో సే టుంగ్ నేతృత్వంలో శ్రామిక జన విముక్తి కోసం జన సంద్రమై తరలిన లాంగ్ మార్చ్‌ని తలపించే అన్నదాతల పదఘట్టనలవి. మహారాష్ట్రనే కాదు యావత్ భారతదేశాన్నీ కుదిపేస్తూ, వెల్లువలా తరలి వచ్చిన రైతాంగం ఉప్పొంగిన మహా జనసంద్రంలా మారింది. పేదలకూ, ఆదివాసులకూ, అణచబడ్డవారికీ అది పోరాడే శక్తినిచ్చింది. మన దేశంలోనే కాదు ప్రపంచ ప్రజలకూ నూతనోత్తేజాన్నిచ్చింది. ప్రాణమున్న ప్రతి మనిషిలో ఉద్యమ సత్తువ నింపగల శక్తి మహారాష్ట్ర రైతన్నల పాద ముద్రలకుంది. అంతే కాదు. ఎక్కడో లెనిన్ విగ్రహాలు కూల్చేసో, లేక అంబేద్కర్ విగ్రహాలను పడ దోసో అంతా అయిపోయిందని చంకలు గుద్దుకుంటోన్న వర్గాలకిది కనువిప్పు కలిగించింది. సరిగ్గా అదే మహారాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికీ ఒక బలమైన హెచ్చరికను జారీ చేసింది.




మల్లేపల్లి లక్ష్మయ్య

మహా పాదయాత్రకు ముంబై నీరాజనం

పది రోజుల పాటు యాభై వేల మంది రైతులు సాగించిన ఈ మహాపాద యాత్ర ఎక్కడా చిన్న అవాంఛనీయ సంఘటనలకు కానీ, హింసాత్మక ఘటనలకు కానీ తావు లేకుండా మండే ఎండలో మట్టి కాళ్ళతో సుదీర్ఘంగా సాగి ముంబై నగరాన్ని పునీతం చేసింది. వారి నిబద్ధత ముందు మండే సూరీడు సైతం చిన్నబోయాడు. పట్టణ ప్రజలంతా వారి పోరాట పటిమకు సలామ్ కొట్టారు. అన్నం పెట్టారు. నీళ్ళిచ్చారు. తమ గుండెల్లో ఇంత జాగా ఇచ్చారు. నిజానికి వారికేదైనా అయితే ప్రాణం పెట్టేందుకు సిద్ధపడ్డారు. ఇది ఉద్యమ ప్రేమికుల గుండెల్లో ఉద్వేగాన్ని నింపింది. ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించిన సిపిఐ(ఎం) అనుబంధ సంస్థ అఖిల భారత కిసాన్ సభ మొక్కవోని దీక్ష, ఉద్యమ సమర్థత ప్రజల నీరాజనాలందుకుంది.

నాసిక్ నుంచి ప్రారంభమైన ఈ జైత్రయాత్ర 180 కిలోమీటర్ల దూరం సాగింది. మధ్యలో థానే జిల్లాలో రైతులను, ఆదివాసులను తనలో కలుపుకొని ముందుకురికింది. ఇది కేవలం సాధారణ గ్రామాల్లో ఉండే రైతాంగ వెల్లువ మాత్రమే కాదు. నాసిక్, థానే జిల్లాల్లో రగులుకున్న ఆదివాసీ కోపాగ్ని సెగలు ఇందులో భాగమయ్యాయి. ఈ జైత్రయాత్రలో పదం పదం కలిపిన వారిలో మూడు వంతుల ప్రదర్శకులు ఆదివాసీలేనంటే ఆశ్చర్యపడాల్సిన పని లేదు. ఆడ, మగ, తేడా లేకుండా బొబ్బలెక్కినా, రక్తాలు కారుతున్నా లెక్క చేయని సాహసం ఆదివాసీలకే చెల్లు. దారి పొడవునా, రాళ్ళూ రప్పలపై తలలు వాల్చి, కటిక నేలపైనే పడుకొని పట్టుదలగా సాగిన ఈ అన్నదాతల చరిత మరుపురానిది, మరువలేనిది. నాసిక్‌లో ఆదివాసీల జనాభా 25.61 శాతం కాగా, థానేలో 13.9 శాతం. దేశంలో రైతాంగం యావత్తు ఎదుర్కొంటోన్న సమస్యలతో పాటు, ప్రత్యేకించి ఆదివాసీలను అడవి నుంచి దూరం చేసే ప్రయత్నాలు కూడా వారిలో ఆగ్రహాన్ని తెప్పించాయి.



ఇంత ఉవ్వెత్తున రైతాంగం ఉప్పెనలా కదలడానికి తక్షణ కారణం అభివృద్ధి పేరిట వారి భూములను కొల్లగొడుతోన్న వ్యవహారం. ముఖ్యంగా బుల్లెట్ ట్రైన్ కోసం భూమి సేకరణ పేరుతో, నదుల అనుసంధానం పేరుతో భూమిని స్వాధీనం చేసుకోవడంతో ఈ రెండు జిల్లాల రైతులు వేలాది ఎకరాల భూమిని కోల్పోయారు. తమ రక్తాన్ని చెమటగా మార్చడం తప్ప మరో లోకం లేని శ్రమజీవులకు మట్టితో ఉన్న అనుబంధం కడుపు రగిలేలా చేసింది. దీనితో పాటు వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతోన్న రైతాంగాన్ని నిరాశతో కుంగిపోకుండా ఉద్యమ బాటలో నడిపించిన ఘనత అఖిల భారత కిసాన్ సభకు దక్కుతుంది.

రెక్కలు ముక్కలు చేసుకొనే శారీరక శ్రమపై ఆధారపడి, నేలనే నమ్ముకున్న ఆదివాసీల భూమి సమస్య ఈ యాత్రలో ప్రముఖంగా నిలిచింది. ఈ ప్రదర్శన ప్రధానంగా పది డిమాండ్లను ప్రభుత్వాల చెవిని సోకేలా నినదించింది. అసలు ఇంత ఉవ్వెత్తున రైతాంగం ఉప్పెనలా కదలడానికి తక్షణ కారణం అభివృద్ధి పేరిట వారి భూములను కొల్లగొడుతోన్న వ్యవహారం. ముఖ్యంగా బుల్లెట్ ట్రైన్ కోసం భూమి సేకరణ పేరుతో, నదుల అనుసంధానం పేరుతో భూమిని స్వాధీనం చేసుకోవడంతో ఈ రెండు జిల్లాల రైతులు వేలాది ఎకరాల భూమిని కోల్పోయారు. తమ రక్తాన్ని చెమటగా మార్చడం తప్ప మరో లోకం లేని శ్రమజీవులకు మట్టితో ఉన్న అనుబంధం కడుపు రగిలేలా చేసింది. దీనితో పాటు వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతోన్న రైతాంగాన్ని నిరాశతో కుంగిపోకుండా ఉద్యమ బాటలో నడిపించిన ఘనత అఖిల భారత కిసాన్ సభకు దక్కుతుంది.

బుల్లెట్ ట్రైన్లు కాదు బువ్వ పెట్టే భూమి ముఖ్యం

బేషరతుగా రైతుల రుణాలను రద్దు చేయాలన్నది ఉద్యమకారుల పది డిమాండ్లలో తొలి డిమాండ్. గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం అప్పులను రద్దు చేసింది. కానీ చాలామంది రైతులకు ఆ ప్రయోజనం చేకూరలేదు. ఎందు కంటే గ్రామాల్లో ఉన్న చాలామంది వ్యవసాయదారులు కౌలుదారులుగా ఉన్నారు. కౌలుదారులకు ఈ దేశంలో ఏ హక్కూ లేదన్నది నిర్వివాదాంశం. అదేవిధంగా ఆదివాసీ ప్రాంతాల్లో చాలామంది ఆదివాసీ రైతులకు భూమి పట్టాలు లేవు. ప్రభుత్వాలు భూమి ఇచ్చినట్టు లెక్కలు రాసుకున్నా వారికి వారి భూములపై హక్కు లేదు. దానికి సంబంధించిన పథకాలేమీ వర్తించవు. ఇది కూడా వారి ఆగ్రహానికి కారణం. రెండో విషయం వ్యవసాయ రంగ సమస్యల అధ్యయనంపై 2004లో వేసిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలనేది. ప్రతి రైతుకు పంట మీద వెచ్చించే ఖర్చుకు ఒకటిన్నర రెట్లు అధికంగా మద్దతు ధర ఇవ్వాలనేది వీరి డిమాండ్‌లో ప్రధాన విషయం. ఇక మూడో అంశం.. ఆదివాసీల సాగు భూములపై వాళ్ళకు అధికారం కల్పించేందుకు వారి పేరున పట్టాలివ్వాలని, అటవీ సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తద్వారా ఆదివాసేతరులు ఆదివాసీల భూముల్లోకి రాకుండా ఆపాలనేది ఇందులో కీలకం. నాల్గవ డిమాండ్ బలవంతంగా రైతుల భూములను, సూపర్ హైవేల కోసమో, బుల్లెట్ రైళ్ళ కోసమో స్వాధీనం చేసుకోకూడదనీ, అదేవిధంగా గుజరాత్‌కు మహారాష్ట్ర నుంచి నీళ్ళివ్వ కూడదనేది కూడా ఒక ప్రధానమైన డిమాండ్‌గా ముందుకొచ్చింది.

ఈ సమస్యలకు తోడు ఆదివాసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వారిలో కోపాగ్నులు రగిల్చాయి. నాసిక్ జిల్లాలో ఉన్న ఆదివాసీలు చాలా మంది పౌష్టికాహార లోపంతో మృత్యువాత పడుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఏటా 20 వేల మంది దాకా అయిదేళ్ళ లోపు చిన్నారులు చనిపోతున్నట్టు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన వారిలో ఒకరైన సీపీఎం అనుబంధ సంస్థ అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి విజూక్రిష్ణన్ తెలిపారు. వ్యవసాయ సంక్షోభం కేవలం పంటలకు పరిమితం కాదనేది వాస్తవం. సమాజం లోని అన్ని అంశాలపైనా, జీవితంలోని అన్ని రంగాలపైనా దాని ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు తేల్చారు. అదే నాసిక్‌లో జరిగింది.

రైతుల నెత్తుటి కాళ్లకు పరిష్కారం


రైతు ఎదుర్కొంటున్న నష్టాలు, సరైన ధరలు లభించకపోవడమనేది ప్రధాన సమస్యగా ముందుకు వస్తున్నది. రైతు పండించే ఏ పంటైనా సరే సరైన ప్రయోజనం అందించడం లేదు. దీనికి ప్రధాన కారణం రైతుకు, వినియోగదారునికి మధ్య ఉన్న దళారి వ్యవస్థ ప్రధానమైన అడ్డంకి. అది వరి కావచ్చు. కూరగాయలు కావచ్చు. ఇతర ఏరకమైన పండ్లు, లేదా ఇతర వ్యవసాయోత్పత్తులు ఏవైనా కావచ్చు. రైతు అమ్మే ధరకు వినియోగదారుడు అందుకుంటున్న ధరకూ మధ్యనున్న వ్యత్యాసం చాలా ఎక్కువ. రైతు అమ్మే ఒక వస్తువుకి ఒక రేటు అయితే, వినియోగదారుడికి చేరేసరికి ఒక్కొక్కసారి పదుల రెట్లు ధర పెరిగిపోతోంది. ఇది మారాలి. దీనికి ఒక పరిష్కారం, రైతులే తాము పండించిన ఉత్పత్తులను నేరుగా తామే అమ్ముకునే వ్యవస్థ ద్వారా సాధ్యమౌతుంది. వ్యవసాయానుబంధ ఉత్పత్తులను మార్కెట్‌కనుగుణంగా వినియోగంలోనికి తేవడం కూడా అందుకు ఒక పరిష్కారంగా చూడొచ్చు. ఇటువంటి ప్రయత్నాలు కొన్ని అక్కడక్కడా జరుగుతున్నప్పటికీ ఫలితాలు అంతగా సమకూరడం లేదు. అదేవిధంగా నగర నిర్మాణం, రోడ్లు, ఇతర పెట్టుబడిదారుల పరిశ్రమల కోసం ప్రభుత్వాలు, ప్రయివేట్ కంపెనీలు అడవులు మీద కన్నేశాయి. ఆదివాసీల వనరులను కొల్లగొట్టాలని చూస్తున్నాయి. దీనితో ఆదివాసులు మరింత దీనస్థితికి చేరుతున్నారు. గూడు లేని పక్షుల్లా చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లాచెదురౌతున్నారు. ఈ విషయాలే మహారాష్ట్ర రైతులను, ప్రత్యేకించి ఆదివాసీలను నెత్తుటి ధారలుగా నడిపించాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ వాస్తవాలన్నింటినీ గమనించి నిర్దిష్టమైన విధానాలను రూపొందించి, అమలు చేసే చిత్తశుద్ధిని కనపరచాలి. అప్పుడు మాత్రమే రైతుల కోపాగ్ని చల్లారుతుంది. లేదంటే అది మరింత కసితో ఎగిసిపడే అగ్నిజ్వాలగా మారుతుంది. రైతాంగ సమస్యలకు పరిష్కారం దొరికే వరకు మహారాష్ట్ర రైతన్నలు తమ హక్కుల కోసం పరిచిన నెత్తుటి తివాచీ దేశంలోని ప్రతి రైతు గుండెలోనూ పచ్చిగానే ఉంటుందన్నది ప్రభుత్వాలు గుర్తించాలి.

(సాక్షి సౌజన్యంతో)

(రచయిత సామాజిక విశ్లేషకులు,
సెల్ : 97055 66213)

చర్చ

ప్రజల్ని మెట్టెక్కించే ఫ్రంట్ రావాలి



డాక్టర్ చుక్కా రామయ్య

రాజకీయ పార్టీలు కొత్త మిత్రుల్ని ఎంచుకోవడంలో తమదైన శైలిలో ఇప్పట్నుంచే కొత్త కొత్త పేర్లతో ఎన్నికల సమరానికి జేగంట మోగిస్తున్నాయి. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యాన్ని కట్టడి చేసేందుకు గతంలోనూ ఫ్రంట్‌లు ఏర్పడ్డాయి. అయితే, ఎన్నికల సమయంలో ఫ్రంట్ అంటే చాలు.. చర్చంతా దానిపైనే. మీడియా దృష్టంతా అలాంటి రాజకీయాలపైనే. ఎవరు ఎవరితో కలుస్తారు? వారిలో ప్రధాని రేసులో ఉండే నేతలెవరు? సీనియర్ నేతలెవరు? ఆయా రాష్ట్రాల్లో ఆయా పార్టీలకు ఉన్న బలమెంత? ఇలాంటి చర్చలే మనకు కనబడతాయి. అంతే తప్ప రాజకీయ పార్టీల విధివిధానాలు, ప్రజాస్వామిక స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే సమర్థత ఎంత? రాజ్యాంగ స్ఫూర్తి పట్ల ఆయా పార్టీలకు ఉన్న నిబద్ధత, దళితులు, గిరిజనులు, అట్టడగు వర్గాల పట్ల ఆయా పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి, ప్రజలు మెచ్చే పాలనను అందించడంలో ఆయా పార్టీలకు ఉన్న అనుభవం? అధికారంలో ఉన్నప్పుడు ఆయా పార్టీలు తమ రాష్ట్రంలో ఎలాంటి పాలన అందించాయి? ప్రతిపక్షాలు, ప్రజల పట్ల ఎలాంటి పద్ధతి అనుసరించాయి? తదితర అంశాల ప్రాతిపదికగా చర్చలు జరగాల్సిన అవసరం ఉంది. పాలకుల విధానాలు, నిర్ణయాలపై ప్రజలు స్వేచ్ఛగా ప్రశ్నించాలి. ప్రజా బాహుళ్యంలో చెలరేగిన నిరసనల్ని సహనంతో ఎదుర్కొన్నప్పుడే ఆయా ప్రభుత్వాలు ప్రజలకు చేరువకాగల్గుతాయి. అలాంటి రాజకీయ పరిపక్వత, విజ్ఞత కల్గిన రాజకీయ పార్టీలన్నీ కలిసి ఎన్నికల వేళ ఓ ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా ముందుకొస్తే ప్రజలు అక్కున చేర్చుకొనే వీలుంటుంది. అందుకు అవకాశాలు మెండుగా ఉంటాయి.

ఎన్నికల్లో గెలుపోటముల కన్నా ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో పని చేసే రాజకీయ పార్టీలతో వేదిక పుట్టుకొస్తే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. దేశంలో తీవ్ర సమస్యగా ఉన్న ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. పేదరికం, ఆకలి చావులు నిర్మూలనకు అవకాశం ఉంటుంది. అలా కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలాగా మాట్లాడిన పార్టీలతో ప్రజాస్వామిక వ్యవస్థకే ముప్పుగా పరిణమిస్తుంది. అవసరాన్ని బట్టి మాటలు మార్చే సంస్కృతి మంచిది కాదు. లాభనష్టాలు బేరీజు వేసుకొని వెళ్లడానికి ఇదేమీ మార్కెట్ కాదు.. తీసుకున్న ప్రతి నిర్ణయం వ్యక్తిగతమైంది కాకూడదు. సామాజికపరమైంది కావాలి. ప్రతి నిర్ణయం వెనుక ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది గనక. ప్రజల్లో రాజకీయ పరిజ్ఞానాన్ని, చైతన్యాన్ని తీసుకొచ్చే నాయకులు ఈ రోజు ఈ సమాజానికి కావాలి. ప్రజల్లో ఉద్రేకాలు నింపే మాటలు, విద్వేష పూరిత ప్రకటనలు చేసే నాయకుల అవసరం ప్రస్తుత యువతరం అవసరం లేదని గాఢంగా విశ్వసిస్తోంది. దేశంలో కొత్త ఆలోచనా విధానానికి పదును పెట్టి ప్రత్యామ్నాయ పాలనను అందించే రాజకీయ వేదికల కోసం ఎదురు చూస్తోంది. వారి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లే ఆలోచనలు చేయాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపైనా ఉంది. కేవలం ఎన్నికల దృష్టితోనే ఆలోచించొద్దు. ప్రజాస్వామిక వ్యవస్థను బతికించుకొనేందుకు పని చేయండి. సెక్యులరిజంపై మీ అభిప్రాయాలేమిటో స్పష్టంగా సమాజానికి చెప్పండి. ఆ విధంగా మీరు మసలుకోండి. కేవలం ఐదేళ్ల పాటు అధికారం కోసం ప్రజల్ని మభ్యపెట్టే మాటలు చెప్పడం మంచిది కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడుతూ.. అధికారం లోకి వచ్చాక తమకు తోచిన విధంగా సొంత ఎజెండాలను అమలు చేస్తోన్న వైనం దేశ ప్రజలకు కళ్లకు కడుతున్నదే. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వంటి కేంద్రం తీసుకొచ్చిన విధానాలే అందుకు నిదర్శనం. అవినీతి నిర్మూలన, నల్ల ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకొచ్చి దేశ ప్రజలకు పంచుతామంటూ అధికారం లోకి వచ్చిన బీజేపీ హయాంలో నల్లధనం తీసుకు రావడం మాట అటుంచితే.. దేశం లోని బ్యాంకులకు కుచ్చు టోపీలు పెట్టిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, చోక్సీల ఉదంతాలు చోటుచేసుకోవడం తీవ్ర ఆక్షేపణీయం. అందువల్ల, ప్రజలు ఏయే అంశాలపైనైతే కదులుతారో అలాంటి వాటిపై ఎన్నికల సమయంలో మాట్లాడి వారిని ఉద్వేగానికి గురిచేసి ఓటుబ్యాంకుగా మార్చుకోవడం, ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచాక ఇచ్చిన హామీలను పెడచెవిన పెట్టి సొంత ఎజెండాలను అమలుచేసుకొనే ప్రమాదకరమైన విధానాలను రాజకీయ పార్టీలు విడనాడాలి. ప్రజల్ని, ప్రజాస్వామిక వ్యవస్థను మరో మెట్టు ఎక్కించే విధానాలను అమలుచేసినప్పుడే రాజ్యాంగం స్ఫూర్తి నెరవేరుతుంది. మహాత్మా గాంధీ, అంబేద్కర్ వంటి మహనీయుల కలలు సాకారమవుతాయి. ప్రజారంజకమైన పాలనను అందించే దిశగా ఏర్పడే రాజకీయ ప్రత్యామ్నాయ వేదికల్ని ప్రజలు అక్కున చేర్చుకుంటారు.

(రచయిత ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు)

జన వాక్యం

పంచాంగాలు అబద్ధం

ఉగాది వచ్చిందంటే చాలు పంచాంగాలు పట్టుకున్న పంతుళ్ల హడావుడి మొదలౌతుంది. ప్రజల భూత భవిష్యత్ వర్తమానాలు తమ చేతుల్లోనే వున్నట్లు, తాము ఏది చెప్తే అదే జరుగుతుందని అందరినీ నమ్మిస్తుంటారు. దీంతో ఉగాది రోజున తమ ఆస్థాన జ్యోతిష్కులతో పంచాంగం చెప్పించుకోవడం రాజకీయ నాయకులకు ఆనవాయితీగా మారింది. దీన్ని ఆసరాగా తీసుకొన్న వీళ్లు అధికారంలో వున్న వారిని, ప్రతిపక్షంలో వున్న వారిని తమ మాయ మాటలతో బురిడీ కొట్టిస్తుంటారు. భారీగా సంభావనలూ పుచ్చుకుంటారు. ఇటువంటి అనుభవాలు మన రాజకీయ నాయకులకు ఎన్నో జరిగాయి. పంచాంగంలో చెప్పే తిథులు, వారాలు, నక్షత్రాల వంటివన్నీ మన అవసరాల కోసం పెట్టుకున్న పేర్లు తప్ప వాటికి ఎటువంటి ప్రత్యేకత లేదు. వారికి తెలిసిన నక్షత్రాలు కేవలం 27 మాత్రమే. కానీ విశ్వంలో వేల కోట్ల నక్షత్రాలు వున్నాయి. రాసులు కల్పితం. వారు చెప్పే నవగ్రహాలు కూడా కల్పితమే! సూర్యుడు గ్రహం కాదు నక్షత్రం. చంద్రుడు గ్రహం కాదు. భూమికి ఉపగ్రహం. రాహు కేతువులూ కల్పితమే! మిగిలింది ఐదు గ్రహాలు. వాటికీ కులాలు అంటగట్టారు. ఒక్కో గ్రహం ఒక్కో కులం. అలాగే ఎనిమిది దిక్కులను ఎనిమిది మంది దిక్పాలకులు పాలిస్తుంటారట! ఇలా పంచాంగం మొత్తం కట్టుకథలు, కల్పితాలే వుంటాయి. కనుక అశాస్త్రీయ పంచాంగాలను నమ్మి మోసపోవద్దు. ఈ పంచాంగాలు కొంతమంది పొట్టకూటిరాయుళ్లు బతుకు దెరువు కోసం ఏర్పాటు చేసుకున్న తంతు మాత్రమే అన్న వాస్తవాన్ని గుర్తించాలి.

నార్నె వెంకట సుబ్బయ్య,
ఏపి హేతువాద సంఘం.

వ్యాసాలు, ఉత్తరాలు పంపాల్సిన చిరునామా
editpageps@gmail.com

అంతర్జాతీయం

తుపాకులొద్దు వేతనాలు కావాలి!

ఇటీవల పశ్చిమ వర్జీనియా రాష్ట్రంలో ఆకస్మికంగా తలెత్తిన టీచర్ల ఆందోళన తొమ్మిది రోజుల పాటు కొనసాగి అమెరికా వ్యాప్తంగా టీచర్లు, విద్యారంగంలోని ఉద్యోగులలో పోరుబాటను పురికొల్పింది. పాఠశాలల్లో దుండగుల కాల్పులను ఎదుర్కొనేందుకు టీచర్లకు కూడా తుపాకులు అందచేస్తామన్న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మతి లేని మాటలపై టీచర్లు మండిపడుతున్నారు. 'మాకు కావాల్సింది తుపాకులు కాదు, గౌరవంగా విధి నిర్వహణకు అవసరమైన వేతనాలను సమకూర్చా'లని ముక్త కంఠంతో నినదిస్తున్నారు. పశ్చిమ వర్జీనియా మిలిటెంట్ కార్మిక పోరాట చరిత్ర కలిగి వుంది. గత ఎన్నికలలో డోనాల్డ్ ట్రంప్‌కు 68 శాతం ఓట్లు కట్టబెట్టిన రాష్ట్రం. అక్కడి నిబంధనల ప్రకారం నోటీసు లేని ఆకస్మిక సమ్మెలు చట్ట విరుద్ధం. అయినా 20 వేల మంది టీచర్లు, 13 వేల మంది బోధనేతర సిబ్బంది తొమ్మిది రోజుల పాటు సమ్మెకు దిగారు. చివరకు ఐదు శాతం వేతన పెంపుదల కేవలం టీచర్లకే గాక మొత్తం రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ వర్తింపు, ఆరోగ్య బీమా, ఉద్యోగుల వాటా పెంపుదలపై స్తంభన వంటి విజయాలతో వారు సమ్మెను విరమించారు. ఈ సమ్మె అమెరికా వ్యాప్తంగా అనేక ప్రతిస్పందనలకు దారితీసింది.



ఎం కోటేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ అయినా అమెరికా అయినా నయా ఉదారవాద విధానాలను అమలు జరిపేటపుడు ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ సూచనలనే తూచ తప్పకుండా అనుసరిస్తాయి. పాలకులు కూడా వాటినే పాటిస్తారు. అమెరికా విద్యాశాఖ మంత్రి బెట్సీ డేవోస్ ఒక టీవీ కార్యక్రమంలో మాట్లాడుతూ 'వందల కోట్లు, వందల కోట్లు, వందల కోట్ల డాలర్లను ఫెడరల్ ప్రభుత్వం విద్యారంగంపై ఖర్చు చేస్తున్నప్పటికీ సున్నా ఫలితాలు వస్తున్నాయి. మనం విద్యార్థులపై ఖర్చు పెట్టాలి తప్ప స్కూలు భవనాలు, సంస్థలు, వ్యవస్థల మీద కాదు.' అంటూ ఉపన్యాసం చెప్పారు. దేశమంతటా టీచర్ల ఆందోళనలు పెరిగే సూచనల పూర్వ రంగంలో టీచర్లు, ప్రభుత్వ పాఠశాలలపై మంత్రి విరుచుకు పడ్డారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధిలో ప్రపంచంలో అగ్ర స్థానానికి ఎదిగిన అమెరికాలో, ఇతర ధనిక ఐరోపా దేశాలలో ఇప్పటికీ పాఠశాల విద్య ప్రభుత్వ రంగంలోనే వుంది. సున్నా ఫలితాలే వస్తే మరి ఆయా దేశాలు ఎలా ముందుకు పోయినట్లు? విద్యారంగం నుంచి ప్రభుత్వం తప్పుకొనే పథకంలో భాగమే ప్రభుత్వ స్కూళ్లు, టీచర్లపై దాడి అన్నది స్పష్టం.

విద్యా, వైద్యం వంటి సేవారంగాల నుంచి ప్రభుత్వాలు వైదొలిగి ప్రయివేటు రంగానికి వాటిని వదలి పెట్టాలన్నది ప్రపంచ



బ్యాంకు, ఐఎంఎఫ్, ప్రపంచ వాణిజ్య సంస్థల నిర్దేశం, ఆదేశం. దానికి అనుగుణంగానే గతంలో డెమోక్రటిక్ పార్టీ నాయకత్వం లోని బరాక్ ఒబామా సర్కార్, ఇప్పుడు రిపబ్లికన్ పార్టీ నేత డోనాల్డ్ ట్రంప్ సర్కార్ పాఠశాల విద్య మీద దాడి చేస్తోంది. భారీ ఎత్తున ప్రభుత్వ స్కూళ్ల నిధుల కోత, ప్రయివేటు సంస్థలకు నిధుల అందచేతను ముమ్మరం చేస్తున్నది. గొర్రెలకు తోడేళ్లను కాపలాగా పెట్టినట్లుగా ప్రయివేటు స్కూళ్ల ప్రతినిధి అయిన సదరు మంత్రి తన స్వంత రాష్ట్రం మిషిగాన్‌లో, ఇతర చోట్లలో 'కోరుకున్న పాఠశాల', 'విద్యార్థుల సాధికారత', 'విద్యార్థికే ప్రాధాన్యత' వంటి ముద్దు పేర్ల పథకాల కింద విద్యార్థులను కార్పొరేట్ స్కూళ్లకు మళ్లించారు. వారికయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించేలా నిధులను కేటాయించటంలో పేరుమోశారు. ఇటువంటి వారి నుంచి ప్రభుత్వ స్కూళ్ల గురించి, వాటిలో పని చేసే టీచర్ల గురించి ప్రశంసలు ఎలా వస్తాయి? 2008లో సంభవించిన ఆర్థిక సంక్షోభాన్ని సాకుగా చూపి బరాక్ ఒబామా సర్కార్ ప్రభుత్వ స్కూళ్లకు పెద్ద ఎత్తున నిధుల కోత పెట్టింది. అదే సమయంలో స్వతంత్ర పాఠశాలల పేరుతో నడుపుతున్న వాటికి క్రమంగా నిధుల కేటాయింపును ప్రభుత్వాలు పెంచుతున్నాయి. వీటిలో రెండు రకాలు, కొన్ని లాభాపేక్ష లేని యాజమాన్యాల పేరుతో నడిచేవి, మరికొన్ని లాభాల కోసం అని స్పష్టంగా చెప్పి మరీ నడుపుతున్నవి. లాభాపేక్ష లేనివనే పేరుతో నడిచే వాటికి అనేక చోట్ల ప్రభుత్వ స్కూళ్ల భవనాలను ఏదో ఒక సాకుతో అప్పగించారు. అంటే దొడ్డిదారిన ప్రయివేటీకరించటమే. తెలుగు రాష్ట్రాలలో దళితులు, గిరిజనులు ఇతర సామాజికంగా వెనుకబడిన తరగతుల వారికి నాణ్యమైన కార్పొరేట్ విద్య అందించే పేరుతో ప్రయివేటు విద్యా సంస్థలలో చేరిన వారి ఖర్చులను ప్రభుత్వాలు ఆయా సంస్థలకు చెల్లిస్తున్న విషయం తెలిసిందే. అమెరికా, తదితర దేశాలలో అలాంటిదేమీ లేకుండానే ఎవరి పిల్లలు చేరినా ప్రభుత్వాలు నిధులు అందచేస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లు మూతబడే వరకు తల్లిదండ్రులకు ఎలాంటి నొప్పి తగలకుండా ప్రభుత్వమే ఈ ప్రయివేటు స్కూళ్లను పెంచి పోషిస్తుంది. తరువాత ఆ భారాన్ని తల్లిదండ్రులపై నెట్టటం అనివార్యం. ఈ ముప్పును గ్రహించిన టీచర్లు, తల్లిదండ్రులు వీధుల్లోకి వస్తున్నారు. ఈ స్వతంత్ర స్కూళ్లలో యాజమాన్యాలు విద్యాబోధనకు చేస్తున్న మొత్తాలు తక్కువగానూ, ఇతర పేర్లతో చేస్తున్న ఖర్చు ఎక్కువగానూ వుంది. అంటే టీచర్లకు తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నది స్పష్టం.

తాజాగా అమెరికాలోని వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న టీచర్ల ఆందోళనలు, యూనియన్ల నాయకత్వాలతో నిమిత్తం లేకుండా ఎక్కడికక్కడ తలెత్తిన స్పందనతోనే జరుగుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి కార్మిక, ఉద్యోగ సంఘాలు పోరును వదలి సామరస్య బాటను ఎంచుకున్నాయన్నది తెలిసిందే. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ప్రభుత్వం మీద విశ్వాసం వుంచి మార్చి ఒకటవ తేదీ నుంచి విధులకు హాజరు కావాలని యూనియన్ నాయకత్వాలు ఇచ్చిన పిలుపును పశ్చిమ వర్జీనియాలో వీధులకెక్కిన టీచర్లు ఖాతరు చేయలేదు. ఈ పరిణామం తరువాతే ఓక్లహామాలో టీచర్ల సమ్మెకు మద్దతుగా ఏప్రిల్ రెండున ఒక రోజు సమ్మె చేయాలని 32 వేల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నిర్ణయించారు. సమ్మెకు 85 శాతం టీచర్లు, 75 శాతం తల్లిదండ్రులు మద్దతు తెలుపుతున్నారు. సమ్మె నివారణ ఎత్తుగడల్లో భాగంగా ఐదు వేల డాలర్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఎక్కడికక్కడ ఆందోళనా బృందాలు ఏర్పడి సమ్మె పిలుపుతో ముందుకు పోవటంతో విధిలేక యూనియన్ నాయకత్వాలు సమ్మెకు అంగీకరించాయి. అరిజోనా రాష్ట్రంలో వేతన స్తంభన, తరగతిలో విద్యార్థుల సంఖ్య పెంపు, నిధుల కోతకు వ్యతిరేకంగా ఈనెల 28న నిరసన తెలపాలని టీచర్లు పిలుపునిచ్చారు. ప్రతి శుక్రవారం పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించాలని నిర్ణయించారు. యూనియన్ నాయకత్వాలు ఆందోళనను నీరుగార్చేందుకు పూనుకుంటాయని సామాజిక మాధ్యమంలో పలువురు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఓక్లహమా రాష్ట్రంలో ఒక ఫేస్‌బుక్ బృందం ఇచ్చిన పిలుపునకు స్పందించి ఏప్రిల్ రెండున సమ్మెలో పాల్గొంటామని 45 వేల మంది మద్దతు తెలపడాన్ని... అమెరికా కార్మికోద్యమంలో కొత్త ధోరణులకు సూచికగా చెప్పవచ్చు. కెంటకీ రాష్ట్రంలో కూడా ఇదేవిధమైన స్పందన వ్యక్తమైంది.



పచ్చబొట్టు.. ఇది ఇప్పటిమాటకాదు. చాలా ఏళ్ళ నుంచి వింటున్న మాటే. నచ్చినపేరో, మెచ్చిన డిజైనో చేతులపై.. పచ్చబొట్టుగా ముద్రించుకోవడం తరతరాలుగా చూస్తున్నది.. వింటున్నదే. జీవితాంతం చెరగని గుర్తుగా శరీరంపై శాశ్వతంగా ఉండిపోయే పచ్చబొట్టు.. ఇప్పుడు కొత్తగా 'టాటూ'గా రూపాంతరం చెంది ఫ్యాషన్ ప్రపంచంలో సరికొత్తట్రెండ్‌కు బాటలు వేస్తోంది. రాచరికపు కాలంలో వారి..రాజరికానికి గుర్తుగా నిలిచి, ఆనక ప్రేమైక బంధాల చిహ్నంగా సమాజంలో పలురకాలుగా విస్తరించిన నాటి పచ్చబొట్టు.. ఆధునిక హంగులు దిద్దుకోవడంతోపాటు.. ఈపచ్చబొట్టు కళ(టాటూ ఆర్ట్) చాలామంది యువతకు జీవనోపాధిగానూ మారుతోంది. పెళ్ళి, పుట్టినరోజు, కిట్టీపార్టీ, గెట్ టుగెదర్ పార్టీ.. ఇలా నలుగురు కలిసే ఏ సరదా కార్యక్రమం అయినా.. అక్కడ టాటూ కళ చొరబడి.. రంగురంగుల సరదాలు పంచిపెడుతుంది. ఒకప్పటి పచ్చబొట్టు ఎప్పటికీ చెరగని చిహ్నాలుగా మిగిలిపోతే.. ఇప్పటి పచ్చబొట్లుమాత్రం.. ఇలా వాలి.. అలా వెళ్ళిపోయే సీతాకోకచిలుకల్లానూ అలరిస్తున్నాయి. ఫ్యాషన్ ట్రెండ్‌కు అనుగుణంగా రకరకాలు రూపాల్లో విస్తరిస్తున్న టాటూ ట్రెండ్‌పై జీవన ఫోకస్.








పచ్చబొట్లు చెరిగీపోవునులే!

ఆసక్తిఉంటే.. ఉపాధి ఎంతో



టాట్టూల ట్రెండ్ ఇప్పుడు బాగా పెరిగింది. సాధారణ ఫంక్షన్స్‌లలోనూ టాటూ ఆర్ట్ అడుగుతున్నారు. పిల్లలు, మహిళలు.. యువతకు ఇన్‌స్టంట్ టాట్టూలంటే చాలా ఇష్టం. మిగితా ఆర్ట్‌కెరీర్‌లాగానే.. ఆసక్తి ఉంటే టాటూ ఆర్ట్‌ని కెరీర్‌గా మలచుకోవచ్చు

- అన్వర్, టాటూ ఆర్టిస్ట్

ఇందులో..ఉపాధి ఉంది!



టాట్టూ ఇప్పుడు చాలా సులభతరంగా మారిపోయింది. పర్మినెంట్ టాట్టూలకంటే ఇన్‌స్టంట్ టాట్టూలపై యువతకు, చిన్నపిల్లలకు క్రేజ్ ఎక్కువ. టాటూ ఆర్టిస్ట్‌గా ఉపాధి పొందడానికి చాలానే అవకాశాలు ఉన్నాయి.

-శ్రావణి, టాటూ ఆర్టిస్ట్

సెంచరీల మీద సెంచరీలు చేసే కోహ్లీ వొళ్ళంతా టాటూ డిజైన్లే కనపడతాయి. ఒక్క క్రికెటర్ కోహ్లీనేకాదు, ఇతర క్రీడాకారులు, హాలీవుడ్, బాలీవుడ్ యాక్టర్లు, వీజేలు, డీజేలు.. ఫ్యాషన్ ఐకాన్స్, స్టూడెంట్స్, కిడ్స్ ఇలా.. యువత ఎక్కడుంటే అక్కడ టాటూ బొమ్మల సందడే. ఫ్యాషన్ టెండ్ ఇప్పుడు టాటూలు చుట్టూనే తిరుగుతోంది. దీంతో టాటూకళ.. జీవనోపాధినిచ్చే ప్రొఫెషనల్ ఆర్ట్‌గా మారిపోయింది.

గతంలో.. అలా!

పచ్చబొట్టు శరీరానికి రక్షణ కల్పిస్తుందని, శరీరానికి భౌతికమైన శక్తిని సమకూరుస్తుందని, శరీర నొప్పులను నయం చేస్తుందని ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లోని గిరిజనుల విశ్వాసం. ముఖాలపై, గుండె భాగాలు, భుజాలు, ముంజేతులపై పచ్చబొట్లు పొడిపించుకోవడం కొన్ని గిరిజన తెగల్లో ఆనవాయితీ. పూర్వమేకాదు, నాగరిక సమాజంలోనూ పచ్చబొట్ల సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే అది.. గతం. ఇప్పుడు పచ్చబొట్టు పద్ధతులు మారాయి. సూదులకు బదులు, కంప్యూటర్ మిషన్లతో వేసే పద్ధతులు వచ్చాయి. పర్మినెంట్ పచ్చబొట్లతోపాటు ఇన్‌స్టంట్, టెంపరర్లీ టాటూస్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఫ్యాషన్ ట్రెండ్‌కు అనుగుణంగా.. టాటూ ఆర్టిస్టులు ఊరువాడా పెరుగుతున్నారు. షాపింగ్ మాల్స్, వాణిజ్యకూడళ్ళలో 'టాటూ కార్నర్'లు అంతకంతకు ఎక్కువవుతున్నాయి. దీంతో టాటూ ఆర్ట్‌ను వృత్తిగా మలచుకుంటున్నవారెందరో.

ఉపాధినిచ్చే కళ

'ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగావకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అందుకే టాట్టూ ఆర్ట్‌ని వృత్తిగా స్వీకరించాను'. అంటారు టాటూ ఆర్టిస్ట్ అన్వర్. 2005లో హైదరాబాద్ ఐమాక్స్‌లో అన్వర్ టాటూస్ వేయడం మొదలుపెట్టాడు. 2015లో విజయవాడ వచ్చాడు. ఇంజనీరింగ్ చదువుకున్న వారందరూ ఇంజనీర్లే కావాలని పట్టుపడితే ఎవరి జీవితమూ ముందుకు సాగదు. దానిని మనకు అనుకూలంగా మలచుకోగలిగినప్పుడే చదివిన చదువుకు సార్థకత. ఇలాంటి కోవకు చెందిన వాడే ఎస్ కె.అన్వర్. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం, గండరాయి గ్రామానికి చెందిన అన్వర్.. నిజానికి చదివింది బికాం కంప్యూటర్స్. కంప్యూటర్స్‌ఫీల్డ్‌లో ఉద్యోగం రాలేదని నిరాశ చెందకుండా.. కొంతకాలంపాటు టాటూస్ వ్యాపారి దగ్గర పనిచేశాడు. అందులో కొంత అనుభవం వచ్చాక.. 2005లో సొంతంగా టాటూస్ వ్యాపారం మొదలుపెట్టాడు. ఇలా అన్వర్ ఒక్కడేకాదు.. పట్టణ, నగర ప్రాంతాలకు చెందిన చాలామంది యువతీయువకులు టాటూ కళను ఉపాధిగా మలచుకుని విజయంసాధిస్తున్నారు.



పచ్చబొట్టు.. చెరిగిపోవునులే

గతంలో పచ్చబొట్టు అంటే.. సూదితో.. నాటుపద్ధతిలో వేసేవారు. తర్వాత నొప్పి తెలియకుండా వేసే మిషన్లు వచ్చాయి. అయితే ఇలా వేసేవన్నీ శాశ్వతంగా ఉండిపోయే పచ్చబొట్లు. అలాకాకుండా సరదాగా కాసేపు.. కొన్నిరోజులు, కొన్నిగంటలు మాత్రమే శరీరంపై ఉంచుకునే టాట్టూలను ఇప్పుడు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. రకరకాల డిజైన్లగల ప్లాస్టిక్ స్టిక్కర్ల సాయంతో.. స్ప్రే టెక్నిక్‌తో వేస్తున్నారు. పర్మినెంట్ టాట్టూల ధర వేలల్లో ఉంటే.. వీటి ధర మాత్రం వంద, రెండు వందల రూపాయల్లోనే.

కొందరికి సరదాలు పంచే టాట్టూబొమ్మ.. చాలామందికి ఉపాధిగానూ ఆధారమవుతుంది. ముందే చెప్పుకున్నట్టు ఇలావచ్చి అలా మన ముంజేతిపైనో, మెడపైనో వాలి.. ఆనక అంతే వేగంగా చెరిగిపోయే అందమైన సీతాకోక చిలుక ఇది.

ఇన్‌పుట్స్: వైష్ణవిశ్రీ

'ప్యాడ్‌మ్యాన్'కు లేఖ రాసిన ప్యాడ్‌ఉమెన్



ఆమె అసలు పేరు మాయా విశ్వకర్మ. కానీ అక్కడ అందరికీ తెలిసిన పేరు మాత్రం 'ప్యాడ్ ఉమెన్', ప్రాంతీయంగా అందరూ 'ప్యాడ్ జిజ్జి' అని పిలుస్తారు. ఈమె చేసే పనేంటీ? అనేగా సందేహం. ఈ ప్యాడ్ ఉమెన్ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకి, బాలికలకీ రుతుక్రమ పరిశుభ్రతను గురించి అవగాహన కల్పిస్తుంది. మాయా అమెరికాలో ఉండి వచ్చిన మహిళ. ఆదివాసి మహిళల్లో రుతుక్రమ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి వారికి అతితక్కువ ధరలో శానిటరీ ప్యాడ్‌లు అందిస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో మాయా బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్‌కి ఒక లేఖ రాసింది.

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందీ భాషలో విడుదలైన సినిమా 'ప్యాడ్‌మ్యాన్'. అక్షయ్ కుమార్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమా చాలా మంచి ప్రచుర్యాన్ని పొందింది. అయితే మధ్యప్రదేశ్‌లోని నర్సింగ్‌పూర్ జిల్లాకు చెందిన ఆదివాసీ ప్రాంతాల్లో ఈ 'ప్యాడ్‌మ్యాన్' సినిమాను ప్రదర్శించమని తెలుపుతూ ఆ సినిమాలోని కథానాయుకుడికి లేఖ రాసింది మాయా. ఆక్కడ 'ప్యాడ్‌మ్యాన్' సినిమాను చూసి అందులో మెనుస్ట్రువల్ పరిశుభ్రతను తెలిపే చాలా విషయాలు అక్కడి మహిళలకు అవగాహన కల్పిస్తాయని మాయా ఆశించింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు, బాలికలకూ ఈ విషయాలు తెలియడం చాలా అవసరమని ఆ లేఖలో పేర్కొంది. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని పురుషులకు ఈ సినిమా చూపించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపింది. అప్పుడే పురుషులు కూడా మెనుస్ట్రువల్ పరిశుభ్రత అవసరాన్ని తెలుసుకుని మహిళలకు సహకరిస్తారని, సమాజంలో దానిపై ఉన్న అపోహలు తొలగిపోవడానికి సినిమా సహకరిస్తుందని తెలియజేసింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సినిమాకి వినోదపు పన్ను మినహాయింపు కలుగజేసే విధంగా ఒప్పించమని అడిగింది.



రుతుక్రమ పరిశుభ్రతను పాటించే విషయంలో మాయా స్వయంగా ఇబ్బందులను ఎదుర్కొంది. అందువల్లనే దాని అవసరాన్ని ఆమె ప్రచారం చేయడానికి సిద్ధపడింది. మాయా ఈ మిషన్ ప్రారంభించి రెండేళ్లవుతుంది. అమెరికా నుంచి తన సొంత ఊరైన నర్సింగ్‌పూర్ జిల్లాలోని మెహర్‌గావ్ వచ్చిన తర్వాత ఉన్నత చదువులు పూర్తిచేసింది. మధ్యప్రదేశ్‌లో కేవలం 24 శాతం మంది మహిళలు మాత్రమే శానిటరీ ప్యాడ్‌లు వాడుతున్నారని తెలుసుకుంది. అప్పటి నుంచీ ఆదివాసీ ప్రాంతాల్లో మెనుస్ట్రువల్ పరిశుభ్రతపై అవగాహన పెంచే ప్రచారాన్ని పూర్తిస్థాయిలో చేపట్టడానికి నిర్ణయించుకుంది. ★

మీకోసం

ప్లాస్టిక్, కాగితం పూలు లాంటివి దుమ్ము పట్టి మాసిపోయినట్టు కనిపిస్తే వాటిని ఒక పేపర్ బ్యాగ్ లో వేసి ఓ..పిడికెడు ఉప్పు వేసి బాగా ఆడిస్తే దుమ్ము వదిలి పూలు కొత్త వాటిలా కనిపిస్తాయి.



జీవన సౌరభం

కింద పడ్డామని ప్రయత్నం ఆపితే చేసే పనిలో ఎన్నటికీ విజయం సాధించలేము.

ఉత్సాహాన్ని నింపేద్దాం!

ఎలాంటివారికైనా ఏదో ఒక సమయంలో నిరాశా నిస్పృహలు సహజం. ముఖ్యంగా మహిళలకు అటు ఇంట్లో, ఇటు వృత్తి పరమైన



పనులతో అలసిపోయి ఒకానొక సందర్భంలో నిరాశకు గురవుతారు. ఈ ఆలోచనలన్నీ మనలోని ఆనందాన్ని హరించి ఆందోళనకు తెరలేపుతాయి. కాబట్టి ప్రతికూల ఆలోచనలను నియంత్రించుకునే దిశగా ప్రయత్నాలు సాగించాలని మానసిక నిపుణులు అంటున్నారు.


➤ ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడకూడదు. జీవనగమనంలో మంచి, చెడు రెండూ ఉండాలి, ఉంటాయి కూడా. వీలైనంతవరకు మంచినే పరిగణనలోకి తీసుకుని ఆ దిశగా ఆలోచనలను కొనసాగించినప్పుడే ఉత్సాహంగా విజయాల వైపు అడుగు వేయగలుగుతాం.

➤ అంతేకాదు, నచ్చని విషయాల్ని పదే పదే స్ఫురణకు తెచ్చుకోకూడదు. మంచివైపు మనసుని మళ్ళించే ప్రయత్నాలు చేస్తుండాలి. మంచిని పదే పదే స్మరించుకుంటూ, వాటి తాలూకు జ్ఞాపకాల్ని మనసు నిండా నింపుకోవడం ద్వారా నిరాశ పరిచే ఆలోచనలను దూరం చేసుకోవాలి.

➤ కొన్ని సందర్భాలలో ఎంత అదుపు చేసుకోవాలనుకున్నా ఆలోచనలు అదుపులోకి రావు. అలాంటప్పుడు ఓ డైరీ తీసుకొని, మనసులో ఉన్నది రాసుకోవాలి. వాటిని ఒకసారి చదువుకుంటే, అవన్నీ మనకు చాలా సిల్లీగా అనిపిస్తాయి. దాంతో కొంత ఉపశమనం లభిస్తుంది. ★

వీటిని.. శుభ్రంచేయడం మరవొద్దు!

మనం నిత్యం వాడే టివీరిమోట్, ఫ్రిజ్ హ్యాండిల్ కంప్యూటర్ కీబోర్డ్ వంటి వాటిపై సూక్ష్మక్రిములు సులభంగా చేరిపోతాయి. అలాంటప్పుడు వాటిని వాడిన ఆచేతులను మనకు తెలియకుండానే నోటి దగ్గర పెట్టుకోవడం ముఖానికి రాసుకోవడం వలన అవి చర్మంలోకి చేరతాయి. దానివలన చర్మసమస్యలు ఎదురవుతాయి.



దీన్ని నివారించాలంటే ఆ వస్తువులను పదిహేను రోజులకోసారి వెనిగర్‌లో ముంచిన దూదితో శుభ్రంచేయాలి.

బ్యాక్టీరియా ఎక్కువగా చేరే వస్తువుల్లో హ్యాండ్‌బ్యాగు ఒకటి, వీలైనంత వరకూ ఆహారపదార్థాలను లోపల పెట్టకుండా చూసుకోవడం మేలు. ఒకవేళ బ్యాగుల్లో ఆహారపదార్థాలు పెట్టవలసి వస్తే ప్లాస్టిక్ కవరులో ఉంచి హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టండి వారానికి ఒక సారి తేమ లేకుండా బ్యాగును గాలికి ఆరబెట్టండి. ప్రతి పదిహేను రోజులకొకసారి కండిషనర్‌తో శుభ్రం చేయండి.


తాగే నీళ్ల సీసాలు శుభ్రంగా లేకపోతే శరీరానికి హాని కలిగించే బ్యాక్టీరియా చేరిపోతుంది. ప్రతి రెండు రోజుల కొకసారి వేడి నీళ్లలో రెండు చుక్కల నిమ్మరసం, చెంచా వంటసోడా, కొంచెం ఉప్పు వేసి సీసాలను శుభ్రం చేయండి.

చేతి గోళ్లలోనూ క్రిములు సులువుగా చేరతాయి. నిర్లక్ష్యం చేస్తే డయేరియా లాంటి వ్యాదులు వస్తాయి. చెంచా వంట సోడాను నీళ్లలో కలిపి అందులో గోళ్లను ఉంచాలి పదినిముషాలయ్యాక లిక్విడ్ సోప్ తో కడిగేసుకుంటే గోళ్లలో బ్యాక్టీరియా చేరదు. ★

న్యాయ నేత్రం

నా భార్య నాతో పేచీలు పెట్టుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మాకు ఏడేళ్లకొడుకు ఉన్నాడు. అత్తగారు ప్రాధేయపడితే పంపించాను. నామీద మా ఆవిడ 498 ఎ, డివిసి కేసులు పెట్టింది. రెండేళ్లనుంచీ వాయిదాలకు రాకపోతే డివిసి కొట్టేశారు. 498ఎ వాయిదాలు జరుగుతున్నాయి. నా భార్య వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుని కాపురం చేస్తోంది. నా పిల్లాడి పేరమీద కొంత ఆస్తి రాస్తేనే నా దగ్గరికి పంపిస్తానంటున్నారు. నేనేం చెయ్యాలో చెప్పగలరు.

- బొర్రా వెంకట్రావు, మైలవరం.



అలా రెండోపెళ్లి నేరం

విడాకులు పొందకుండా రెండోపెళ్లి చేసుకోవటం నేరం. స్త్రీ పురుషులిద్దరికీ ఇది వర్తిస్తుంది. కాబట్టి, మీ భార్య రెండోపెళ్లి చెల్లదు. అది అక్రమ సంబంధంతో సమానం. ఆ కారణంతో మీరు మీ భార్యనుంచీ విడాకులు పొందవచ్చు. ఇక మీ అబ్బాయి విషయం. 7 సంవత్సరాలు దాటాక, కుర్రాడి కోరిక ప్రకారం కోర్టు వారు 'కస్టడీ' తల్లికో తండ్రికో ఇస్తారు. కాబట్టి, మీరు కోర్టు ద్వారా పిల్లాడి 'కస్టడీ' ని కోరండి.అనుభవజ్ఞుడైన లాయరు సహాయం తీసుకోండి. ★

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది, విజయవాడ.
ఫోన్ నెం : 8330968901
ఇ మెయిల్ : katururavindra trivikram@gmail.com



సెన్సెక్స్ ⬇ 150
33,685

నిఫ్టీ ⬇ 51
10,360

రూపాయి ⬇ 09 పై॥
అమెరికా డాలరుకు రూ.
64.92



వాటర్‌బేస్‌కు అవార్డు..

అత్యంత నాణ్యమైన రొయ్యల దానా తయారు చేస్తున్నందుకు గాను వాటర్‌బేస్ లిమిటెడ్‌కు ఆసియాలోనే 'మోస్ట్ వాల్యూయేబుల్ బిజినెస్ బ్రాండ్ అవార్డు 2018' దక్కింది. ఈ అవార్డును సింగపూర్‌లో జరిగిన ఆసియన్ బ్రాండ్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ఆ కంపెనీ సిఇఒ రమాకాంత్ వి ఆకుల అందుకున్నారు.



ట్రెక్ బైస్కిల్స్ విస్తరణ..

అమెరికాకు చెందిన సైకిళ్ల తయారీ కంపెనీ ట్రెక్ బైస్కిల్స్ భారత మార్కెట్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. గురువారం న్యూఢిల్లీలో ఈ సైకిళ్లను ట్రెక్ ఇండియా కంట్రీ మేనేజర్ నవ్‌నీత్ బంకా విడుదల చేశారు. దేశంలోని ప్రధాన నగరాల్లో 23 మోడళ్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

రూ.21 కోట్ల సమీకరణలో కాప్‌స్టోన్

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

సెక్యూరిటీ, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవలు అందించే కాప్‌స్టోన్ ఐపిఒ ద్వారా రూ.21.19 కోట్ల నిధులు సమీకరించాలని నిర్దేశించుకుంది. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ ఎండి శ్రీకాంత్ కోడలి, సిఒఒ విష్ణు, సిఎఫ్ఒ బ్రెండోన్ పెరియార్, జిఎం వాసుదేవ్ నయ్యర్ మాట్లాడుతూ వచ్చే వారంలో ఐపిఒ ద్వారా 2,30,400 ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నామన్నారు. రూ.10 ముఖ విలువ కలిగిన ఈ షేర్ విలువను రూ.92గా నిర్ణయించామన్నారు. ఐపిఒ కోసం సంస్థను ఎన్ఎస్ఇలోని ఎస్ఎంఇ వేదికలో నమోదు చేశామన్నారు. 2018 మార్చి నాటి ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రెవెన్యూ, నికర లాభాలు వరుసగా రూ.117 కోట్లు, రూ.6 కోట్లుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వచ్చే వారం ఈ ఇష్యూ రానుందని, అయితే కచ్చితమైన తేదిలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. తమకు 6,500 మంది ఉద్యోగులు, 400 పైగా క్లయింట్లు ఉన్నారన్నారు.

పెరిగిన ఎగుమతులు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో భారత ఎగుమతులు 4.5 శాతం పెరిగి 25.8 బిలియన్ల డాలర్లకు చేరాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రీటా తియోతియా తెలిపారు. ఇదే నెలలో దిగుమతులు 10.4 శాతం పెరిగి 37.8 బిలియన్ డాలర్లకు చేరాయన్నారు. కాగా వాణిజ్య లోటు 12బిలియన్ డాలర్లుగా నమోదయ్యిందన్నారు. ఇంతక్రితం జనవరిలో 16.3 బిలియన్ డాలర్ల లోటు చోటు చేసుకుంది.

ఎయిరిండియా అకౌంట్ హ్యాక్

ముంబయి : ఎయిరిండియా అధికారిక ట్విటర్ అకౌంట్ హ్యాక్ అయింది. గురువారం ఉదయం చాలా గంటల పాటు అకౌంట్ హ్యాకింగ్ బారిన పడినట్టు ఆ సంస్థ తెలిపింది. తమ అకౌంట్‌లో పోస్టు అయిన టర్కిస్ భాషా హానికరమైన సందేశాలను తొలగించినట్లు ఎఐ అధికారి తెలిపారు. ఇందులో ఎఐ విమానాలను రద్దు చేసినట్లు, ఇకపై టర్కిస్ ఎయిర్‌లైన్స్‌తో ప్రయాణాలు చేయాలనే సందేశాలను పెట్టారు. ఎఐ ట్విట్టర్ ఎకౌంట్‌కు 1.46 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ ఖాతా రిస్టోర్ అయిందన్నారు.

ఎగ్గొట్టి.. తుర్రుమన్నారు

- **31 మంది ఆర్థిక నేరగాళ్లు పరార్**
- **విచారణ తప్పించుకునేందుకు విదేశాలకు..**



న్యూఢిల్లీ : దేశంలో వివిధ బ్యాంకులకు కోట్ల రూపాయల అప్పులు ఎగ్గొట్టి 31 మంది విదేశాలకు పరార్ అయ్యారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ లాంటి వారు ఆర్థిక నేరాలకు పాల్పడి విచారణను తప్పించుకునేందుకు విదేశాలకు తుర్రుమన్నారు. దేశంలో వివిధ విత్త సంస్థలకు నష్టం కలిగించి, ఆర్థిక నేరాలకు పాల్పడిన 31 మంది విదేశాల్లో తలదాచుకున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ఎంజె అక్బర్ పార్లమెంట్‌కు లిఖితపూర్వకంగా తెలిపారు. దేశం విడిచిన వారిలో లిక్కర్ డాన్ విజయ మాల్యా, నీరవ్ మోడీ, ఆయన భార్య అమీ, కుమారుడు నిషాల్, లిక్కర్ కింగ్ లలిత్ మోడీ, ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీలు ఉన్నారు. అదే విధంగా అశిష్ జబన్‌పుత్ర, పుశ్పేష్ కుమార్ వైద్, సంజయ్ కల్రా, వర్షా కల్రా, ఆర్తి కల్రాలు ఆర్థిక నేరాలకు పాల్పడి నేర పరిశోధన ఏజెన్సీలకు చిక్కకుండా విదేశాలకు చెక్కేసిన వారిలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఈ జాబితాలో ఇంకా సౌమిత్ జెనా, విజయ్‌కుమార్ రెవాభాయ్ పటేల్, సునీల్ రమేష్ రూపాని, సురేందర్ సింగ్, ఆనంద్ సింగ్, హర్‌సాహిబ్ సింగ్, హర్లీన్ కౌర్, జతిన్ మెహతా, చేతన్ జయంతిలాల్ సందేశర, దీప్తి చేతన్, నితిన్ జయంతిలాల్, సవ్యసేథ్, నీలేష్ పరేఖ్, ఉమేష్ పరేఖ్, హేమంత్ గాంధీ తదితరులు ఉన్నారు.

91 మందిపై నిషేధం..!

బడా బాబులు బ్యాంకులకు వరుసగా బురిడి కొట్టించి విదేశాలకు చెక్కేస్తున్న వారిని కట్టడి చేయడానికి కేంద్రం చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వారు దేశం విడిచి వెళ్లిపోకుండా ఆంక్షలు తీసుకురావాలని యోచిస్తున్నామని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన, మోసపూరిత లావాదేవీలకు పాల్పడిన కేసుల్లో నిందితులు లేదా ఆ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించినట్లు తెలిపారు. ఈ తరహా ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మొత్తం 400 మంది వరకు ఉన్నట్లు గుర్తించామన్నారు.

ముఖ్యంగా అందులోనూ 91 మంది దేశం విడిచి వెళ్లకుండా ప్రభుత్వం నిషేధం ప్రకటించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆర్థికశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ఇప్పటికే రూ. 50కోట్లకు పైబడి బ్యాంకు రుణాలు కావాలంటే ఆ ఖాతాదారుల పాస్‌పోర్టు వివరాలను ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే.

పిఎన్‌బిలో మరో మోసం

న్యూఢిల్లీ : నీరవ్ మోడీ అక్రమ లావాదేవీలతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి)లో మరో కుంభకోణం బయటపడింది. ముంబయిలోని పిఎన్‌బి శాఖలో రూ.9.1 కోట్ల రూపాయల మోసం జరిగినట్టు ఆ బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నీరవ్ మోడీ కూడా ఇదే శాఖ ద్వారానే కుంభకోణానికి పాల్పడ్డారు. నీరవ్ కేసు తరహాలోనే చంద్రీ పేపర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా అధికారులు నిధులు సమకూర్చారని తెలుస్తోంది.

ఈ కేసుపై పిఎన్‌బి కాని, చంద్రీ పేపర్ కాని ఎలాంటి ప్రకటన చేయలేదు. పిఎన్‌బికి దాదాపుగా రూ.13వేల కోట్లు మస్కా కొట్టిన నీరవ్ గత నెలలో విదేశాలకు పరార్ అయిన విషయం తెలిసిందే. పిఎన్‌బి గానీ.. ఇటు చాంద్రీ పేపర్ గానీ ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు.

ఆ ఒక్క బ్యాంకులోనే నకిలీ ఎల్‌ఒయులు

న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకులో మినహా ఇంతవరకూ ఏ బ్యాంకులు నకిలీ ఎల్‌ఒయు, ఎల్‌ఒసిలు జారీ చేయలేదని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు తాము జారీ చేసిన ఎల్‌ఒయులను పరిశీలించాయని ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ శాస్త్రీ అన్నారు. వివిధ పిఎస్‌బిల టెక్నికల్, రిస్కు ఆఫీసర్లకు ఏర్పాటు చేసిన వర్క్‌షాప్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిఎన్‌బి జారీ చేసినవి మినహా మిగతా అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చిన ఎల్‌ఒయులు సరైనవేనన్నారు.

వృద్ధి 6.5 శాతమే : ఫిచ్

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం 2018-19లో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అంచనా వేసింది.

2019-20లో ఇది 7.5శాతానికి చేరొచ్చని ఫిచ్ తన గ్లోబల్ ఎకనమిక్ అవుట్‌లుక్ నివేదికలో తెలిపింది. కాగా 2017-18లో అయితే 6.5 శాతానికి పరిమితం కావొచ్చని అంచనా వేసింది. 2016 నవంబర్‌లో కేంద్రం పెద్ద నోట్ల రద్దును ప్రకటించిన తర్వాత నెలకొన్న అనిశ్చిత్తి 2017 జూన్ నాటికి పరిస్థితి మెరుగుపడినట్లు పేర్కొంది. జిఎస్‌టి సమస్యలు కూడా క్రమంగా తగ్గుతున్నాయని తెలిపింది.

ఐస్ మేక్ సౌరశక్తి కోల్డ్ స్టోరేజీలు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రైతుల కోసం అతి తక్కువ ఖర్చు కలిగిన సౌరశక్తివంతమైన శీతల గదులను అందుబాటులోకి తెచ్చినట్లు ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎండి చంద్రకాంత్ పి పటేల్ తెలిపారు. ఆర్థికంగా అందుబాటు ధరల్లో రైతుల కోసం వీటిని ఆవిష్కరించామని ఒక ప్రకటనలో తెలిపారు.

తమ తొలి పోర్టబుల్ సోలార్ ఆధారిత కోల్డ్ స్టోరేజీ రూమ్‌ను దేశీయ సాంకేతికత, డిజైన్, సామర్థ్యంతో రూపొందించామన్నారు. 4-5 టన్నుల సామర్థ్యం కలిగిన ఈ కోల్డ్ రూమ్‌లు రూ.11-12 లక్షల్లో లభ్యమవుతాయన్నారు. వీటి జీవిత కాలం 7-10 సంవత్సరాలుగా ఉంటుందన్నారు. విద్యుతీకరణ లేని, సరిగా ఇంధన సరఫరా లేని చోట్ల ఇది అత్యుత్తమంగా ఉపయోగపడుతాయన్నారు.

విద్య

S.S.C. MODEL PAPER

HINDI PAPER

ద్వితీయ భాష (ప్రాక్టీస్ బిట్ పేపర్లు)

PART - B (1)

विशेष सूचनाएँ :-
1. सभी प्रश्नों केलिए समान अंक निर्धारित है।
2. प्रश्नों के उत्तर सामने दिये हुए कोष्ठक में ही लिखिए।
3. काटे हुए या बदले हुए उत्तरों को अंक नहीं दिये जायेंगे।
1. प्रश्न क्रमांक 1 से 20 तक के उचित उत्तर का 'कैपिटल अक्षर' सामने दिये हुए कोष्ठक में लिखिए।
20 x 1 = 20

1. **हिमालयों की सुंदरता देखने लायक है। (रेखांकित शब्द में प्रत्यय पहचानिए)** ( )
A) ता B) सुं C) रता D) सुंद

2. **गोपाल के माँ - बाप स्वर्ग सिधारे। (रेखांकित शब्द का समास पहचानिए।)** ( )
A) द्विगु B) द्वंद्व
C) तत्पुरुष D) कर्मधारय

3. **गंगादास अपने भाई के साथ शहर में रहता है। रेखांकित शब्द का शब्द भेद पहचानिए।** ( )
A) सर्वनाम B) क्रिया
C) संज्ञा D) विशेषण

4. **उस अबोध बालक को क्यों पीटते हो? (रेखांकित शब्द में उपसर्ग पहचानिए।)** ( )
A) ध B) बोध
C) अबो D) अ

5. **शुद्ध रूप पहचानिए।** ( )
A) मैं पाठशाला जाना
B) मैं पाठशाला जा
C) मुझे पाठशाला जाना है।
D) मैं पाठशाला जाता है।

6. **अध्यापकों के हितोपदेश सुनना चाहिए। रेखांकित शब्द का संधि विच्छेद रूप पहचानिए।** ( )
A) हित + उपदेश B) हि + देश
C) हितो + पदेश D) हितः + आदेश

7. **1967 - इसे अक्षरों में पहचानिए।** ( )
A) उन्नीस सौ साठ B) उन्नीस सौ सढसठ
C) बीस सौ बीस D) दो हजार इकतीस

8. **अतिथि का स्वागत करना भारतीय का संस्कार है। (रेखांकित शब्द का पर्याय पहचानिए।)** ( )
A) मेहमान B) शत्रु
C) देव D) आचार्य

9. **मैं तेनाली नगर का निवासी हूँ। (इस का सही प्रश्न वाचक रूप पहचानिए।** ( )
A) आप कहाँ निवासी है?
B) आप कौन हैं?
C) आप किस नगर के निवासी हैं?
D) ये सब

10. **माता लडके को सुला रही है। (रेखांकित शब्द का लिंग बदलने पर।)** ( )
A) लडकी B) लडकियाँ
C) लडका D) लडकें

11. **राजमाता से बात करते-करते रात हो गयी। (इस वाक्य में पुनरुक्ति शब्द पहचानिए)** ( )
A) राजमाता B) बात
C) रात D) करते-करते

12. **सब से बढ़िया काम करो। (रेखांकित शब्द का विलोम पहचानिए।)** ( )
A) छोटा B) घटिया
C) अबढ़िया D) बड़ा

13. **तात्या स्वामि भक्त था। (रचना की दृष्टि से वाक्य पहचानिए)** ( )
A) सरल B) संयुक्त
C) मिश्रित D) शिथिल

14. **यह आदिवासी का संगीत है। (रेखांकित शब्द का कान बदलने से -** ( )
A) आदिवासें B) आदिवासों
C) आदिवासियाँ D) आदिवास

15. **'दिल बौठ जाना' - इस मुहावरे का अर्थ - पहचानिए।**
A) अधीर होजाना B) धीरज़ बाँधना ( )
C) दुखित होना D) संतोष में आना

16. **सरिता पाटशाला जाती है। (इस वाक्य का काल पहचानिए)** ( )
A) भूत B) भविष्यत
C) संदिग्ध भविष्य D) वर्तमान

17. **चारों वर्णों - तू माता है। उचित कारक चिहन से रिक्त स्थान की पूर्ति कीजिए।** ( )
A) की B) के
C) को D) से

18. **आम मीठा फल है। रेखांकित शब्द से बने भाव वाचक संज्ञा शब्द पहचानिए।** ( )
A) मीठी B) मिठास
C) मिठाई D) ये सब

19. **वह रोज स्कूल जाता है। इस वाक्य में सर्वनाम शब्द है -** ( )
A) रोज B) वह
C) जाता D) स्कूल

20. **'पीउ' - 'पीउ' चातक के गुण - रेखांकित शब्द का तद्भव रूप पहचानिए।** ( )
A) गन B) घण
C) घन D) गण

★

PART - B (2)

विशेष सूचनाएँ :-
1. सभी प्रश्नों केलिए समान अंक निर्धारित है।
2. प्रश्नों के उत्तर सामने दिये हुए कोष्ठक में ही लिखिए।
3. काटे हुए या बदले हुए उत्तरों को अंक नहीं दिये जायेंगे।
1. प्रश्न क्रमांक 1 से 20 तक के उचित उत्तर का 'कैपिटल अक्षर' सामने दिये हुए कोष्ठक में लिखिए।
20 x 1 = 20

1. **'मन को भानेवाला' - इस का एक शब्द होगा ....** ( )
A) मनभावन B) मनमोहक
C) मनकल्याण D) मनःशांति

2. **गोविंद निडर लडका है। रेखांकित शब्द में उपसर्ग पहचानिए।** ( )
A) नि B) निः
C) र D) डर

3. **बच्चों को खेलों से बहुत सारी खुशियाँ मिलती हैं। रेखांकित शब्द का एक वचन रूप पहचानिए।** ( )
A) खुशियाँ B) खुशियों
C) खुशिइयाँ D) खुशी

4. **वह सदा भाग्य पर भरोसा रखता है। रेखांकित शब्द का विलोम पहचानिए।** ( )
A) दुर्भाग्य B) अभाग्य
C) नसीब D) ये सब

5. **लेखक कल हैदराबाद से यहाँ आएगा। रेखांकित शब्द का लिंग बदलने से ....** ( )
A) लेखनी B) लेखकी
C) लेखिका D) लेखिकी

6. **वार्षिक परीक्षाओं में जिसे अच्छे अंक आयें उसे इनाम दिया जाएगा। रेखांकित शब्द का प्रत्यय पहचानिए।**
A) वा B) इक ( )
C) क D) षिक

7. **सही वर्तनी वाला शब्द पहचानिए।** ( )
A) चदनं B) चदंन
C) चनदन D) चंदन

8. **मोर सुंदर पक्षी है। रेखांकित शब्द का शब्द भेद पहचानिए।** ( )
A) सर्वनाम B) क्रिया
C) विशेषण D) संज्ञा

9. **लक्ष्मीबाई एक वीर नारी है। रेखांकित शब्द का पर्याय पहचानिए।** ( )
A) स्त्री B) पुरुष
C) आदमी D) लडकी

10. **गोदावारी नदी के पानी में उन्माद है। रेखांकित शब्द का संधि विच्छेद पहचानिए।** ( )
A) उन + माद B) उत् + माद
C) उ + माद D) उन्मा + द

11. **नीर, पीर, जल, पानी - इन में से बेमेल शब्द पहचानिए।** ( )
A) नीर B) पीर
C) जल D) पानी

12. **पानी के अभाव में हमारे लोग मर रहे थे। इस वाक्य का काल पहचानिए।** ( )
A) भूत B) भविष्यत
C) वर्तमान D) संदिग्ध भूत

13. **नदी - नालों में कचरा बहाना मना है। रचना के आधार पर वाक्य पहचानिए।** ( )
A) आज्ञानार्थक B) संदेहार्थक
C) निषेधार्थक D) संकेतार्थक

14. **भारत देश में युवाशक्ति अधिक है। रेखांकित शब्द का समास पहचानिए।** ( )
A) बहुव्रीहि B) कर्मधारय
C) अव्ययीभाव D) तत्पुरुष

15. **'उन्नीस सौ बावन' - इसे अंकों में पहचानिए।** ( )
A) 1952 B) 1962
C) 1972 D) 1982

16. **नन्हें-नन्हें बच्चों को प्यार करना चाहिए। इस वाक्य में पुनरुक्ति शब्द पहचानिए।** ( )
A) प्यार B) नन्हें-नन्हें
C) चाहिए D) करना

17. **आगे - पढ़ाई केलिए प्रथम भाषा हो या दि्वतीय भाषा, हिंदी का चयन करना ही लाभदायक है। उचित कारक चिहन से रिक्तस्थान भरिए।** ( )
A) का B) की
C) के D) को

18. **निम्न लिखित वाक्यों में से सही क्रम का वाक्य को पहचानिए।** ( )
A) हिंदी राज भाषा और राष्ट्र भाषा है।
B) है भाषा राज - राष्ट्र हिंदी भाषा और
C) हिंदी है राष्ट्र भाषा और भाषा राज्य
D) ये सब ठीक ही हैं।

19. **राम अच्छा लडका है। अर्थ की दृष्टि से वाक्य क्या है?** ( )
A) इच्छार्थक B) विधानार्थक
C) आज्ञानार्थक D) सरल

20. **तुम कौन सी कक्षा में पढ़ रही हो (...)रिक्त स्थान की पूर्ति उचित विराम चिहन से कीजिए।** ( )
A) ? B) !
C) , D) ।

★

Part- B (1) - Answers

1.A	2.C	3.B	4.A	5. A
6.A	7.C	8.B	9.A	10.A
11.A	12.C	13.B	14. A	15.A
16. A	17.C	18.B	19.A	20.A

Part- B (2) - Answers

1.A	2.A	3.D	4.A	5.C
6.B	7.D	8.C	9.A	10.B
11.B	12.A	13.C	14.D	15.B
16.B	17.B	18.A	19.B	20.A

ప్రవేశాలు

ఏపీ లాసెట్ - 2018

రోజురోజుకు న్యాయవాద వృత్తి కొత్త పుంతలు తొక్కుతోంది. న్యాయ నిపుణులకు కార్పొరేట్ రంగం రెడ్‌కార్పెట్ పరుస్తోంది. యూత్‌లో క్రేజీ కోర్సుగా కనిపిస్తున్న 'లా'లో చేరడానికి నిర్వహించే లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు, పీజీలో చేరేందుకు పీజీలాసెట్‌కు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రకటన విడుదల చేసింది.
అర్హతలు : లాసెట్‌లో రెండు రకాల టెస్టులుంటాయి. ఒకటి ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశాలకు ఇంటర్ అర్హతతో ఉద్దేశించింది కాగా, రెండోది డిగ్రీ అర్హతతో మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టెస్ట్.
మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సు ఔత్సాహికులు బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఐదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సుకు ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు.
ఎల్ఎల్ఎం కోర్సు ప్రవేశాలకు నిర్వహించే పీజీ లాసెట్‌కు.. ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన వారు అర్హులు.
ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 5, 2018.
దరఖాస్తు ఫీజు: ఎల్ఎల్‌బీ ప్రవేశ పరీక్షకు రూ.750, ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్షకు రూ.850.
ప్రవేశ పరీక్ష తేదీ: ఏప్రిల్ 19, 2018.
పూర్తి వివరాలు: వెబ్‌సైట్‌లో చూడొచ్చు
వెబ్‌సైట్: www.apsche.org/apsche_new

ఏపీ ఐసెట్ - 2018

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఐసెట్).
అర్హతలు: ఎంబీఏ కోర్సులో చేరాలనుకుంటే బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంసీఏకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్మీడియెట్ స్థాయిలో మ్యాథమెటిక్స్‌ను ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ఫైనలియర్ విద్యార్థులూ అర్హులే.
పరీక్ష విధానం: ఐసెట్ పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. ఇందులో మూడు విభాగాల నుంచి ప్రశ్నలుంటాయి. అనలిటికల్ ఎబిలిటీ, మ్యాథమెటికల్ ఎబిలిటీల నుంచి 75 ప్రశ్నలు చొప్పున, కమ్యూనికేషన్ ఎబిలిటీ నుంచి 50 ప్రశ్నలు వస్తాయి. అభ్యర్థుల్లో విశ్లేషణ నైపుణ్యం, గణిత సామర్థ్యం, ఇంగ్లీష్ గ్రామర్, రీడింగ్ కాంప్రెహెన్షన్, వొకాబ్యులరీని పరీక్షించే విధంగా ప్రశ్నలు ఉంటాయి.
పరీక్ష వ్యవధి: రెండున్నర గంటలు.
పరీక్ష తేదీ: పరీక్ష మే 2, 2018
పూర్తి వివరాలు: వెబ్‌సైట్‌లో చూడొచ్చు
వెబ్‌సైట్: http://www.apsche.org/apsche_new/

నిరసన



కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసనగా విశాఖలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, ఉద్యోగ ఫెడరేషన్లు

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీలు

ప్రజాశక్తి-ఏలూరు అర్బన్/విశాఖ

కేంద్రంలోని ఎన్‌డిఎ, రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యాన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు జ్యూట్‌మిల్లు వద్ద గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్య దర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రచట్టం చేయాలని కోరారు. ఇప్పటికైనా పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు వీడకపోతే కార్మికవర్గం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. విశాఖలో అఖిల పక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో గురువారం సరస్వతి పార్కు వద్దనుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులు, శ్రామికుల జీవితాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్భరం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నెల్లూరులో రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి ప్రయివేటు పరం చేయడాన్ని నిరసిస్తూ కార్మికులు చేపడుతున్న సమ్మెకు మద్దతుగా గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద మానవహారం చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహమై విదేశీ కార్పొరేట్ సంస్థలకు దేశంలో ఎర్రతివాచీ పరుస్తుందని విమర్శించారు. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి ఆరంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం సరైంది కాదన్నారు.

సమస్య పరిష్కారమయ్యే వరకూ సమ్మె

పలు జిల్లాల్లో జూడాల వినూత్న నిరసనలు

ప్రజాశక్తి-యం4తాంగం

చట్టసభల ద్వారా మెడికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్‌ను సవరించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. పలు జిల్లాలో వినూత్న నిరసనలు చేపట్టారు.

తూర్పుగోదావరి జిల్లాలో జూనియర్ డాక్టర్ల సమ్మె గురువారం ఏడోరోజుకు చేరుకుంది. కాకినాడ జిజిహెచ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అక్కడే మానవహారంగా ఏర్పడి తమ నిరసన తెలిపారు. ఆసుపత్రి ఆవరణలోనే సమావేశమై, రోడ్డుపై బైఠాయించారు. తమ సమస్యలు పరిష్కరించేవరకూ సమ్మె ఆగదని నినాదాలు చేశారు. ఈసందర్భంగా జూడాల సంఘ నాయకులు స్వప్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూడాలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరించడం అన్యాయమన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో తమ డిమాండ్లకు సంబంధించిన చట్ట సవరణల దిశగా ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల నుంచి జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు ప్యానల్ సమావేశం కోసం అమరావతికి బయలుదేరి వెళ్లారు.

శ్రీకాకుళం జిల్లా రిమ్స్ జనరల్ ఆస్పత్రిలోని 150 మంది జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. అత్యవసర సేవలకు సమ్మె నుంచి మినహాయించారు. సమ్మె నోటీసును రిమ్స్ డైరెక్టర్ ఎ.కృష్ణవేణికి అందించారు. విశాఖలో కెజిహెచ్ ప్రవేశ మార్గం నుంచి ఆంధ్ర వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కెజిహెచ్‌లోని వివిధ విభాగాధిపతులను జూడాల సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించి, సమ్మెకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో మూడో రోజు జూడాల సమ్మె కొనసాగింది. ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద చెవిలో పూలుపెట్టుకుని నిరసన తెలిపారు. ఒంగోలులో రిమ్స్‌లో సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా రిమ్స్ హాస్పటల్ వద్ద నల్ల రిబ్బన్‌లు కట్టుకుని చేతులకు సంకెళ్ళులా కట్టుకొని నిరసన తెలిపారు. కర్నూలులో జూనియర్ డాక్టర్లు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం సమ్మె పట్ల స్పందించకపోవడంతో జూనియర్ డాక్టర్లు చీపుర్లు పట్టుకుని రోడ్లు ఊడ్చుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగలక్ష్మిదేవి సంఘీబావం తెలిపారు.



గుంటూరులో ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్న జూడాలు

బాబు పాలనలో జరిగిన పొరపాటు

అతిసారపై మం4తి పుల్లారావు వ్యాఖ్య

4జాశక్తి-గుంటూరు సిటీ 4తినిధి

గుంటూరులో డయేరియా వ్యాపించి పలువురు చనిపోవటం చంద్రబాబు పాలనలో జరిగిన పొరపాటని

పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. బాధితులు చనిపోవడం దురదృష్టకరమని, మంచినీటిలో మురుగునీరు కలవటం వల్లే డయేరియా వ్యాపించిందని చెప్పారు. గురువారం జిజిహెచ్‌లో డయేరియా చికిత్స పొందుతున్న బాధితులను సహచర మంత్రులు పి నారాయణ, నక్కా ఆనందబాబులతో కలిసి పుల్లారావు గురువారం రాత్రి పరామర్శించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ నగర వాసులెవ్వరూ స్థానికంగా తయారు చేసే శీతలపానీయాలను తాగొద్దని సూచించారు. ప్రస్తుతం 82 మంది చికిత్స పొందుతున్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు స్వస్థత చేకూరిన తరువాత ఇంటికి పంపాలనీ, జిజిహెచ్‌కు తరలించరాదని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. డయేరియాతో బాధపడుతున్న శంకరరావు (61) అనే వ్యక్తి గురువారం ఉదయం జిజిహెచ్‌లో జాయిన్ చికిత్స పొందుతూ రాత్రి 8 గంటల ప్రాంతంలో చనిపోయారు. మంత్రుల రాకను తెలుసుకున్న జిజిహెచ్ సిబ్బంది శంకరరావు మృతదేహాన్ని అప్పటికప్పుడు హడావుడిగా అంబులెన్స్ ద్వారా ఇంటికి తరలించారు.

రైల్వేజోన్ ఇవ్వాలని ప్రజా సంఘాల నిరసన

4జాశక్తి- అనకాపల్లిటౌన్ (విశాఖ)

విశాఖ రైల్వేజోన్, ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక రైల్వేస్టేషన్‌లో అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విభజన హామీల సాధన సమితి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక, వైసిపి యువజన విభాగం, అబ్దుల్ కలాం సేవా సంస్థ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కనిశెట్టి సురేష్‌బాబు, జాజుల రమేష్, చదరం నాగేశ్వరరావు, ఆళ్ల ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. కేంద్ర హోంశాఖ రైల్వేజోన్ ఇవ్వడం కుదరదని తెలిపినప్పటికీ స్థానిక బిజెపి నాయకులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన మాధవ్ గెలిపిస్తే విశాఖకు రైల్వేజోన్ వచ్చేలా కృషి చేస్తానని చెప్పి, నేడు కేంద్ర ప్రకటన పట్ల ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు.

స్థల వివాదం వల్లే నిర్మాణంలో జాప్యం

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

4జాశక్తి-గుంటూరు జిల్లా 4తినిధి

గుంటూరుకు సమీపంలోని లాంఫారంలోని ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ నిర్మాణం ప్రారంభం కాకపోవడానికి స్థల సమస్యే కారణమని బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి పి.మాణిక్యాలరావు, ఎమ్మెల్సీ పి.మాధవ్ నేతృత్వంలో బిజెపి నాయకులు గురువారం సాయంత్రం లాంఫారం సందర్శించారు. నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు వస్తారని తెలిపినా చివరికి మాణిక్యాలరావు, మాధవ్ మాత్రమే హాజరై ఈ అంశంపై అధికారులతో చర్చించారు. మాణిక్యాలరావు, మాధవ్ మాట్లాడుతూ నిర్మాణానికి కేంద్ర సహకారం ఉందని, స్థల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించడంలో జాప్యం చేయడం వల్ల ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ సంస్థలకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సిఎం చంద్రబాబు చేస్తున్న విమర్శలకు జవాబు చెప్పేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మొత్తం రూ.1,506 కోట్ల అంచనాలతో డిపిఆర్ రూపొందించగా ఇప్పటి వరకూ రూ.135 కోట్లు కేంద్రం నుంచి విడుదలయ్యాయని వైస్ ఛాన్సలర్ దామోదర్ నాయుడు, రిజిస్ట్రార్ టివి సత్యనారాయణ బిజెపి నాయకులకు వివరించారు. డిజైన్ ఇటీవల ఖరారైందని, భవనాల నిర్మాణానికి ఎపిఐఐసికి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని చెప్పారు. పరిశీలనలో బిజెపి జిల్లా, నగర అధ్యక్షులు ఎన్.వెంకట్రావు, అమ్మిశెట్టి ఆంజనేయులు ఉన్నారు.

దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

4జాశక్తి-అమరావతి బ్యూరో

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం ఎరుకొండ గ్రామంలో దళితులపై దాడి చేసి, వారిని సంఘ బహిష్కరణ చేసిన అగ్రకుల అహంకారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ నెల్లిమర్ల ఎమ్మెల్యే రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ముద్దాయిలను కాపాడే ప్రయత్నంలో భాగంగా దళితుల పట్ల వివక్షత చూపుతున్న ఎమ్మెల్యే చర్యలను ఆయన ఖండించారు.

రజకుల సాంఘిక బహిష్కరణ

4జాశక్తి- సంతకవిటి (శ్రీకాకుళం జిల్లా)

ప్రస్తుతం ఇస్తున్న భత్యం సరిపోవడం లేదని, పెరుగుతున్న ధరలకనుగుణంగా తమ కుటుంబాల పోషణకు భత్యం పెంచాలని కోరినందుకు రజకులను సాంఘిక బహిష్కరణ చేసిన ఘటన శ్రీకాకుళం జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులకు ఫిర్యాదుతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంతకవిటి మండలం మండవకురిటి గ్రామంలో 1200 కుటుంబాలున్నాయి. మొత్తం 3,850 మంది నివసిస్తున్నారు. ఈ గ్రామంలో 50 రజక కుటుంబాలున్నాయి. బట్టలను ఉతికినందుకు రజకులకు ఒక కుటుంబం ఏడాదికి బస్తా ధాన్యం చొప్పున ఇస్తోంది. ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో మరో పుట్టెడు ధాన్యం పెంచాలని రజకులు మూడు రోజుల కిందట కోరారు. అందుకు గ్రామ పెద్దలు అంగీకరించకపోవడంతో రజకులు దుస్తులు ఉతకడం మానేశారు. దీంతో, ఆగ్రహించిన గ్రామ పెద్దలు రజకులను సాంఘిక బహిష్కరణ చేశారు. గ్రామంలో ఏ దుకాణాల్లోనూ రజకులకు సరుకులు ఇవ్వరాదని, ఆర్‌ఎంపి వైద్యులు వారికి వైద్యం చేయరాదని, మంచినీటి బావి వద్ద నీరు పట్టుకోరాదని హుకుం జారీ చేశారు. ఈ ఆదేశాలను ధిక్కరించిన వారికి రూ.రెండు వేల నుంచి రూ.ఐదు వేల వరకూ జరిమాన విధించనున్నట్లు హెచ్చరించారు. దీంతో, గ్రామంలో బతకడం కష్టమవుతోందని, తమకు న్యాయం చేయాలని కోరుతూ రజకులు సంతకవిటి పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు.

ఎరుకొండ దళితులకు సిపిఎం పరామర్శ

4జాశక్తి- విజయనగరం 4తినిధి

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం ఎరుకొండ దళితులపై ఆ గ్రామ పెత్తందార్లు విధించిన సాంఘిక బహిష్కరణ ఎత్తివేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్నా వివాదాన్ని పరిష్కరించకపోవడం సరికాదన్నారు. ఎరుకొండ దళితులపై కులహంకారంతో కొంతమంది దాడికి పాల్పడడం, పెత్తందార్లు సాంఘిక బహిష్కరణ చేయడం విదితమే. ఈ నేపథ్యంలో తమ్మినేనితోపాటు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాకోటి ఆనంద్, సిఐటియు జిల్లా కార్యదర్శి బచ్చుల సూర్యనారాయణ కలిసి ఆ గ్రామాన్ని గురువారం సందర్శించారు.

లోకో రన్నింగ్ స్టాఫ్ ధర్నా

4జాశక్తి - గాంధీనగర్ (విజయవాడ)

తమ సమస్యలు పరిష్కరించాలని, ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యాన స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం వద్ద గురువారం మాస్ ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ ధర్నాకు మద్దతు తెలుపుతూ ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మికులను బానిసలుగా చూస్తున్నాయని విమర్శించారు. చట్టాలను అమలు చేయకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్నాయన్నారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కార్పొరేట్, బడా బాబులకు కొమ్ము కాస్తూ, భారీగా రాయితీలు ప్రకటించి పబ్బం గడుపుకుంటూ, కార్మిక హక్కులను హరించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశన్, కె.రామకృష్ణ మాట్లాడుతూ 1980 ఫార్ములా ప్రకారం రన్నింగ్ స్టాఫ్‌కు కిలో మీటరేజ్ రేటును తక్షణమే అమలు చేయాలన్నారు. ట్రాలీ బ్యాగులతో రైల్వే పరికరాలను లోకో పైలెట్లతో మోయించే ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలన్నారు. ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్లకు 6 గంటల పని విధానాన్ని అమలు చేయాలనే తదితర డిమాండ్‌లు సత్వర పరిష్కారం చేయాలనీ, లేనిపక్షంలో సమ్మెకుదిగి రైల్వేను దిగ్బంధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వివిఎల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెలబెట్టుకోకపోతే మరో పోరాటానికి సిద్ధం

4జాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ల సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే మరో పోరాటానికి సిద్ధమవుతామని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పారితోషికం చెల్లించే పనులు మాత్రమే ఆశాలు చేస్తారని తెలియజేస్తూ ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సావిత్రికి గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలో 40 వేల మంది ఆశా వర్కర్లతో 12 ఏళ్లుగా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, పారితోషకాలు నిర్ణయించని ఫ్రైడే డ్రైడే, స్కూల్ హెల్త్, హౌస్ హోల్డ్ సర్వే, ఓఆర్ఎస్, కిశోర బాలికల ప్యాడ్స్ పంపిణీ, మిషన్ ఇంద్రధనస్సు, విటమిన్ ఎ, ఆల్‌బెండజాల్ మందుల పంపిణీ, దోమ తెరల పంపిణీ, చంద్రన్న సంచార చికిత్స, పలకరింపు వంటి అనేక పనులను ప్రభుత్వం ఉచితంగా చేయిస్తోందని తెలిపారు.

ఎపిటిడిసి యాత్రా స్పెషల్

4జాశక్తి - విజయవాడ అర్బన్ 4తినిధి

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిటిడిసి) పర్యాటకులకు ఈ వేసవిలో టూరిజం ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురానుంది. దీనిలో భాగంగా విజయవాడ నుంచి తిరుపతి, శ్రీశైలం దేవాలయాల సందర్శనకు ఎపిటిడిసి ప్రత్యేకంగా వారంలో రెండు రోజులు ఎసి బస్సును నడపనుంది. ఈ బస్సు సర్వీసు ఏప్రిల్ మొదటి వారం నుంచి పర్యాటకులకు అందుబాటులోకి వస్తుంది. బస, భోజన ఏర్పాట్లకు ఒక్కొక్కరికి రూ.2,500 నిర్ణయించారు.

ధర్నా

అతిసార వ్యాప్తిపై అఖిలపక్షం ఆగ్రహం

- సేవ్ గుంటూరు పేరుతో కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

4జాశక్తి-కార్పొరేషన్ (గుంటూరు)

జిఎంసి పరిధిలో తాగునీటి కలుషితం వల్ల పది రోజులుగా 14 మందికి మృతి చెందారని, వారి కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారాన్ని తక్షణమే అందించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. సేవ్ గుంటూరు పేరుతో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ధర్నాకు వైసిపి నగర అధ్యక్షులు లేళ్ల అప్పిరెడ్డి అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చీమ చిటుక్కుమన్న సిఎం డాష్‌బోర్డు ద్వారా ముఖ్యమంత్రికి తెలుస్తుందని, అలాంటిది 14 మంది మృతి చెంది, వేల మంది ఆస్పత్రుల పాలైనా ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. అతిసార ఘటనకు మున్సిపల్ శాఖ మంత్రిని బాధ్యులుగా చేస్తూ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిఎంసి పరిధిలో సమగ్ర తాగునీటి పథకం, యుజిడి పనులు, అతిసార ఘటనపై హైకోర్టు జడ్జితో విచారణ చేపట్టి భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సచివాలయానికి కూతవేటు దూరంలోని గుంటూరు నగరంలో మృత్యుఘోష ప్రభుత్వానికి పట్టలేదని విమర్శించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ శాసన సభలో నాలుగేళ్లుగా ఇక్కడ తాగునీటి సమస్యలపై గొంతెత్తి అరిచినా పట్టించుకోలేదని, నాడే చర్యలు తీసుకుంటే నేడు ఈ దుస్థితి ఉండేది కాదని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు కనీసం రక్షితనీరు అందించలేని దుస్థితిలో జిఎం సి ఉందని విమర్శించారు. తాగునీటి కలుషితమై ప్రజలు ఆస్పత్రుల పాలవుతుంటే ఆహారం కల్తీ అని అధికారులు తాత్సారం చేయడంతోనే మృతు ల సంఖ్య పెరిగిందని చెప్పారు. తాగునీటితో పాటు దుమ్ము, ధూళితో శ్వాసకోస వ్యాధులూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జిఎంసి కమిషనర్ చల్లా అనురాధకు వినతిపత్రం ఇచ్చారు.



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

బిజెపి అహంకారం అణిగింది

అఖిలేష్ వ్యాఖ్య

లక్నో : ఉప ఎన్నికల్లో ఓటమితో బిజెపి అహంకారం అణిగిందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. 'పుల్పూర్‌లో కమలం వికసించలేక పోయింది. వారి అహంకారం కూడా అణిచివేయబడింది. ఇకనైనా వారి భాష మారుతుందని ఆశిస్తున్నాం.' అని యాదవ్ పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ విజయం దళితులు,పేదలు, కార్మికులు, మైనారిటీలు, సమాజంలో నిర్లక్ష్యానికి గురైన ఇతర వర్గాల విజయమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటారా అని ప్రశ్నించగా, ఆ పార్టీతో సంబంధాలు మంచిగానే వున్నాయన్నారు. అయితే భవిష్యత్తులో ఎలా వుంటుందో ఇప్పుడే చెప్పలేమన్నారు.



పండుగ ఆనందం । ఈ నెల 18వ తేదీన రానున్న మరాఠీ నూతన సంవత్సరం గుడిపర్వ సందర్భంగా మహిళలు ఉల్లాసంగా సాంప్రదాయక నృత్యం చేస్తున్న దృశ్యం

బడ్జెట్ సమావేశాలను బహిష్కరించిన డిఎంకె

సిఎంబి ఏర్పాటు చేయాలని డిమాండ్

చెన్నై : కావేరి నిర్వహణ బోర్డు (సిఎంబి) ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిష్క్రియాపరత్వాన్ని నిరసిస్తూ శాసనసభ బడ్జెట్ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు డిఎంకె నేత ఎం.కె. స్టాలిన్ గురువారం తెలిపారు. ఈ మేరకు పార్టీ శాసన సభాపార్టీ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఫిబ్రవరి 16 నాటి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కావేరి నది జలాల నియంత్రణ కమిటీ (సిడబ్ల్యుఆర్‌సి)ని, సిఎంబిని ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిష్క్రియా పర్వాన్ని నిరసిస్తూ డిఎంకె సభ్యులు నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసి సిఎంబిని ఏర్పాటు చేయాలని కోరాలంటూ అఖిలపక్షం సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే తొలుత కేంద్ర జల వనరుల మంత్రిని కలవ వలసిందిగా అఖిల పక్షం ప్రతినిధి బృందానికి మోడీ సూచించారు. అసెంబ్లీని సమావేశ పరిచి సిఎంబిని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించాలని ముఖ్యమంత్రి పళనిస్వామికి సూచించినట్లు కూడా స్టాలిన్ తెలిపారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. అందువల్లే బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డిఎంకెతో పాటు దాని మిత్ర పక్షాలైన ఐయుఎంఎల్, కాంగ్రెస్ కూడా సభను బహిష్కరించాయి.

భారత్ ఎగుమతి సబ్సిడీలపై ట్రంప్ ఫిర్యాదు

న్యూఢిల్లీ: దిగుమతులపై భారీగా పన్నులు పెంచి ప్రపంచ దేశాలతో వాణిజ్య పోరుకు శ్రీకారం చుట్టిన అమెరికా ఇప్పుడు భారత్ తన ఎగుమతులకు ఇస్తున్న సబ్సిడీలపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేయటం ద్వారా కొత్త వివాదానికి తెరతీసింది. భారత్ తన వాణిజ్య విధానంలో భాగంగా అమలు చేస్తున్న దాదాపు అన్ని పథకాలపైనా అమెరికా ఈ ఫిర్యాదు చేయటం విశేషం. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం భారత్, అమెరికా తమ మధ్య వివాదాన్ని ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సివుంటుంది. ఇందులో విఫలమైనపుడు వివాద పరిష్కారానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని అమెరికా డబ్ల్యుటిఓను కోరే అవకాశం వుంది. భారత్ తన ఎగుమతులకు కల్పిస్తున్న సబ్సిడీలు దాదాపు 700 కోట్ల డాలర్లకు పైగా వుంటున్నాయని, వీటి ద్వారా భారత ఎగుమతి దారులకు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతుండటంతో వారు విదేశీ మార్కెట్లలో తమ ఉత్పత్తులను చౌకగా విక్రయించగలుగుతుండటంతో అమెరికన్ ఉత్పత్తిదారులకు, కార్మికులకు ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులేర్పడుతున్నాయని అమెరికా వాణిజ్య ప్రతినిధి రాబర్ట్ లైట్జర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత్ అనుసరిస్తున్న ఈ ఎగుమతి సబ్సిడీ విధానాలు అమెరికన్ కార్మికులు, ఉద్యోగులకు చేటు చేస్తూ వారిలో పోటీ తత్వాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇతర దేశాలతో కుదిరిన వాణిజ్య ఒప్పందాలలో అమెరికా తన హక్కులను కాపాడుకునే విషయంలో భాగస్వామ్య దేశాలను బాధ్యులను చేసే ప్రక్రియను అమెరికా ఇకపై కూడా కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

దినకరన్ కొత్త పార్టీ

'అమ్మ మక్కల్ మున్నేట్రకజగమ్'

మదురై : తమిళనాడులో గురువారం మరో కొత్త పార్టీ ప్రారంభమైంది. ఎఐఎడిఎంకె బహిష్కృత నేత, వి.కె.శశికళ బంధువు టిటివి దినకరన్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. "అమ్మ మక్కల్ మున్నేట్రకజగమ్" పేరుతో ఆయన మధురైలో పార్టీని స్థాపించారు. దినకరన్ తన పార్టీ ప్రారంభించడానికి ముందు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు నివాళులు అర్పించి ఆశీర్వాదం పొందారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా దినకరన్ చెప్పారు. నలుపు-ఎరుపు-తెలుపు రంగులో ఉండి మధ్యలో జయలలిత నవ్వుతున్న ఫొటో ప్రచురించిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేలాది మంది దినకరన్ మద్దతు దారులు హాజరయ్యారు. మధురైకి చేరుకునే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ స్తంభించింది. జయలలిత, ఎంజిఆర్, వికె శశికళ భారీ కటౌట్‌లు రహదారుల వెంట దర్శనమిచ్చాయి.

అమెరికా విద్యార్థుల ఆందోళన

తుపాకీ సంస్కృతికి అతిపెద్ద నిరసన

వాషింగ్టన్ : తుపాకీ సంస్కృతిని, హింసను నిరసిస్తూ అమెరికా వ్యాప్తంగా విద్యార్థులు బుధవారం ఆందోళన నిర్వహించారు. అమెరికా చరిత్రలోనే ఇంత పెద్ద నిరసన ఎన్నడూ జరగలేదని పలువురు ప్రముఖులు అన్నారు. ఫ్లోరిడా స్కూల్లో జరిగిన కాల్పుల్లో 17మంది విద్యార్థులు మరణించడానికి నిరసనగా విద్యార్థులు ఉదయం 10గంటలకు 17 నిముషాల పాటు తమ తరగతులను బహిష్కరించారు. కొంతమంది తరగతులు బహిష్కరించగా, మరికొంతమంది ఫుట్‌బాల్ స్టేడియంల్లో ప్రదర్శనలు నిర్వహించారు. కొన్ని చోట్ల అధికారుల ఆంక్షలను ఉల్లంఘించి మరీ విద్యార్థులు బయటకు వచ్చారు. మృతి చెందినవారి గౌరవార్థం విద్యార్థులు తమ తలను నేలకు తాకించారు. 'పునరావృతం కారాదు', తదుపరి నేనేనా ? అని రాసి వున్న ప్లకార్డులు చేబూనారు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్‌ను, దాన్ని సమర్థించే రాజకీయ నేతలను వారు తీవ్రంగా నిరసించారు. ఈ నిరసనలు, ఆందోళనల్లో వేలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు. తక్షణమే తుపాకీ హింసపై, స్కూలు భద్రతపై చర్య తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఫ్లోరిడాలో ఫిబ్రవరి 14న జరిగిన కాల్పుల ఘటన నేపథ్యంలో మైనే నుండి హవాయి వరకు ఈ ప్రదర్శనలు, ఆందోళనలు సాగాయి. అమెరికన్ కాంగ్రెస్ దీనిపై చర్చించి, తీర్మానాలు చేసేవరకు ఈ పోరాటాన్ని విరమించేది లేదని విద్యార్థులు పేర్కొన్నారు. ఫ్లోరిడా ఘటనలో వాడినటువంటి మారణాయుధాలపై నిషేధం విధించాలని వారు డిమాండ్ చేశారు.



ప్రతిపక్షాల ఐక్యత మాత్రమే కాదు..

ప్రజల్లో మార్పు కూడా..

ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమిపై విశ్లేషణ



న్యూఢిల్లీ: తాజాగా దేశంలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో అధికార బిజెపి ఓటమి పాలు కావటంపై బిజెపిలో మాత్రమే కాక వివిధ వర్గాలలో విశ్లేషణ ప్రారంభమైంది. యుపి, బీహార్‌లలో జరిగిన ఈ ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమి కేవలం ప్రతిపక్షాల ఐక్యత వల్ల మాత్రమే కాదని, ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు కూడా ఇందుకు కారణమేనని విశ్లేషకులు చెబుతున్నారు. ఓటమిలో 66 శాతం మేర ప్రతిపక్ష ఐక్యత కారణంగా కాగా 33 శాతం బిజెపి వ్యతిరేకత కారణమని వారు చెబుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో బిజెపికి తగిలిన ఎదురుదెబ్బ సామాన్యమైనది కాదని, ఇదే ధోరణి కొనసాగితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమి తథ్యమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో మాయావతి నేతృత్వంలోని బిఎస్పీ, అఖిలేష్ నేతృత్వంలోని సమాజ్‌వాది పార్టీ ఒక్క తాటిపైకి రావటాన్ని బిజెపి నాయకత్వం తేలిగ్గానే కొట్టిపారేస్తోంది. అయితే యుపి లోనూ, బీహార్ లోనూ తమకు వ్యతిరేకంగా భారీ సంఖ్యలో ఓట్లు పోల్ కావటం బిజెపి నాయకత్వాన్ని కలవరపరు స్తోంది. యుపిలో ఎస్పీ, బిఎస్పీలకు అనుకూలంగా పోల యిన ఓట్లు 2014 ఎన్నికల నాటికన్నా అత్యధిక స్థాయిలో 9 నుండి 10 శాతం మేర పెరగటం బిజెపికి మింగుడు పడటంలేదు.

ఎస్పీ, బిఎస్పీ సానుకూల ఓట్లు

ఈ ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక ఓట్లు పెరగటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ముఖ్యంగా బిజెపికి మూడు దశాబ్దాలుగా గట్టి పట్టున్న ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఓటమి పాలు కావటం బిజెపి నాయకత్వానికి పంటికింద రాయిలా మారింది.

బిజెపి ఓట్లు

ఓటింగ్ సరళిలో వచ్చిన మార్పు కీలక ప్రాధాన్యత సంతరించుకున్నప్పటికీ ఇందు కు ప్రతిపక్ష ఐక్యత కేవలం ఒక కారణం మాత్రమేనని పరిశీల కులు స్పష్టం చేస్తున్నారు. బిజెపి ఓటమిలో 66 శాతం వాటా ప్రతిపక్ష ఐక్యతది కాగా 33 శాతం వాటా ప్రజల వ్యతిరేకతదేనని వారు వివరిస్తున్నారు.

ఎస్పీ, బిఎస్పీ విజయానికి కారణాలు

కేవలం ఓటర్లలో వచ్చిన మార్పుతోనో లేదా ప్రతిపక్ష ఐక్యతతోనో బిజెపి ఓటమి పాలు కాలేదని, ఈ రెండింటి కలయికతో పాటు బిజెపి ప్రతిష్ట మసకబారటం కూడా ఇందుకు దారితీసిన కారణాలలో ఒకటని పరిశీలకులు భావిస్తున్నారు. ఓటర్లలో బిజెపి వ్యతిరేకతతో పాటు ప్రతిపక్షాల మధ్య ఐక్యత వుంటే కమలనాధులను మట్టికరిపించటం అసాధ్యమేమీ కాదని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా బీహార్‌లో బిజెపి ఓటమి దానితో జత కట్టిన నితీష్ నేతృత్వంలోని జెడి(యు)ను తీవ్రంగా కలవర పరుస్తోంది. గతంలో పరస్పరం విమర్శలు గుప్పించుకున్నప్పటికీ బిజెపితో జతకడితే లాలూ యాదవ్‌పై దాడి ఉధృతం చేయవచ్చన్న ఆలోచనతోనే రెండు పార్టీలూ జత కలిసాయన్నది సుస్పష్టం. బీహార్‌లో బిజెపి, నితీష్ ఎత్తుగడలను తిప్పికొట్టిన బీహార్ ఓటర్లు లాలూ పార్టీకి 8 శాతం ఎక్కువగా ఓట్లు వేశారు.

అరారియాలో బీహార్ ఓట్లు

ఈ భారీ ఉప ఎన్నికల ద్వారా రెండు గుణపాఠాలు నేర్చుకోవాల్సి వుంది. ముందుగా బిజెపి వ్యతిరేక పవనాలు ప్రారంభమయ్యాయన్నది సుస్పష్టం. వాస్తవానికి ఈ వ్యతిరేక పవనాలు తొలుత మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ నుండే ప్రారంభమైనప్పటికీ ఈ ఉప ఎన్నికలు ఆ విషయాన్ని నిర్ధారించాయి. ఇక 2019 ఎన్నికల్లో విజయాన్ని కోరుకుంటున్న ప్రతిపక్షం కేవలం బిజెపి వ్యతిరేక ఓట్లపైనే ఆధారపడకూడదు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఒక్కతాటిపైకి రావటమే బిజెపిని ఓడించేందుకు ఉన్న ఏకైక మార్గం. ఈ పక్షాలన్నీ ఒక్కతాటిపైకి రావాలంటే ముందు అవి తమ మధ్య వున్న విభేదాలను పక్కన పెట్టాలి. ఇదే మొన్నటి గుజరాత్ ఓటర్లు కానీ, నిన్నటి బీహార్ ఓటర్లు కానీ ఇస్తున్న సందేశం.

జెఎన్‌యూలో ఏడుగురు శాఖాధిపతులు తొలగింపు

న్యూఢిల్లీ : జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు) బుధవారం ఏడుగురు శాఖాధిపతులను, ఒక కో ఆర్డినేటర్‌ను ఉద్యోగాల నుంచి తొలగించింది. జెఎన్‌యూ ఇటీవల 'కంపల్సరి అటెండెన్స్ సిస్టమ్"ను ప్రవేశపెట్టింది. జెఎన్‌యూకు ఉన్న అన్ని కేంద్రాలలోనూ ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానానికి కట్టుబడి లేరన్న కారణంతో ఏడుగురు డిపార్ట్‌మెంట్ హెడ్‌లను, ఒక కో ఆర్డినేటర్‌ను ఉద్యోగాల నుంచి తీసివేసింది. అన్ని కోర్సులకు 75 శాతం హాజరును తప్పనిసరి చేస్తూ డిసెంబరు 2017లో జెఎన్‌యూ మేనేజ్‌మెంట్ ఒక సర్క్యులర్ జారీ చేసింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించేందుకు ఒక కమిటీని కూడా నియమించింది. ఈ విధానంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఇది అనవసరమైన ఏకపక్ష చర్యగా పేర్కొన్నారు. హాజరు నిబంధనను వ్యతిరేకిస్తున్న వారిపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసేందుకు ఒక విచారణ కమిటీని నియమించింది.

సుప్రీం, హై కోర్టు జడ్జీల జీతాల పెంపు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు జీతాలు రెండు రెట్లు పెరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. దీనిపై పార్లమెంట్ బిల్లు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేయడమే తరువాయి. దీంతో ప్రస్తుతం రూ 4 లక్షలుగా ఉన్న సుప్రీంకోర్టు జడ్జీల జీతం రూ 8 లక్షలకు పెరగనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జీతం రూ. 10 లక్షలు కానుంది. రూ 3 లక్షలుగా ఉన్న హైకోర్టు జడ్జీల జీతం రూ. 6 లక్షలు కానుంది.



లక్నోలో కిసాన్ సభ భారీ ర్యాలీ

లక్నో : ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో అన్నదాతలు కదం తొక్కారు. రుణమాఫీ, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) ఆధ్వర్యంలో వేలాది మంది రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని 60 జిల్లాల నుండి 20,000 మందికి పైగా రైతులు, కూలీలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఖర్చులకు 50 శాతం అదనంగా కలిపి పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాలు రద్దుచేయాలని, పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, పశువుల వ్యాపారంపై ఉన్న ఆంక్షలను తొలగించాలని, గ్రామాలలో తిరుగుతున్న పశువుల నుండి పంటలకు రక్షణ కల్పించాలని, 60 సంవత్సరాలు దాటిన రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు 5,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అందరికీ చౌక ధరలకు రేషన్ అందించాలని, దళితులు, మైనారిటీలు, మహిళలకు రక్షణ కల్పించాలనే డిమాండ్లతో ఆందోళన ప్రారంభించారు. ఈ ఆందోళన ప్రారంభం మాత్రమేనని, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున నిరసన తెలపటానికి పూనుకుంటామని ఉత్తరప్రదేశ్ కిసాన్‌సభ కార్యదర్శి ముకుత్‌సింగ్ తెలిపారు. చార్‌బాగ్ రైల్వేస్టేషన్ నుండి ఉదయం 11 గంటలకు బయలుదేరిన ర్యాలి ఆరు కిలోమీటర్ల దూరంలోని లక్ష్మన్ మైదానానికి 12 గంటలకు చేరింది. మొదటగా తమకు రిఫా ఇ ఆమ్ మైదానాన్ని కేటాయించారని, ట్రాఫిక్ సమస్యల సాకుతో అనుమతిని రద్దుచేశారని, విధానసభను ముట్టడిస్తామని తాము హెచ్చరించిన తర్వాత లక్ష్మన్ మైదానంలో అనుమతిచ్చారని ఆయన చెప్పారు. ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు, అశోక్ ధావలే, జాతీయ కార్యదర్శి హన్నన్ మొల్లా, సిపిఎం రాష్ట్ర నాయకులు సుభాషిణి అలీ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని జరిగిన మహాపాదయాత్ర, తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని ఉప ఎన్నికల ఫలితాలు వ్యవసాయ సమాజంలో ఉన్న అశాంతి గురించి బిజెపిని హెచ్చరిస్తున్నాయని అశోక్ ధావలే తెలిపారు. మహారాష్ట్రలో మాదిరిగానే ఉత్తరప్రదేశ్‌లోనూ మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని రైతాంగం తీవ్ర కష్టాల్లో ఉందని అన్నారు.

ప్రత్యేకం

భారతీయుల కన్నా పాకిస్తానీయులే

సంతోషంగా వున్నారు

ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడి



ఇస్లామాబాద్ : సంతోషకరమైన దేశాల జాబితాలో భారత్ 113వ స్థానంలో వుంది. తీవ్రవాదంతో అట్టుడికే పాకిస్తాన్, నిరుపేద నేపాల్ దేశాల కన్నా భారత్ వెనుకబడి వుందని ఐక్యరాజ్య సమితి నివేదిక వెల్లడించింది. గతంలో భారత్ ర్యాంక్ 122 కాగా, ఈసారి 11 స్థానాలు తగ్గి 156 దేశాల జాబితాలో 133లో నిలిచింది. యుద్ధంతో అతలాకుతలమయ్యే ఆఫ్ఘనిస్తాన్ 145వ స్థానంలో వుంది. సార్క్ దేశాలకు సంబంధించినంతవరకు చూసినట్లైతే మెజారిటీ దేశాల కన్నా భారత్ వెనుకబడి వుంది. మార్చి 20న అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితి వార్షిక నివేదిక విడుదల చేసింది. ఎనిమిది సార్క్ దేశాల్లో పాకిస్తాన్ 75, భూటాన్ 97, నేపాల్ 101, బంగ్లాదేశ్ 115, శ్రీలంక 116వ స్థానాల్లో వున్నాయి. మాల్దీవుల పేరు ఈ జాబితాలో చోటు చేసుకోలేదు. గతేడాది 14వ స్థానంలో వున్న అమెరికా ఈసారి 18లో వుండగా, బ్రిటన్ 19, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 20వ స్థానాల్లో వున్నాయి. ఈ జాబితాలో ఫిన్లాండ్‌ది అగ్ర స్థానం. భద్రత, పిల్లల సంరక్షణ, మంచి పాఠశా లలు, ఉచిత ఆరోగ్య సంరక్షణ వంటివి తమ దేశానికి సంబంధించిన మంచి అంశాలను ఫిన్లాండ్‌వాసులు గొప్పగా చెప్పుకుంటారు. ప్రజలు విజయం సాధించడానికి ఈ సమాజంలో అన్నీ అనువుగా వుంటాయని, యూనివర్శిటీ నుండి రవాణా వరకు అన్నీ బాగుంటాయని, ఇక్కడ పనిచేయడం చాలా ఆనందాన్నిస్తుందని అమెరికా నుండి ఫిన్లాండ్‌కు వచ్చేసిన బ్రియానా ఓవెన్స్ వ్యాఖ్యానించారు. గత జాబితాలో నార్వే ప్రథమ స్థానంలో వుండగా ఐదవ స్థానంలో ఫిన్లాండ్ వుంది. ఈసారి నార్వేను తోసిరాజని ఫిన్లాండ్ ఆ స్థానాన్ని ఆక్రమించుకుంది.

ప్రపంచంలోనే రెండో వీర బాదుడు...!

జిఎస్‌టిపై ప్రపంచ బ్యాంకు వ్యాఖ్య

న్యూఢిల్లీ: కేంద్రంలోని మోడీ సర్కారు గత ఏడాది జులై 1 నుండి అమలులోకి తెచ్చిన వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి)విధానం ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన చట్టాలలో ఒకటి మాత్రమే కాక ప్రజలపై మోపిన అధిక పన్ను భారాలలో రెండో స్థానంలో వుందని ప్రపంచ బ్యాంకు తన తాజా నివేదికలో వెల్లడించింది. భారత్ జిఎస్‌టి వ్యవస్థలో 0, 5%, 12%, 18%, 28% ఇలా ఐదు శ్లాబ్‌లున్న విషయం తెలిసిందే. పన్ను మినహాయింపు పొందిన వస్తువులు, ఎగుమతులను జీరో రేటెడ్ కింద చేర్చారు. ఇందులో ఎగుమతి దారులు తాము ఎగుమతులపై చెల్లించిన సుంకాలను ప్రభుత్వం వాపస్ చేస్తుంది. పై రేట్లు కాక బంగారంపై 3 శాతం, వజ్రాభరణాలపై 0.25 శాతం పన్ను విధించగా, ఆల్కహాల్, పెట్రోలియం ఉత్పత్తులు, రియలెస్టేట్ రంగానికిచెందిన స్టాంప్ డ్యూటీల వంటి వాటిని జిఎస్‌టి నుండి మినహాయించారు. అయితే వీటిపై రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తమ పన్ను రేట్ల ప్రకారం పన్నులు వసూలు చేసుకుంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 115 దేశాలలో పన్ను విధానాలపై సర్వే నిర్వహించిన ప్రపంచ బ్యాంకు దాదాపు 49 దేశాలలో జిఎస్‌టికి సంబంధించి ఒకే శ్లాబ్ అమలులో వుందని తన నివేదికలో పేర్కొంది. 28 దేశాలలో రెండు శ్లాబ్‌లు, భారత్‌తో సహా కేవలం ఐదు దేశాలలో మాత్రమే నాలుగు నాన్ జీరో శ్లాబ్‌లలో అమలు చేస్తున్నాయి. నాలుగు, అంతకంటె ఎక్కువ శ్లాబ్‌లలో జిఎస్‌టి అమలులో ఉన్న దేశాలలో ఇటలీ, లక్సెంబర్గ్, పాకిస్తాన్, ఘనా వున్నాయి.

వచ్చే ఏడాది రష్యా అరుణగ్రహ యానం : పుతిన్ వెల్లడి

మాస్కో: వచ్చే ఏడాదిలో రష్యా అంగారక గ్రహానికి మానవరహిత రోదసీ నౌకను ప్రయోగిస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. గురువారం ఆయన ఒక మీడియా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తొలుత మానవరహిత రోదసీ నౌకలను, తరువాత వ్యోమగాములతో కూడిన నౌకలను రోదసిలోకి ప్రయోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సమీప భవిష్యత్తులోనే తొలి అరుణగ్రహ యానం వుంటుందని, 2019లో ఇది జరిగే అవకాశాలున్నాయని ఆయన వివరించారు. తరువాత చంద్రగ్రహయానంపై కూడా తాము దృష్టి సారిస్తామని, చంద్రుని ధ్రువ ప్రాంతాలపై పరిశోధనలు కొనసాగిస్తామని ఆయన చెప్పారు.



ముగింపు

13వ చైనా పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్ మొదటి సమావేశం రాజధాని బీజింగ్ లోని గ్రేట్‌హాల్ ఆఫ్ పీపుల్స్‌లో 15వ తేదీన ముగిసింది.

బ్రిటన్ గూఢచారిపై రసాయన దాడి జరపలేదు

సాక్ష్యాలుంటే బయటపెట్టాలని రష్యా డిమాండ్

ఐక్యరాజ్య సమితి : నరాల వ్యవస్థను బలహీనపరిచేలా బ్రిటన్ గూఢచారిపై రసాయన దాడి చేశామన్న బ్రిటన్ ఆరోపణలను రష్యా తోసిపుచ్చింది. అవి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కానివని ఐక్యరాజ్య సమితిలో రష్యా రాయబారి వాసిలీ నెబెన్‌జియా బుధవారం స్పష్టం చేశారు. ఈ నెల 13న బ్రిటన్ ప్రధాని థెరిస్సా మే ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో చేసిన ఆరోపణలను సమర్ధనీయం కానివని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన బ్రిటన్‌లో ఈ మేరకు రసాయన దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిగింది. ఈ దాడిలో రష్యా ప్రమేయం వుందని నిరూపించే సాక్ష్యాధారాలను అందచేయాలని రష్యా రాయబారి డిమాండ్ చేశారు.

సాక్ష్యాధారాలు లేకుండా కేవలం నోటి మాటతో ఇలాంటి ఆరోపణలు మోపితే వాటిని తాము పరిగణనలోకి తీసుకోబోమని చెప్పారు. బ్రిటన్ డిప్యూటీ రాయబారి జోనాథన్ అలెన్ మాట్లాడుతూ, ఈ ఘటనలో వందలాదిమంది తమ ప్రజలు ఆ రసాయన దాడి బారిన పడ్డారని చెప్పారు. ఇది సాధారణ నేరం కాదని, చట్టవిరుద్ధమైన బల ప్రయోగమని వ్యాఖ్యానించారు. కాగా బ్రిటన్‌కు తాము సంఘీభావంగా నిలుస్తామని అమెరికా రాయబారి నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చైనా రాయబారి పేర్కొన్నారు.



నోబెల్ బహుమతి గ్రహీత నెగెషి ఆసుపత్రిపాలు

భార్య మృతి

టోక్యో : జపాన్‌కి చెందిన నోబెల్ బహుమతి గ్రహీత కెమిస్ట్ ఇచి నెగిషి దంపతులు తొలుత కనిపించకుండా పోయారని, దాదాపు 9గంటల తర్వాత వారి ఆచూకీ కనుగొన్నామని పోలీసులు తెలిపారు. వారు కనిపించడం లేదని తెలిసిన 9గంటల తర్వాత దాదాపు 320కిలోమీటర్ల దూరంలోని తూర్పు ఇల్లినాయిస్‌లోని గ్రామీణ ప్రాంతంలో వారిని కనుగొన్నట్లు పోలీసులు బుధవారం తెలిపారు. నెగిషి అస్వస్థతతో ఆస్పత్రిపాలవగా, ఆయన భార్య చనిపోయి వున్నట్లు పోలీసులు కనుగొన్నారు. రాక్‌ఫర్డ్ సమీపంలో మంగళ వారం తెల్లవారు జామున 5గంటల సమయం లో నెగిషిని కనుగొన్న పోలీసులు వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్చారని ఓగ్లే కౌంటీ విభాగ అధికారులు రాతపూర్వక ప్రకటనలో తెలిపారు. కాసేపటికి ఆయన భార్యను, వారు ప్రయా ణించిన కారును కనుగొన్నారు. నెగిషి ఆరోగ్యం ఎలా వుందో ఇంకా తెలియరాలేదని, అయన భార్య మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహిం చాల్సి వుందని చెప్పారు. 2010లో కెమిస్ట్రీలో నెగిషికి నోబెల్ బహుమతి లభించింది.

కొరియాల శాంతి యత్నాలు

స్వాగతించిన చైనా, రష్యా

సియోల్: ఉ.కొరియాతో శాంతియుత సంబంధాల కోసం ద.కొరియా చేస్తున్న ప్రయత్నాలను తాము స్వాగతిస్తున్నట్లు చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ చెప్పారు. తమ యత్నాలకు రష్యా కూడా మద్దతు ప్రకటించిందని ద.కొరియా దౌత్య వర్గాలు వెల్లడించాయి. ఉభయ కొరియాల నేతలు, అమెరికన్ నేతల మధ్య చర్చల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ద.కొరియా జాతీయ భద్రతా అధికారి చుంగ్ యూ యంగ్ చైనా, రష్యా అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన చైనా అధ్యక్షుడు సీ మాట్లాడుతూ 'ఘనీభవించిన మంచు కూడా ఎప్పుడో ఒకప్పుడు కరగక మానదు, వసంతం వస్తుంది, పూలు వికసిస్తాయి' అంటూ చైనా లోకోక్తిని ఉటంకిస్తూ హర్షం వ్యక్తం చేశారని, ప్రస్తుత పరిస్థితిని సమర్ధించేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారని చుంగ్ స్వదేశానికి వచ్చిన తరువాత విమానాశ్రయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులకు చెప్పారు. అణు నిరాయుధీకరణపై అమెరికాతో చర్చించేందుకు తాను సిద్ధంగానే వున్నానని ఉ.కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ తమకు చెప్పారని, ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు చెప్పినపుడు కిమ్‌తో భేటీ అయ్యేందుకు అంగీకరించారని, వీరి భేటీ మే నెలలో జరిగే అవకాశాలున్నాయని చుంగ్ వివరించారు. ఉ.కొరియా విదేశాంగ మంత్రి రియాంగ్‌హో స్వీడిష్ విదేశాంగ మంత్రి మార్గోట్ వాల్ స్ట్రామ్‌తో చర్చలు జరిపిన తరువాత ట్రంప్–కిమ్‌ల భేటీ స్వీడన్‌లో జరిగే అవకాశాలున్నట్లు ఊహాగానాలు చెలరేగాయి. ఏప్రిల్ చివరిలో తాను కిమ్‌తో భేటీ కానున్నట్లు ద.కొరియా అధ్యక్షుడు మూన్‌జే ఇన్ చెప్పారు. కాగా ఉభయ కొరియాల ఆధ్వర్యంలో ఆర్థిక ప్రాజెక్టులపై చర్చించే అంశాన్ని ఇప్పుడే ప్రస్తావించటం తొందరపాటే అవుతుందని ద.కొరియా అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఉ.కొరియా తన అణు, క్షిపణి కార్యక్రమాల విషయంలో దూకుడుగా వ్యవహరించిన నేపథ్యంలో ఉభయ కొరియాలు అమెరికా మధ్య మాటల యుద్ధం జరిగిన తరువాత గత నెలలో నిర్వహించిన శీతాకాలం ఒలింపిక్ క్రీడల అనంతరం శాంతి యత్నాలు ముమ్మరమైన విషయం తెలిసిందే.



వాణిజ్య మిగులును తగ్గించుకోవాలి

చైనాను కోరిన ట్రంప్ సర్కార్

వాషింగ్టన్ : వాణిజ్య మిగులును వంద బిలియన్ల డాలర్ల మేరకు తగ్గించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం చైనాపై ఒత్తిడి తెస్తోందని వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపారు. గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్‌కు వివరణ ఇచ్చారు. తమ దేశంతో వాణిజ్యాన్ని ఒక బిలియన్ డాలర్లు మేరకు చైనా కుదించుకోవాలని, అందుకుగానూ ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని కోరుతూ ట్రంప్ ట్వీట్ చేశారు. అయితే ట్రంప్ ఉద్దేశ్యం ఒక బిలియన్ డాలర్లు కాదని, వంద బిలియన్ల డాలర్లని వివరణ ఇచ్చారు. 2017లో చైనాతో అమెరికా వాణిజ్య లోటు 375 బిలియన్ల డాలర్లుగా వుంది. గతేడాది అమెరికాతో వాణిజ్య మిగులు 276 బిలియన్ల డాలర్లుగా వుందని చైనా పేర్కొంది. మిగుల్లో కోత లక్ష్యాన్ని చైనా ఎలా అమలు చేయాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోందని ప్రశ్నించగా వైట్‌హౌస్ ప్రతినిధి వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు. సోయాబీన్స్, లేదా విమానాలు వంటి అమెరికా ఉత్పత్తుల కొనుగోళ్ళను చైనా పెంచాలని భావిస్తున్నారా లేక చైనా తన పారిశ్రామిక విధానంలో పెను మార్పులు తీసుకురావాలని కోరుకుంటు న్నారా? ప్రభుత్వ రంగ సంస్థలకు రాయితీల్లో కోత విధిం చాలనుకుంటున్నారా, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల సామర్ధ్యాన్ని తగ్గించాలనుకుంటున్నారా అని ప్రశ్నించగా వైట్‌హౌస్ ప్రతినిధి స్పందించడానికి నిరాకరిం చారు. చైనా పెట్టుబడి విధానాల గురించి అమెరికాకు గల ఫిర్యాదులను పరిష్కరించడానికే ఈ వంద బిలియన్ల డాలర్లు కోత విధించాలని అభ్యర్ధించారా లేదా అనేది స్పష్టం కాలేదు.

మా ప్రజలెవరూ పమాదంలో లేరు

మీ సూచనలు అనవసరం

ఆస్ట్రేలియా సూచనపై దక్షిణాఫ్రికా స్పష్టీకరణ



ప్రిటోరియా : శ్వేత జాతీయులైన దక్షిణాఫ్రికా రైతుల కోసం ఆస్ట్రేలియా చేసిన సూచనను, రూపొందించనున్న వీసా విధానాన్ని దక్షిణాఫ్రికా తీవ్రంగా విమర్శించింది. దేశంలో భయంకర పరిస్థితులు నెలకొన్నపుడు వాటి నుండి దూరంగా పారిపోవడానికి శ్వేతజాతీయులైన దక్షిణాఫ్రికా రైతులకు ప్రత్యేక వీసాలు వుండాలని ఆస్ట్రేలియా మంత్రి సూచించడాన్ని దక్షిణాఫ్రికా తీవ్రంగా విమర్శించింది. ఆసియా, మధ్య ప్రాచ్య దేశాల నుండి ఆశ్రయం కోరుతూ వచ్చే వారిపై అణచివేత చర్యలకు పాల్పడాలన్న ఆస్ట్రేలియా హోం శాఖ మంత్రి పీటర్ డట్టన్ అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆశ్రయం కల్పించాలన్నా లేదా మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నా దక్షిణాఫ్రికా జాతీయుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరముందని అన్నారు. మైనారిటీగా వున్న శ్వేత జాతీయలైన రైతాంగాన్ని లక్ష్యంగా చేసుకుని హింసకాండకు పాల్పడుతున్నారని, భూ కబ్జాలకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో వారికి దాన్నుండి బయటపడేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై దక్షిణాఫ్రికా వెంటనే స్పందించింది. తమ దేశ జనాభాలో ఏ వర్గం కూడా ప్రమాదంలో లేరని స్పష్టం చేసింది. దక్షిణాఫ్రికా జాతీయుడు ఎవరైనా ప్రమాదంలో వున్నారా అనే అనుమానాలను ఎవరూ పెట్టుకోవాల్సిన అవసరం లేదని దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

డ్రైవర్ రహిత మినీ బస్సులు ఈ ఏడాదిలోనే

బీజింగ్ : డ్రైవర్ లేని వాహనాలను పెద్ద మొత్తంలో తయారు చేయడానికి ఇంకా 8 నుండి 10సంవత్సరాలు పడుతుందని చైనా పారిశ్రామిక, సమాచార సాంకేతిక శాఖ మంత్రి మియావో వెయి పేర్కొనగా, డ్రైవర్ లేని, అసలు స్టీరింగ్ చక్రం లేదా డ్రైవర్ సీటే లేని మినీ బస్సులను ఈ ఏడాదిలో చిన్న మొత్తంలో తయారు చేయనున్నట్లు బైదూ కంపెనీ సిఇఒ లీ చెప్పారు. 2019లో కుటుంబ అవసరాల కోసం ఉపయోగించేలా సెడాన్ కార్లను అభివృద్ధి పరిచే విషయంలో సాయపడాల్సిందిగా లీ, ప్రధాన స్రవంతిలోని ఆటో మొబైల్ కంపెనీలను కోరనున్నారు. కాగా, బైదూ కంపెనీకి చెందిన డ్రైవర్ రహిత వాహనాన్ని గతేడాది బీజింగ్‌లో బహిరంగ రహదారులపై పరీక్షిస్తున్నపుడు తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. అయితే డ్రైవర్ రహిత పరీక్షలను దశల వారీగా చేస్తామని లీ చెప్పారు. ముందుగా పెద్ద జనసంచారం వుండని పార్కుల్లో చేస్తామని తర్వాత క్రమేపీ బహిరంగ రహదారులపై చేస్తామని చెప్పారు. మూడేళ్ళలో డ్రైవర్ రహిత వాహనాలు వస్తాయని లీ చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

బిజెపితో కటీఫ్ ?

వచ్చినట్లు తెలిసింది. ఇక ముందు బిజెపితో కలిసుండటం వల్ల ఉపయోగం లేదని, నష్టమే ఎక్కువగా ఉందని మంత్రుల సమావేశంలో చంద్రబాబు వ్యాఖ్యానించారు. బిజెపితో కలిసుండాలా వద్దా అనే అంశంపై గురువారం సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పొలిట్‌బ్యూరోలో కూడా శుక్రవారం దీనిపై చర్చించి అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిలో భాగంగానే వైసిపి పెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. బిజెపితో కలిసుంటారా ? ఉండరా అనే అంశంపై పదిరోజులుగా జరుగుతున్న చర్చలకు నేడు ముగింపు పలికే అవకాశం ఉన్నట్లు పొలిట్‌బ్యూరో సభ్యులు తెలిపారు. గురువారం అసెంబ్లీలో దీనిపైనే పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పవన్‌కళ్యాణ్‌ను బిజెపి వెనుకుండి నడిపిస్తోందని, గత ఎన్నికల్లోనే బిజెపితో పొత్తుపెట్టుకునే విషయంలోనూ, అనంతరమూ ఆయన బిజెపికి దగ్గరగా ఉన్నట్లు నిరూపణ అయ్యిందని, బుధవారంనాటి బహిరంగ సభతో బహిర్గతమైందని టిడిపి ఏకాభిప్రాయానికి వచ్చింది. దీనికితోడు చంద్రబాబు కుటుంబ సభ్యుల్ని టార్గెట్ చేసుకుని విమర్శించడం కూడా టిడిపి నాయకత్వానికి నచ్చడం లేదు.

పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడం ఒకెత్తయితే ఏకంగా కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని తిట్టడం, అది కూడా తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు గుప్పించడంపైనా పార్టీ నాయకత్వం ఆగ్రహంతో ఉంది. పార్టీ నాయకత్వం మొత్తం పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పించింది. పవన్‌కళ్యాణ్ వ్యవహారంపైనా శుక్రవారం చర్చించనున్నారు. తమిళనాడులో అక్కడున్న బలమైన నాయకత్వాన్ని దెబ్బతీశారని, అదే పద్ధతిని ఆంధ్రప్రదేశ్‌లోనూ అనుసరిస్తున్నారని, దీన్ని చూస్తూ ఊరుకుంటే కష్టమేనని మంత్రులు, పార్టీ సీనియర్లతో చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

హోదా 'పోరు'

చేసిన సభ్యులు పదేపదే ఓటింగ్‌కు కోరారు. కానీ స్పీకర్ వినిపించుకోకుండా బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించు కున్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సిపిఎం సభ్యులు ఎం.డి సలీం, ఎ.సంపత్, పి.కె బిజూ, ఎం.బి రాజేష్, శ్రీమతి టీచర్, జితేంద్ర చౌదరి లోక్‌సభ ఎజెండా కాపీలను చించి విసిరారు. మరోవైపు రాజ్యసభలో కార్యకలాపాలు కూడా పూర్తిగా స్తంభించాయి. ఏపి ప్రత్యేక హోదా, విభజన హామీలపై కాంగ్రెస్, టిడిపి, వైసిపి సభ్యులు ఆందోళన చేశారు. వెల్‌లోకి వెళ్లి చైర్మన్ పోడియాన్ని చుట్టుముట్టారు. మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి తన రాజీనామాపై వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరగా, అందుకు చైర్మన్ నిరాకరించారు. ఏపి ఎంపిలతో పాటు అన్నాడిఎంకె, డిఎంకె, కాంగ్రెస్, టిఎంసి సభ్యులు కూడా ఆందోళన చేశారు.

విజ్ఞులు ఎవరూ బాబుకు అపాయింట్‌మెంట్ ఇవ్వరు: విజయసాయి రెడ్డి

హోదా సాధించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ప్యాకేజీకి ఒప్పుకోవడం వల్లే రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రాజకీయాల్లో నాది 40 ఏళ్ల అనుభవం అని చెప్పకునే చంద్రబాబు... 29 సార్లు ఢిల్లీకి వెళ్లినా ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని వాపోవడం ఆయనకు క్రెడిబులిటీ, క్యారెక్టర్ లేదనడానికి నిదర్శనమని విమర్శించారు. బాబు లాంటి అవినీతిపరులకు విజ్ఞాన వంతులు ఎవరూ అపాయింట్ మెంట్ ఇవ్వరని విమర్శించారు.

జనసేన జగన్‌తోనే: వరప్రసాద్, వైసిపి ఎంపి

పవన్ కల్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీ జగన్‌తోనే ఉంటుందని వైసిపి ఎంపి వర ప్రసాద్ అన్నారు. ప్రత్యేక హోదా అంశంలో జనసేన, వైసిపి పరస్పర మద్దతుతోనే పోరాటం చేస్తాయని తెలిపారు. ఎన్నికల తర్వాత జగన్‌కు అవసరమైతే జనసేన ఎమ్మెల్యేల మద్దతు ఇస్తానని పవన్ హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

హామీలు సరిగా అమలు చేయలేదు: అశోక్‌గజపతి రాజు, మాజీ మంత్రి

కేంద్ర ప్రభుత్వం హామీలను సరిగా అమలు చేయలేదని, అందుకే తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని మాజీ మంత్రి, టిడిపి అశోక్ గజపతి రాజు తెలిపారు. గురువారం నాడు అశోక్ తన రాజీనామాకు గల కారణాలను వివరించారు. విభజనతో ఏపికి అన్యాయం జరిగిందని అన్నారు. ఆర్థిక లోటుతో ఇబ్బంది పడుతున్న ఏపికి కేంద్రం న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం ఏపికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, హోదాకు బదులు ప్యాకేజీ ఇస్తామని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారని, అది కూడా సరిగా అమలు చేయలేదని అందుకే తన మంత్రి పదవికి రాజీనామా చేశానని అశోక్ గజపతిరాజు వెల్లడించారు.

బిజెపిపై పెరుగుతున్న వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదించుకున్నారని, స్వతంత్ర భారత చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి అని వ్యాఖ్యానించారు. ఈరకంగా పార్లమెంట్‌నే దిగజార్చడమంటే, దేశ ప్రజాస్వామ్యంపైనే పెద్ద దాడి అని అన్నారు. "పార్లమెంట్ జరగకుండా ఉండటం పాలక పార్టీకి అనుకూలమైంది. పార్లమెంట్ జరిగి, చర్చలు జరిగితే పాలక పార్టీ తమ విధానాన్ని సభలో తెలియజేయాల్సి ఉంటుంది. పాలక పార్టీ పార్లమెంట్‌కు జవాబుదారీ తనంగా వ్యవహరించాలి. పార్లమెంట్ సభ్యులు ప్రజలకు జవాబుదారీ తనంగా వ్యవహరిస్తారు. ఇదే విషయాన్ని రాజ్యాంగం పేర్కొంటోంది" అని అన్నారు. ఏడాదికి కనీసం వంద రోజులైనా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని, అందుకోసం ఒక చట్టం తీసుకురావాలని సిపిఎం ఎప్పటి నుంచో కోరుతోందని ఏచూరి గుర్తు చేశారు. కానీ మోడీ సర్కార్ స్పందించటం లేదని, ఫలితంగా రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్య హక్కులు ప్రతి రోజు దాడికి గురవుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాజ్యాంగంపైన జరుగుతున్న దాడిని సిపిఎం ఖండిస్తుందని తెలిపారు.

దేశంలో కుంభకోణాలు పెరిగాయి

"దేశంలో దోపిడీ చాలా తీవ్రంగా పెరుగుతుంది. కుంభకోణాలు పెద్ద ఎత్తున పెరిగాయి. దేశం ఈరకమైన కుంభకోణాలను మొదటి సారి చూస్తోంది. ఇప్పుడు నీరవ్ మోడీ, గతంలో లలిత్ మోడీ ఇలా దేశంలో ఎంత మంది మోడీలు ఉన్నారో ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. ఈ మోడీలు చేస్తోన్న లూటీపై ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. కానీ ఆ సమాధానం ప్రభుత్వం వద్ద లేదు. అందుకోసమే పార్లమెంట్‌లో స్తబ్దతను అధికార పక్షం సృష్టిస్తోంది. కానీ ప్రతిపక్షాల వల్ల పార్లమెంట్ సజావుగా నడవటం లేదని దుష్ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు.

త్రిపురలో బిజెపి, ఆరెస్సెస్ ప్రణాళికబద్ధ దాడి

త్రిపురలో బిజెపి, ఆరెస్సెస్‌లు ప్రణాళిక బద్ధంగానే దాడులు చేశాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు రాత్రి నుంచే సిపిఎం కార్యకర్తలు, వారి ఇళ్లపైన, పార్టీ, ప్రజా సంఘాల కార్యాలయాలపైన బిజెపి, ఆరెస్సెస్, ఐపిఎఫ్‌టి గూండాలు పెద్ద ఎత్తున దాడులు మొదల పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దాడులు జరిగాయి. సిపిఎంతో ప్రజలకున్న అనుబంధాన్ని తెంచేయడమే బిజెపి, ఆరెస్సెస్ దాడుల ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా మళ్లీ వామపక్ష కూటమిని అధికారంలో రాకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నాయి. కానీ వాటి ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు త్రిపుర సిపిఎం ప్రజల వద్దకు వెళ్తుంది. "నేను రెండు రోజుల పాటు త్రిపురలో అన్ని ప్రాంతాల్లో పర్యటించాను. స్థానిక ప్రజానీకం, పార్టీ కార్యకర్తలతో మాట్లాడాను. దాడులకు దీటైన సమాధానం చెప్పాలని నిర్ణయించాం, సిపిఎం త్రిపుర రాష్ట్ర కార్యదర్శి వర్గం రెండు సార్లు సమావేశం అయ్యింది. దాడులను తట్టుకోవడమే ప్రస్తుతం తమ ముందున్న ప్రాధాన్యతని సమావేశం అభిప్రాయ పడింది" అని తెలిపారు.

బిజెపిపై వ్యతిరేకత ఉప ఎన్నికల్లో స్పష్టం

"కేంద్రంలోని అధికార బిజెపిపై ప్రజా వ్యతిరేకత పెరిగింది. అందుకు ఇటీవలి ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం. రెండు రాష్ట్రాల్లో బిజెపి చావుదెబ్బ తిన్నది. కాషాయ కంచుకోటగా ఉన్న గోరక్‌పూర్‌లో బిజెపికి కంగుతినే ఫలితాలొచ్చాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేక అభ్యర్థులకు సిపిఎం మద్దతు ఇచ్చింది. దేశంలో పేట్రేగుతున్న మతతత్వానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులు కలిసి రావాలని ఈ ఎన్నికలు రుజువు చేస్తున్నాయి. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, మత సామరస్యంపై జరుగుతున్న కొత్త రకం దాడులపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతోంది. యుపి, బీహార్, గతంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజా తీర్పు బిజెపికి వ్యతిరేకంగా ఉంది. ప్రభుత్వాలున్న ప్రతి రాష్ట్రంలో బిజెపికి ప్రజాదరణ తగ్గింది" అని తెలిపారు.

తండ్రి మృతి చెందినా...

(మొదటిపేజీ తరువాయి)

ఉండేది తిరుపతికి కూతవేటు దూరంలోని కరకంబాడి రోడ్డులోని మంగళం వద్ద.. మంగళం జడ్‌పి ఉన్నత పాఠశాలలోనే పదో తరగతి చదివింది. తిరుపతి వరదరాజనగర్‌లోని కెకెఆర్ గౌతమి స్కూల్లో పరీక్షకు హాజరైంది. ఉపాధ్యాయులు దగ్గరుండి ఆమెతో పరీక్ష రాయించి ఇంటికి చేర్చడం గమనార్హం.

గుంతకల్లులో తండ్రి మరణాన్ని దిగమింగి...

అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన పదోతరగతి విద్యార్థిని శైలజ తన తండ్రి మరణాన్ని దిగమింగి పరీక్ష రాసింది. శ్రీసాయిబాబా ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న శైలజ తండ్రి కోటేశ్వరరావు ఆటో డ్రైవరుగా పని చేస్తున్నాడు.

కోటేశ్వరరావు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. ఇంట్లో తండ్రి మృతదేహం ఉన్నా దు:ఖాన్ని దిగమింగి గుండె నిబ్బరంతో గురువారం పది పరీక్షలకు హాజరైంది. కుటుంబ సభ్యుల భరోసాతో రోటరీ పాఠశాలలోని పరీక్షలకు హాజరైంది. పరీక్ష అనంతరం ఇంటికి వెళ్లి తండ్రి అంత్యక్రియలకు హాజరైంది.

విశాఖలో రోడ్డు ప్రమాదం, విద్యార్థి దుర్మరణం

విశాఖజిల్లా కశింకోట మండలం తాళ్లపాలెం జంక్షన్ జాతీయ రహదారి (సోమాంబిక గుడి) వద్ద గుర్తు తెలియని కారు ఢీకొని పదో తరగతి విద్యార్థి కిల్లాడ శ్రీనివాసరావు (15) అక్కడిక్కక్కడే దుర్మరణం చెందాడు. జి.సింగవరం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తండ్రి కాంతారావు ద్విచక్ర వాహనంపై పరీక్షా కేంద్రానికి వెళుతుండగా, గుర్తుతెలియని కారు వెనకనుండి బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై వెనక కూర్చున్న శ్రీనివాసరావు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విద్యార్థి తండ్రికి గాయాలయ్యాయి.

ప్రత్యేక హోదాపై పవన్‌తో కలిసి పోరాటం

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో



పవన్ కల్యాణ్‌తో సమావేశమైన సిపిఐ నేతలు

విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధనపై పవన్‌కళ్యాణ్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు గురువారం ఉదయం విజయవాడలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు ఎంఎ గఫూర్, వై.వెంకటేశ్వరరావు పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మధు మీడియాతో మాట్లాడారు.

హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విభజన హామీలు తదితర అంశాలపై చర్చించామని, దీనిపై కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే తాము మరోసారి పవన్‌కళ్యాణ్‌తో భేటీ అవుతామని, మర్యాద పూర్వకంగానే కలిశామని చెప్పారు. ఎన్నికల పొత్తుల వంటి అంశాలపై చర్చ జరగలేదని పేర్కొన్నారు. సిపిఎంపై గౌరవంతో ఆయన పిలిచారని తెలిపారు. ప్రస్తుత రాజకీయాలపైనా చర్చించామని, అభిప్రాయాలు పంచుకున్నామని వివరించారు. వెనుకబడిన జిల్లాల కోసం పనిచేయాలన్నారని, దీన్ని తాము స్వాగతించామని తెలిపారు. 19వ తేదీన రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

గంటపాటు చర్చించారు : రామకృష్ణ

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా సిపిఐ పోరాడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ప్రత్యేక హోదా విషయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఇదే వైఖరితో ఉన్నారని, అందువల్ల రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన పార్టీతో కలిసి పని చేస్తామని తెలిపారు. రామకృష్ణతో కూడిన సిపిఐ ప్రతినిధి బృందం గురువారం పవన్‌కళ్యాణ్‌ను కలిసింది. అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై చర్చించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. హోదా సాధన విషయంలో చంద్రబాబు తన బాధ్యతను విస్మరించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీల విషయాన్ని టిడిపి,బిజెపి తమ రెండు పార్టీల సమస్యగా భావిస్తున్నాయన్నారు. న్యాయం కోసం ఢిల్లీలో పోరాడితే ఇతర రాష్ట్రాల పార్టీలు కూడా మద్దతు ఇస్తున్నాయని, చంద్రబాబు ఎందుకు ఢిల్లీ వెళ్లడం లేదో అర్థం కావడం లేదన్నారు.

ఇప్పటికైనా చంద్రబాబు చొరవ తీసుకుని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాన్ని ఢిల్లీ తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

నేడు గుంటూరులో పవన్ పర్యటన

గుంటూరులో కలుషిత నీరు తాగి పదిమంది మృతిచెందిన నేపథ్యంలో శుక్రవారం పవన్‌కళ్యాణ్ గుంటూరులో పర్యటించనున్నారు. మృతిచెందిన వారి కుటుంబాలతోపాటు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారినీ పరామర్శిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో జర్నలిస్టులు చేస్తున్న దీక్షకు పవన్‌కళ్యాణ్ మద్దతు తెలిపారు. శుక్రవారం ఉదయం దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించనున్నారు.

మోడీ సర్కార్‌పై అవిశ్వాసం

(మొదటిపేజీ తరువాయి)


సంకేతాలను కేంద్ర సర్కారు ఇస్తున్న నేపథ్యంలో వైసిపి తన వ్యూహాన్ని మార్చుకుని ముందుగానే నోటీస్ ఇచ్చింది.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే ... బాబు

కేంద్ర ప్రభుత్వంపై వైసిపి ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మద్దతు ఇస్తున్నట్లు టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.మద్దతివ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. గురువారం మంత్రులతో చర్చించారు. అవిశ్వాసం విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అవిశ్వాసానికి మద్దతు ఇవ్వకపోతే ప్రజా వ్యతిరేకతగా టిడిపికి ముద్ర పడే అవకాశం ఉన్న నేపథ్యంలో బిజెపిని వ్యతిరేకించేందుకు ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాలను ఎంచుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

చర్చకు వస్తుందా?

అవిశ్వాసతీర్మానం చర్చకు రావాలంటే సభలో ప్రతిపాదించినప్పుడు కనీసం 50 మంది సభ్యులు దానికి అనుకూలంగా లేచి నిలబడి మద్దతు తెలపాల్సిఉంది. ఈ కనీస సంఖ్యను చేరుకోకపోతే ప్రతిపాదన దశలోనే స్పీకర్ దానిని తిరస్కరిస్తారు. రాష్ట్రం నుండి మొత్తం 25 మంది ఎంపిలు ఉన్న సంగతి తెలిసిందే. టిడిపి మద్దతు ప్రకటించడంతో బిజెపికి ఉన్న ఇద్దరు సభ్యులు మినహా మిగిలిన వారందరూ మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. అయితే, తీర్మానం చర్చకు తీసుకోవడానికి వీలుగా సభ్యులు లేచి నిలబడి మద్దతు తెలిపే విషయమై టిడపి స్పష్టత ఇవ్వలేదు. ఒక వేళ టిడిపి ప్రతిపాదన దశలోనే మద్దతు తెలిపితే తీర్మానం చర్చకు రావడానికి వీలుగా కనీసం మరో 27 మంది సభ్యుల మద్దతును కూడగట్టుకోవాల్సిఉంది. లేని పక్షంలో 43 మంది మద్దతును సంపాదించాల్సిఉంది. ఈ దిశలో ప్రయత్నాలు చేస్తున్నట్లు వైసిపి నేతలు తెలిపారు. అవిశ్వాసానికి మద్దతు ఇవ్వాలని ఇప్పటికే జాతీయ, ప్రాంతీయ పార్టీలకు లేఖలు ఇచ్చారు. మద్దతు కూడగట్టేందుకు వైసిపి ఎంపిలు ఆయా పార్టీల నేతలను కలిశారు. వైఎస్ జగన్ రాసిన లేఖలను అన్ని పార్టీలకు అందజేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ పక్షనేత మల్లికార్జున ఖర్గే, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తణమూల్ కాంగ్రెస్ పార్టీ పక్ష ఉపనేత సౌగత్ రాయ్, బిజెడి పక్షనేత నేత భర్తహరి మెహతాబ్, టిడిపి పక్షనేత తోట నరసింహం, టిఆర్‌ఎస్ పక్షనేత జితేందర్ రెడ్డి, ఎన్సీపి పక్షనేత తారిఖ్ అన్వర్, ఆప్ ఎంపి భగవంత్ మన్‌ను వైసిపి ఎంపిలు కలిశారు. ఆయా పార్టీల నేతల నుంచి సానుకూల సమాధానం వచ్చిందని, అన్ని పార్టీలు తాము ప్రవేశపెట్టబోయే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తారని వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ప్రత్యేక హోదాకు తమ మద్దతు ఉంటుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యిందని అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని సిపిఎం ఎప్పటి నుంచో కోరుతోందని తెలిపారు.



అందుకే 'రంగస్థలం' చేశా

పాటలో 'గొల్లభామ' అనే పదం ఓ కీటకానికి సంబంధించింది
18న వైజాగ్‌లో చిరు అతిథిగా వేడుక

రామ్‌చరణ్, సమంత హీరో హీరోయిన్లుగా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, యలమంచిలి రవిశంకర్. సి.వి.ఎం (మోహన్) నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'రంగస్థలం'. ఈ సినిమా ఈనెల 30న విడుదలవుతుంది. అందుకే 18న ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. సినిమాకు సంబంధించిన ఆడియో మార్కెట్లోకి విడుదలైంది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన నవీన్ ఎర్నేని మాట్లాడుతూ... రంగస్థలం' సినిమాకు సంబంధించిన ఆడియో జ్యూక్ బాక్స్ మార్కెట్లోకి విడుదలైంది. ఆల్‌రెడీ విడుదలైన మూడు పాటలకు చాలా మంచి స్పందన వచ్చింది. ఈ నెల 18న వైజాగ్ ఆర్.కె.బీచ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చేస్తున్నాం. దీన్ని చాలా గొప్పగా నిర్వహిస్తున్నాం. వైజాగ్ కమీషనర్ ఆఫ్ పోలీస్ యోగానంద్, మున్సిపల్ కమీషనర్ నారాయణ సహకారంతో భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. యు.ఎస్.కు కూడా ముందుగానే ప్రింట్‌ను పంపేస్తున్నాం. ప్రీ రిలీజ్‌కు ముఖ్య అతిథిగా చిరంజీవి రానున్నారని అన్నారు.

దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ.. ఈరోజు మార్కెట్లోకి 'రంగస్థలం' ఆడియో నేరుగా విడుదలైంది. సినిమాలో ఇప్పటికే 'ఎంత సక్కగున్నావే... ', 'రంగ రంగ రంగస్థలానా..', 'రంగమ్మ మంగమ్మ' అనే మూడు పాటలు విడుదలయ్యాయి. మరో రెండింటిని జ్యూక్ బాక్స్‌లో వినండి. అందులో 'జిగేల్ రాణి ఐటెమ్ సాంగ్ ', 'ఆగట్టుకుంటావా? ఈ గట్టుకుంటావా? అనే సాంగ్స్‌ను ఎంజాయ్ చేయవచ్చు. అలాగే సినిమాలో సర్‌ప్రైజ్ పాటను సినిమాలో చూడొచ్చు. ఆ పాటను చంద్రబోస్ పాడారు. సినిమాను ఈనెల 30న విడుదల చేస్తున్నాం. 1980 బ్యాక్‌డ్రాప్‌లో సినిమా సాగుతుంది. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. ఆ కాలం నుండి వచ్చిన వ్యక్తులను సినిమా అలరిస్తుంది. మిస్ అయిన జనరేషన్‌ను ఈ జనరేషన్‌లో చూడొచ్చు. మంచి టెక్నీషియన్స్ దొరకడం వల్ల నా వర్క్ సులభమైంది. ముఖ్యంగా ఆర్ట్ డైరెక్టర్ రామకృష్ణ, మోనిక 1980 బ్యాక్‌డ్రాప్‌లో సెట్‌ను చక్కగా చేశారు. నేను పెద్దగా కష్టపడలేదు. తను చాలా అందంగా సెట్ వేశాడు. నేను ఆసెట్ చూసి ఆశ్చర్యపోయాను. దేవిశ్రీప్రసాద్, చంద్రబోస్ మంచి క్రియేటివ్ పర్సన్స్. చంద్రబోస్ ప్రతి సాంగ్‌ను 10, 15 నిమిషాల్లో రాసిచ్చేశారు. పాట రాసిన తర్వాతే ట్యూన్స్ కంపోజ్ చేశారు. సినిమాలో ఆరు పాటలకు ఇదే పద్ధతిని ఫాలో అయ్యాం. నేను 28 సంవత్సరాలు పల్లెటూర్లోనే పెరగడంతో మంచి అనుబంధం ఏర్పడింది. ఈ సినిమా చేయడం వల్ల నా అనుబంధాన్ని మళ్లీ వెతుక్కున్నట్లు అయ్యింది. మన సంస్కృతిలో సినిమాలు ఎప్పుడు చేస్తారు' అని అడిగారు. నాకే సిగ్గు అనిపించింది. ఇలాంటి సినిమా చేయాలని ఎప్పటి నుండో అనుకుంటున్నాను. ఇప్పటికే కుదిరింది. సినిమాలో 'రంగమ్మ మంగమ్మ..' పాటలో ఉపయోగించిన గొల్లభామ అనే పదం ఓ కీటకానికి సంబంధించింది. ఎవరినీ ఏదో అనాలని చేయలేదు. నేను తొలి సినిమాలో ఐటెమ్ సాంగ్ పెట్టినప్పుడు అది పెద్ద సక్సెస్ అయ్యింది. అక్కడ నుండి ఐటెమ్‌సాంగ్స్ ఖచ్చితంగా పెట్టాల్సి వస్తుంది. నవీన్‌కి కూడా ఐటెమ్ సాంగ్స్ అంటే ఇష్టం. ఆయనకు ఈ సినిమాలో ఐటెమ్ సాంగ్ వినిపించాను. నిర్మాతలకు నచ్చడంతో.. ఐటెమ్ సాంగ్‌ను పెట్టాను" అన్నారు.



నిర్మాతలు నవీన్, రవిశంకర్, దర్శకుడు సుకుమార్ తదితరులు

ఆర్ట్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ – "నాకు 'రంగస్థలం' సినిమా చేసే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు.. నాకు సహకారం అందించిన రామ్‌చరణ్‌కు థాంక్స్. రేపు సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు థ్రిల్ అవుతారు. నేను సిటీలోనే పుట్టి పెరగడం వల్ల నాకు విలేజ్ కల్చర్ తెలియదు. అయినా నేను రీసెర్చ్ చేసి సెట్ వేశాను. నా కెరీర్‌లో ఇదొక బెస్ట్ మూవీగా నిలిచిపోతుంది" అన్నారు.

చంద్రబోస్ మాట్లాడుతూ "మంచి సాహిత్యానికి, మంచి సంగీతం కుదిరింది. మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. దాదాపు అందరూ పల్లెటూర్ల నుండి వచ్చారు కాబట్టి వారికి పాటలు బాగా కనెక్ట్ అయ్యాయి. పాటలు చాలా బావున్నాయని అందరూ అప్రిసియేట్ చేస్తున్నారు" అన్నారు. రామ్ చరణ్, సమంత, జగపతిబాబు, ప్రకాష్ రాజ్, సీనియర్ నరేష్, ఆది పినిశెట్టి, అనసూయ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: రత్నవేలు, ఎడిటింగ్: నవీన్ నూలి, సాహిత్యం: చంద్రబోస్, ఆర్ట్: రామక ష్ణ, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, మోహన్(సి.వి.ఎం), దర్శకత్వం: సుకుమార్.

అవార్డులు రావడం ఆనందంగా ఉంది

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, వి టీమ్, జె వరల్డ్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. వి టీమ్ సీఈఓ వీరూ మామ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎ.పి. పర్యాటకాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పి.ఎస్.నాయుడు, ప్రముఖ నటులు శరత్‌కుమార్, నరేష్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, దర్శకురాలు జయ బి., గంటా నారాయణమ్మ ట్రస్టు ఛైర్‌పర్సన్ గంటా శారద, సురక్ష హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రఘు, నిర్మాత వర్మ రాజు, దర్శకుడు జగదీశ్ దానేటి, వీజేఎఫ్ అధ్యక్షుడు శ్రీనుబాబు, హీరో గంటా రవితేజ, 'వైశాఖం' చిత్ర నిర్మాత బి.ఎ.రాజు, నారాయణ గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి గంటా తదితరులు పాల్గొన్నారు.

"అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనందంగా వుంది. వచ్చే ఏడాది నిర్వహించే వేడుకల్లో సతీమణి రాధికతో కలిసి హాజరవుతాను" అన్నారు.

రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లోనూ సమానమేనని.. అందుకు ఈ కార్యక్రమంలో అవార్డులు స్వీకరిస్తున్న ఈ మహిళలే ఉదాహరణ" అన్నారు.

జయ బి. మాట్లాడుతూ.. మాకు స్ఫూర్తినిచ్చిన విజయనిర్మలగారికి లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందదాయకం. ఈ ఫంక్షన్‌లో దర్శకురాలిగా ఐడబ్ల్యుడిఎ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇంతకుముందు నా సినిమాల షూటింగ్ విశాఖపట్నంలో చేశాం. నా తదుపరి సినిమా కూడా ఇక్కడే చెయ్యబోతున్నాను. విశాఖ ప్రజల సమక్షంలో, ఇంతమంది ప్రతిభావంతులైన మహిళల మధ్య అవార్డు అందుకోవడం మర్చిపోలేని అనుభూతి. నేను ఎన్నో సినిమాలు చేసినా 'వైశాఖం' సినిమాకి ఎక్కువ అభినందనలు, అవార్డులు వస్తున్నాయి" అన్నారు.నరేష్ మాట్లాడుతూ.. "వృత్తిపరంగా విశాఖ నాకు తల్లిలాంటిది. జంధ్యాలగారి దర్శకత్వంలో 'నాలుగు స్తంభాలాట' తొలిషాట్‌ను విశాఖలోనే చిత్రీకరించారు. తర్వాత 'రెండు జెళ్ళ సీత', 'జంబలకిడి పంబ', 'శ్రీవారికి ప్రేమలేఖ' తదితర చిత్రాలు విశాఖలో షూటింగ్ జరుపుకోవడమే కాకుండా సూపర్‌హిట్‌గా నిలిచాయి. అమ్మ విజయనిర్మల అనారోగ్యం కారణంగా అవార్డును తీసుకునేందుకు రాలేకపోయారు. అందుకే నేను వచ్చానని అన్నారు.



శరత్ కుమార్, నరేష్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దర్శకురాలు జయ; చిత్రంలో నన్నపనేని తదితరులు

వివిధ రంగాల్లో అత్యద్భుత ప్రతిభను కనబరిచిన 13 మంది మహిళలకు ఐడబ్ల్యుడిఎ పురస్కారాలను అందజేశారు. సీనియర్ నటి, దర్శకురాలిగా గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన విజయనిర్మలకు జీవన సాఫల్య పురస్కారం అందించారు. ఈ అవార్డును విజయనిర్మల తరపున ఆమె తనయుడు నరేష్ స్వీకరించారు. దర్శకత్వ విభాగంలో ఐడబ్ల్యుడిఎ అవార్డును దర్శకురాలు జయ బి., సంప్రదాయ నాట్యంలో అమెరికాకు చెందిన సీత మాడభూషి, నటి సన, సంగీతంలో అమెరికాకు చెందిన పద్మినీ కచ్చపి, శాంతిమార్గంలో దుబాయ్‌కు చెందిన నజరత్ హజాన్, సంఘ సేవకురాలు హారిక కొలివెలిసి, సినీ నేపథ్యగాయని కల్పన, బుల్లితెర నటి పల్లవి, సంఘ సేవకురాలు చిన్నారి కలశ మేడపురెడ్డి, అడ్వాన్స్‌డ్ ఎడ్యుకేషన్ మార్చినా డి క్రూజా, స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ పోలీసు జి.లక్ష్మి, నటి సమలినీ పోన్సికా, వ్యవసాయంలో శ్రీదేవి వర్మదాట్లలకు వీటిఎం జీవన సాఫల్య పురస్కారాలను అతిథుల చేతులమీదుగా ప్రదానం చేశారు. జ్ఞాపికలతో పాటు మహానటి సావిత్రి పుస్తకాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నటుడు శరత్‌కుమార్ మాట్లాడుతూ..

'నిన్ను నేను ప్రేమించానంటూ' పాట



'రాజరథం'లో నిరూప్, అవంతిక శెట్టి

'రాజరథం' విడుదల దగ్గరయ్యే కొద్దీ చిత్ర బందం మరో పాటని విడుదల చేశారు. 'నిన్ను నేను ప్రేమించానంటూ' అంటూ సాగే ఈ యుగళగీతం వినసొంపుగా ఉండడమేగాక, అద్భుతమైన దశ్యాలతో కనువిందు చేయనుంది. బర్ఫీ, జగ్గా జాసూస్, వంటి చిత్రాలకి పని చేసిన ఆర్ట్ డైరెక్టర్ రజత్ పొద్దార్ ఆధ్వర్యంలో రూపొందబడిన ఈ పాటని ఊహ, వాస్తవాల కలయికగా ఒక భారీ సెట్ తో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఊటీ అడవుల్లో చిత్రీకరణ జరుపుకున్న ఈ పాట కోసం అడవుల్లోనే భారీ సెట్ నిర్మించారు. ఈ పాట కోసం ఆర్ట్ శాఖ వారు ప్రతిరోజూ ఎంతో శ్రమించి సెట్‌ని నిర్మించేవారు. అటవీశాఖ వారి నియమాల ప్రకారం సాయంత్రం 6 గంటల తర్వాత సెట్ ఉంచకూడదు. అందుకని రోజూ ఉదయం 3 గంటలకి సెట్ నిర్మాణం మొదలెట్టి సాయంత్రం 6 గంటలకి మళ్ళీ తీసేసేవారు. చిత్ర సంగీత దర్శకుడు, దర్శకుడు అయిన అనూప్ 90 ల పాటల్లో ఉండే రొమాంటిక్ ఫ్లేవర్‌తో ఈ పాట ఉండాలని అందుకోసం 40 మంది సంగీత నిపుణులతో వయలిన్, సెల్లోస్‌లతో కూడిన ఆర్కెస్ట్రాని ఉపయోగించారు. ఇప్పటికి సరిపోయే పదాలతో రామజోగయ్య శాస్త్రి పాటని రచించి పాటకి నిండుదనాన్ని తెచ్చారు. ఈ చిత్రంలో ని అన్ని పాటల ఆర్కెస్ట్రాకి ప్రముఖ సాక్స్ వాయిద్యకారుడు సాక్స్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. చాలా కాలం తర్వాత ఇంత మంచి మెలోడీలకి పనిచేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని స్వయంగా సాక్స్ రాజా చెప్పడం విశేషం. ఈ సినిమాను ఈనెల 23న విడుదల చేయనున్నారు.

ఎన్‌టిఆర్‌కు విలన్‌గా జగపతిబాబు!

త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించబోయే సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే నెల నుండి ప్రారంభంకానుంది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. హారిక హాసిని బ్యానర్‌లో చినబాబు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయిన ఈ సినిమాకు నటీనటుల ఎంపిక జరుగుతోంది. తాజా సమాచారం మేరకు జగపతిబాబు ఈ సినిమాలో విలన్‌గా నటించబోతున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల చాలా సినిమాల్లో మంచి పాత్రల్లో కనిపించిన జగపతిబాబు త్రివిక్రమ్ సినిమాలో మరో విలక్షణమైన పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ స్లిమ్‌గా మారి కొత్తగా కనిపించబోతున్నాడు.



నిఖిల్ ఈజీగా ఇన్‌వాల్వ్ అవుతాడు

నిఖిల్ నటించిన 'కిరాక్ పార్టీ' ఈ శుక్రవారమే విడుదలవుతుంది. కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో సాగేఈ చిత్రం కన్నడ 'కిర్రిక్‌పార్టీ'కి రీమేక్. ఇందులో సిమ్రాన్, సంయుక్త హెగ్డే హీరోయిన్లుగా నటించారు. ఈ సందర్భంగా సినిమాలోని తమ క్యారెక్టర్స్ గురించి తెలియజేశారు. ముందుగా సిమ్రాన్ మాట్లాడుతూ...

❑ సినిమాలో నా క్యారెక్టర్ చాలా సైలెంట్‌గా ఉంటుంది. ఎప్పుడూ సొసైటీ కోసం ఏదో చేయాలని ఆరాటం ఉంటుంది. సినిమాలో నేను ప్లే చేసే రోల్, తక్కిన యాక్టర్స్ కన్నా సీనియర్. బేసిగ్గా గుడ్ లుకింగ్ కాబట్టి అందరూ తన చుట్టూ తిరుగుతూ ఉంటారు. 'కిర్రిక్ పార్టీ'తో కంపేర్ చేస్తే ఈ సినిమాలో నా క్యారెక్టర్ అంత సీరియస్‌గా ఉండదు. కొంచెం రిజర్వ్డ్‌గా ఉండే క్యారెక్టర్.

❑ కన్నడలో రష్మిక చాలా బాగా నటించింది. కానీ తెలుగులోకి వచ్చేసరికి ఫిల్మ్ మేకర్స్ కూడా నా క్యారెక్టర్‌ని డిఫెరెంట్‌గా ప్రెజెంట్ చేశారు. కిరాక్ పార్టీలో మీరు డిఫెరెంట్ మీరాను చూస్తారు.

❑ నిఖిల్ చాలా జోవియల్‌గా ఉంటాడు. సినిమాలో తన క్యారెక్టర్‌లో పూర్తిగా ఇన్వాల్వ్ అయిపోతాడు. మరీ ముఖ్యంగా తనకు ఇన్ని సినిమాల్లో నటించిన అనుభవం ఉందన్న ఫీలింగ్ లేకుండా చాలా ఈజీగా కలిసిపోతాడు.

ఈ పాత్రను చేయవద్దనుకున్నా : సంయుక్త హెగ్డే

❑ ఈ సినిమాలో నా క్యారెక్టర్ పేరు సత్య. ఒక రకంగా చెప్పాలంటే సినిమాలో రియల్ లైఫ్ క్యారెక్టర్ ప్లే చేశాను. ఈ సినిమాలో హీరో కష్ణని లవ్ చేస్తుంటాను. ఈ సినిమాలో అంతర్లీనంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది.

❑ నిజానికి 'కిరాక్ పార్టీ' కోసం నన్నడిగినప్పుడు 'నో' అని చెప్పేశాను. ఎందుకంటే ఆ క్యారెక్టర్‌ని మళ్ళీ ప్లే చేయడమంటే సాహసమే. మళ్ళీ అదే రేంజ్ మ్యాజిక్‌ని రిపీటెడ్‌గా చేయలేననిపించింది. కానీ ఎప్పుడైతే ఫిల్మ్ మేకర్స్ ఆ క్యారెక్టర్‌లో నన్ను రీప్లేస్ చేయలేకపోతున్నామని మళ్ళీ అప్రోచ్ అయ్యారో, ఇక నో అని చెప్పలేకపోయాను. వాళ్ళు నన్ను అంతలా నమ్మడం నా అదష్టం.

❑ కన్నడలో నా క్యారెక్టర్‌కి తెలుగులో నేటివిటీని బట్టి చిన్న మార్పులు చేశారు. కన్నడలో నా క్యారెక్టర్ చాలా సరదాగా ఉంటుంది. కానీ తెలుగులో వచ్చేసరికి ఇంకొంచెం గ్లామరస్‌గా మార్చారు. కన్నడలో కన్నా ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఇంకొంచెం మెచ్యూర్డ్‌గా ఉంటుంది.

❑ నేను సినిమాల్లోకి రాకముందు అంతలా మేకప్ ఇష్టం ఉండదు. ఒకచోట సరిగ్గా కూర్చోవడం ఇలాంటివి అసలు అలవాటు లేవు. కానీ సడెన్‌గా కిర్రిక్ పార్టీ విషయంలో కంప్లీట్‌గా కొత్తగా అనిపిచ్చేది. మేకప్ వేసుకోవడం, మన షాట్ టైమ్ వచ్చే వరకు వెయిట్ చేయడం అంతా కొత్తగా అనిపించేది. కానీ కిరాక్ పార్టీ వచ్చేసరికి ఇవన్నీ కొద్దిగా అలవాటయ్యాయి.

❑ ఈ సినిమాలో నా డబ్బింగ్ నేనే చెప్పుకున్నా. నాకెందుకో మన వాయిస్ ఉంటేనే పర్ఫామెన్స్ కరెక్ట్‌గా హైలైట్ అవుతుందని నా ఫీలింగ్. అందుకే నా డబ్బింగ్ నేనే చెప్పుకున్నా.



సంయుక్త హెగ్డే
సిమ్రాన్

డాన్స్ ఇతివృత్తంగా'లక్ష్మి'

ప్రభుదేవా, ఐశ్వర్య రాజేష్ తారాగణంగా ప్రమోద్ ఫిలింస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై విజయ్ దర్శకత్వంలో ప్రతీక్ చక్రవర్తి, శ్రుతి నల్లప్ప, ఆర్.రవీంద్రన్ నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'లక్ష్మి'. ఈ సినిమా టీజర్ గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ఈ సినిమాలో నటించిన పిల్లలందరూ చాలా బాగా చేశారు. నేను అన్నట్లుగానే సినిమా ఓ రేంజ్‌లో ఉంటుంది. ఇండియా మొత్తం నుండి పిల్లలను ఎంపిక చేశారు. ఈ పిల్లలతో చేయడం మంచి అనుభూతినిచ్చింది" అన్నారు.



ప్రతీక్, శ్రుతి నల్లప్ప, ప్రభుదేవా, దర్శకుడు విజయ్, బాలనటీనటులు

ఈ సందర్భంగా ప్రభుదేవా మాట్లాడుతూ... దర్శకుడు విజయ్‌తో 'అభినేత్రి' సినిమా చేయడం గొప్ప అనుభవం. తర్వాత మా కాంబినేషన్‌లో 'అభినేత్రి 2' సినిమా చేద్దామని కూడా అనుకున్నాం. ఆ సమయంలో ఈ స్క్రిప్ట్ విన్నాను. చాలా బాగా నచ్చింది. ఇలాంటి సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా ముఖ్యం. శ్యామ్ చక్కటి సంగీతాన్ని అందించాడు. సినిమా చూస్తే ఆడియెన్స్‌కు అర్థమవుతుంది. డాన్స్ ఫిలిం చేయాలని విజయ్ అంటే.. ఓ రేంజ్‌లో చేయాలని అనుకున్నాను. నిర్మాతలు కూడా నా అభిప్రాయాన్ని అర్థం చేసుకుని మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను నిర్మించారు. డాన్స్ మూవీస్ వచ్చి చాలా రోజులయ్యాయి.

దర్శకుడు ఎ.ఎల్.విజయ్ మాట్లాడుతూ... ప్రభుదేవా డాన్సింగ్ లెజెండ్. ఆయనతో ఎప్పుడు సినిమా చేసినా కొత్తగా అనిపిస్తుంది. మంచి స్క్రిప్ట్ సెన్స్ ఉన్న వ్యక్తి ప్రభుదేవా అని అన్నారు. శ్రుతి నల్లప్ప మాట్లాడుతూ... ప్రభుదేవాతో సినిమా చేయడం నా కల. ఈ సినిమాతో అది నేరవేరినందుకు ఆనందంగా ఉంది" అన్నారు. ప్రతీక్ మాట్లాడుతూ... మేం ప్రభుదేవా గారితో సినిమా చేయాలని ముందుగా ఏమీ ప్లాన్ చేసుకోలేదు. ఏదో అలా జరిగింది. తెలుగులో మా బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. భవిష్యత్‌లో తెలుగు, తమిళంలో మరిన్ని సినిమాలు చేస్తాం" అన్నారు.

20వ కళాసుధ అవార్డుల ప్రదానం

శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా తెలుగు సినీ పరిశ్రమలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అవార్డులు అందిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తూ వస్తున్న ఈ సంస్థ ఈ ఉగాది సందర్భంగా కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వ ఉగాది పురస్కారాలను అందించనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సంస్థ అధ్యక్షుడు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉగాది రోజున చెన్నయ్‌లో పురస్కారాల్ని అందజేయనున్నాం. ఈ సందర్భంగా ఎంపిక చేసిన 20 మంది అవార్డు గ్రహీతలకు వెండి కిరీట ధారణ చేయాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి ఘంటా శ్రీనివాసరావు, మండలి బుద్ధప్రసాద్, వరప్రసాద్ రెడ్డి, ఎ.ఎమ్.రత్నం, రామ్మోహన్‌రావు లాంటి ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నిర్మాత కిరణ్‌రెడ్డిలు పాల్గొన్నారు.



బేతి రెడ్డి శ్రీని వాస్, ఫణిమాదవ్, శ్రీనివాస్, కిరణ్‌రెడ్డి తదితరులు

అగ్రిప్లస్



బూజు తెగుళ్లకు నివారణ

ఆహార రంగం సంతృప్తికరమైన సుస్థిర దిగుబడులను సాధించడంలో ఎదుర్కొనే సమస్యల్లో ముఖ్యమైనది బూజు తెగుళ్లు. ఇవి సుమారుగా 10-20 శాతం దిగుబడులను తగ్గిస్తున్నాయి. అందుకే సరికొత్తగా ట్రైకోడెర్మా విరిడీ ద్రావణం తయారీపద్ధతిని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. బూజు తెగుళ్లను తగ్గించడంలో ట్రైకోడెర్మా అనే బూజు ప్రధానపాత్ర పోషిస్తుంది. హానికరమైన వేరు ఎండు, వేరుకుళ్ళు, తెగుళ్ళను కలిగించే శిలీంధ్రాలను దాని హైఫేతో చుట్టుముట్టి, వాటి కణాలను నిర్జీవం చేయడం ద్వారా యాంటిబయాటిక్స్ ఉత్పత్తిచేసి, బూజు తెగుళ్లను నాశనం చేస్తుంది. దీనితో తయారుచేసే ద్రావణాన్ని సేంద్రియ పంటలకు వాడి అధిక, నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వాటి వివరాలు...

ట్రైకోడెర్మా విజయవంతంగా పనిచేయడానికి చాలా బాగా పనిచేసే రకాన్ని ఎంపిక చేసుకొని ఉత్పత్తి చేయాలి. ఈ రకం వేగంగా పెరిగి, ఎక్కువ రోజులు భూమిలో నివాసం ఉండి, పెరుగుతూ, బాగా భూమి పొరల్లోకి చొచ్చుకుపోవాలి. చాలా రకాల వ్యాధికారక (ఫంగల్) బూజు తెగుళ్ళను ఎదుర్కోవాలి. ముఖ్యంగా పిథియం, పైటోఫైరా రైజోక్టోనియా, ఫ్యూజేరియం, స్క్లీరోషియం రకాలు వీటిలో చెప్పుకోదగినవి. వివిధ వాతావరణ పరిస్థితులలో ఈ బూజు రకం ఎక్కువగా, త్వరగా పెరుగుతూ, ఎక్కువకాలం జీవించి, తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయదగినదిగా ఉండాలి.

ట్రైకోడెర్మా వాడే విధానము : బయో ఏజెంట్ చలనస్థితిలో ఉండాలి. సరైన సమయంలో అవసరమైన చోట వేయాలి. ఒకసారి వ్యాధికారక జీవులు వేర్లలో ప్రవేశించిన తర్వాత వేస్తే ప్రయోజనముండదు. ఎందుకంటే అవి మొక్కల కణాలలో ప్రవేశించలేవు. కనుక వ్యాధి రాకముందే నిరోధకంగా వాడాలి. భూమిలో వేయటం, విత్తనశుద్ధి చేయటం, చేలల్లో వేయడం, మొక్కల వేళ్ళను ముంచడం, ద్రవాన్ని తొలచిపోయడం చేయాలి.

ట్రైకోడెర్మా ఉపయోగాలు : ఆహార పరిశ్రమలో కణజాలం తయారయ్యే వివిధ రకాల ఎంజైములను ఉత్పత్తి చేస్తారు. ఈ ఎంజైములు క్లిష్టమైన పాలిసాక్రైడ్స్ సెల్యులోజులను జీర్ణమయ్యేటట్లు చేస్తాయి. ముఖ్యంగా కోళ్ళపరిశ్రమలో హెమి సెల్యులోజును జీర్ణించుకునే శక్తిని కలిగిస్తాయి. ముఖ్యంగా ఇది మొక్కల పెరుగుదలకు తోడ్పడుతూ వేర్లు బాగా పెరిగేటట్లు చేయడం ద్వారా మొక్కలు బెట్ట పరిస్థితులను ఎక్కువగా తట్టుకుంటాయి. మొక్కలు తెగుళ్ళను తట్టుకొనే జన్యుమార్పిడికి అవసరమైన సూక్ష్మజీవులుగా ఉపయోగపడతాయి. ప్రస్తుత పరిస్థితులలో ఎక్కువగా ఈ జీన్స్ వ్యాపారపరంగా లేవు. అయితే కొన్ని మాత్రమే ఉన్నాయి. అనేక సంస్థలు వ్యాపార, న్యాయపరమైన నాణ్యత ప్రమాణాల విషయాలలో జాగ్రత్తలు తీసుకుంటే.. వీటి ఉత్పత్తులు పెరిగి, వివిధ పైర్లతో రైతులకు అందుబాటులోకి వస్తాయి.

మొక్కల వ్యాధులను జీవన ప్రక్రియలతో నివారణ : ట్రైకోడెర్మా అనేక వేర్లకు, దుంపలకు సంబంధించిన వివిధ వ్యాధికారక తెగుళ్లకు నిరోధకంగా పనిచేస్తాయి. తెగుళ్ల మందులు కలయికలోనూ స్వయంగా పనిచేస్తాయి.

ట్రైకోడెర్మా అభివృద్ధి చేయడం

ట్రైకోడెర్మా పెంపొందించడానికి 98 కిలోల బాగా కుళ్ళిన పేడ ఎరువును నాలుగు సమభాగాలుగా చేయాలి. దానిలో ప్రతిభాగానికి 2.5 కిలోలు వేపపిండిని కలపాలి. ఏదైనా నీడలో, కొట్టములో ఒక భాగాన్ని వేసి, దానిపై అరకిలో ట్రైకోడెర్మా పొడిని చల్లి.. నీటితో తడపాలి. ఆ విధంగా మిగతా మూడు భాగాలుగా ఎరువు, వేపపిండి, ట్రైకోడెర్మా విరిడీని ఒక దానిపై వేసి బాగా కలియనెత్తాలి. ఆ తర్వాత నీటిని చల్లి, గోనెసంచితో కప్పాలి. ప్రతిరోజూ నీళ్ళు చల్లుతుండాలి. 18 –20 రోజులలో మొత్తం ఎరువుపై తెల్లని బూజు తయారవుతుంది. దానిని మొక్కల మొదళ్ళలో, సాళ్ళలో వేయడం వల్ల తెగుళ్ళను తగ్గించుకోవచ్చు.

ట్రైకోడెర్మా విరిడీ ద్రావణం

మట్టిలో పెరిగే శిలీంధ్రం (ఫంగస్) ట్రైకోడెర్మా విరిడీ. రసాయన రహిత ఎరువుగా,



పురుగుమందుగా, వ్యర్థాలను వేగంగా కుళ్లబెట్టే తోడు (కల్చర్)గా పనిచేస్తుంది. విత్తనశుద్ధికి, పంటల పోషణకు, తెగుళ్ల, చీడపీడల నివారణకు, కంపోస్టు తయారీకి వాడుకోవచ్చు. ప్రత్యేక పద్ధతిలో తయారుచేసి, ద్రవరూపంలో వాడితే అద్భుత ఫలితాలు వస్తున్నాయి. ట్రైకోడెర్మా విరిడీ ద్రావణాన్ని రైతులే సులభంగా తయారుచేసుకునే పద్ధతిని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీన్ని 100 ఎం.ఎల్. సీసాల్లో నింపి, రైతులకు రూ.20లకే అందించనున్నారు. ఈ ఒక్క సీసా రూ.40 వేల విలువైన (200 కిలోల) ట్రైకోడెర్మా విరిడీ పొడితో సమానంగా పనిచేస్తుంది.


ప్రతిసారీ కొత్త సీసాను కొనవలసిన అవసరం లేకుండా ట్రైకోడెర్మా విరిడీ ద్రావణాన్ని కలిపిన తర్వాత, అందులో నుంచి రెండు లీటర్లను తీసి పక్కన పెట్టుకోవాలి. మళ్లీ ద్రావణం తయారు చేసుకునేటప్పుడు రెండు కిలోల బెల్లంతోపాటు 200 లీటర్ల నీటిలో కలిపితే రెండు రోజుల్లో మళ్లీ సిద్ధమవుతుంది. ఇది సుమారు మూడు ఎకరాలకు సరిపోతుంది. బెల్లం రంగులో ఉండే నీరు రెండు రోజులకు తెల్లగా మారుతుంది. ఈ ద్రావణం రెండేళ్లు నిల్వ ఉంటుంది. శిలీంధ్రాల సంఖ్య ఎక్కువే. వెంటనే ప్రభావం చూపుతుంది. తయారుచేసుకున్న ఐదు లీటర్ల ద్రావణాన్ని ఒక క్యాన్‌లో తీసి, మూత పెట్టుకోవాలి. 200 లీటర్ల నీటిలో రెండు కిలోల బెల్లంతో పాటు ఈ ఐదు లీటర్ల ద్రావణం కలపాలి. రెండు రోజులాగి, మళ్లీ వాడుకోవచ్చు.

వాడవలసిన విధానము

ట్రైకోడెర్మా విరిడీ ద్రావణాన్ని ఏ పంట లేదా తోటపైనైనా 15 రోజులకోసారి పిచికారీ చేయాలి. ద్రావణాన్ని నీటిని 1 : 1 నిష్పత్తిలో కలిపి, ఎకరా పైరుపై పిచికారీ చేయాలి. పంటకు నెలకోసారి కాలువ నీటిలో కలిపి పారగట్టాలి. లేదా డ్రిప్ / స్ప్రింక్లర్ ద్వారా ఇవ్వవచ్చు. భాస్వరం వంటి పోషకాలతో పాటు మొక్కలకు నీటి లభ్యత పెరుగుతుంది. ఎలాంటి తెగుళ్లనయినా అరికడుతుంది. అన్ని రకాల పంటలను ఆశించే పురుగులను నివారించవచ్చు. సూక్ష్మరంధ్రాల ద్వారా పురుగుల దేహంలోకి చేరి, వాటిని చంపుతుంది.

ఈ ద్రావణంతో విత్తనశుద్ధి: ఈ ద్రావణంతో విత్తనశుద్ధి చేసుకోవచ్చు. విత్తుకునే అరగంట ముందు విత్తనాలను ట్రైకోడెర్మా విరిడీ ద్రావణంలో ముంచి తీయాలి. నీడలో ఆరబెట్టుకుని విత్తుకోవాలి. ఈ ద్రావణాన్ని పిచికారీ చేస్తే పంట కోత తర్వాత మిగిలే మోళ్లు, గడ్డీ కుళ్లి, సేంద్రియ ఎరువుగా మారుతుంది.

ద్రావణంతో కంపోస్టు తయారీ:



చెట్టు నీడలో ప్లాస్టిక్ షీట్‌ను పరచి, దానిపై పంట వ్యర్థాలను కొద్ది పొరలా వేయాలి. పది లీటర్ల ట్రైకోడెర్మా విరిడీ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ఇలా నాలుగు నుంచి ఏడు పొరల వరకు వేసుకుంటూ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. వారానికి ఓసారి కంపోస్టును తిరగెయ్యాలి. 60 శాతం తేమ ఉండాలి. 40 రోజులకు కంపోస్టు సిద్ధమవుతుంది.

నేలలో పెరిగి వ్యాధికారక బూజు తెగుళ్ళను నివారించే ట్రైకోడెర్మా

తెగులు	సూక్ష్మవ్యాధి కారకాలు	పంటలు	వాడే విధానం
కాండం తెగుళ్ళు	స్లిరోశియం పోపస్లి	వేరుశనగ, టమాటా	విత్తనశుద్ధి సాళ్ళలో వేయడం
విత్తన కుళ్లు, వడలు తెగుళ్లు	ఫిథియం	పొగాకు,కూరగాయలు	విత్తనశుద్ధి మట్టితో కలపడం
కుళ్ళు తెగుళ్లు	ఫ్యుజేరియం	శెనగ, కంది, ప్రత్తి,టమాటా	విత్తన శుద్ధి మట్టితో కలపడం
వేరు కుళ్లు	రైజోక్టోనియా	శెనగ, ప్రత్తి, టమాటా	విత్తనశుద్ధి నేలలో వేయడం
ఎర్ర కుళ్లు	కొల్లిటో ట్రైకం	చెరకు	చెరకుగడ ముక్కలు ముంచడం



డా.యన్.కృష్ణ ప్రియ, సైంటిస్ట్,
డాక్టర్.యస్.యం.మునీంద్ర నాయుడు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్,
కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు.

పొద్దుతిరుగుడులో జాగ్రత్తలు

ప్రొద్దుతిరుగుడు పంటలో ప్రస్తుతం తీసుకోవలసిన చర్యలు, చీడపీడల నివారణల గురించి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. కె. రాజారెడ్డి ఇస్తున్న సూచనలు

వేసవి పంటగా సాగు చేస్తున్న ప్రొద్దుతిరుగుడు పంట ప్రస్తుతం 20–25 రోజుల దశలో ఉంటుంది.

✧ విత్తిన 25–30 రోజుల తరువాత గొర్రుతో అంతరకృషి చేసి కలుపును నివారించాలి.

✧ విత్తిన 30 రోజుల తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాను పైపాటుగా వేయాలి. అదే విధంగా 50 రోజుల తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాను పైపాటుగా వేయాలి.



✧ మొగ్గ తొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలను కీలక దశలుగా పరిగణించి పంటను బెట్టకు గురి కాకుండా చూసుకోవాలి.

✧ సాలు మార్చి సాలుకు నీరు పెట్టినట్లయితే నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.


✧ పైరు బెట్టకు గురైనపుడు తామర పురుగుల ఉధృతి ఉన్నట్లయితే మోనోక్రొటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 4 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి రెండు లేక మూడు సార్లు పిచికారీ చేయాలి.

✧ తెల్లదోమ నివారణకు పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 20 పెట్టుకోవాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే ట్రైజోఫాస్ 2 మి.లీ./ ఫ్లోనికామిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

✧ పచ్చరబ్బరు పురుగు ఆశించినట్లయితే థయోడికార్బ్ 1.5 గ్రా॥ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

✧ బూజు తెగులు సోకినట్లయితే ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

మరిన్ని వివరాలకు మీ జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లేదా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్‌ను సంప్రదించగలరు. రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత నంబరుకు కూడా కాల్ చేయవచ్చు-1800 425 0430



డా. కె. రాజారెడ్డి,
విస్తరణ సంచాలకులు,
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,
లాం, గుంటూరు - 522 034.

మనవి

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. దక్షిణాది ధాన్యాగారంగానూ ప్రసిద్ధి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే జీవగర్ర, అటువంటి కీలకమైన ఈ రంగానికి సంబంధించిన సమాచారం, శాస్త్రవేత్తల, నిపుణుల విశ్లేషణలు, ఇంటర్వ్యూలు, గణాంకాలతో 'అగ్రిప్లస్' ప్రతి శుక్రవారం మీ ముందుకొస్తోంది. దీనిపై మీ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తెలియజేయగలరు. దీనిని మరింతగా పరిపుష్టం గావించేందుకు శాస్త్రవేత్తలు, నిపుణులు, అనుభవజ్ఞులు తమ వంతు తోడ్పాటును అందించాలని మనవి.

మా చిరునామా :

'అగ్రిప్లస్', ప్రజాశక్తి దినపత్రిక, ఆకులవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2
ఇ-మెయిల్ : editorprajasakthi@gmail.com

చిన్నారి



తమాషా ప్రశ్న


ఫిలమెంట్‌ను కనుగొనడం,
ఎంతెంతో శ్రమ ఫలితం,
దీన్నుంచే విద్యుత్ కాంతిపుంజం,
థామస్ అల్వా ఎడిసన్ పుణ్యం?

జవాబు : విద్యుత్‌బల్బు

జోక్:

తండ్రి : ఒరేయ్ బంటీ! మీ మామయ్య వచ్చాడు. వెళ్లి నీ జ్ఞాపకశక్తికి మెచ్చి, ఇచ్చిన బహుమతి తీసుకురా.. చూపిద్దాం.

బంటి : ఎక్కడ పెట్టానో మర్చిపోయాను నాన్నా..!



చుక్కలు కలపండి!

పిల్లలూ..! పక్కనున్న బొమ్మలోని చుక్కలను కలిపి, రంగులు వేయండి!

నల్లబంతులతో.. నీటి నిల్వలు



జలాశయాలలో నీరు కలుషితం అయ్యాయని పెద్దవాళ్ళు అనుకోవడం మీరు చాలాసార్లు వినే ఉంటారు కదా! మరి అలాకాకుండా ఉండాలంటే నల్లబంతులను నీటిలోకి వదిలితే చాలట! అవి నీళ్లలోని బ్యాక్టీరియా, దుమ్ము, ధూళీ ఎక్కువ కాకుండా చూస్తాయట. అంతేకాదు సూర్యకిరణాల వేడివల్ల నీరంతా ఆవిరైపోతుంది. అలాకాకుండా ఇవి అడ్డుకుంటాయి. ఒకసారి అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో నీటి కరువు రావడంతో ప్రభుత్వం నీటిని కాపాడుకోవడానికి లాస్‌ఏంజిల్స్ నగరంలోని జలాశయంలో మొట్టమొదట ఈ ప్రయోగం చేసింది. ఈ నల్లబంతుల్ని 'షేడ్ బాల్స్' అంటారు. లాస్‌ఏంజిల్స్ జలాశయంలోకి దాదాపు 10కోట్ల నల్లబంతుల్ని వదిలారు. నల్లబంతులు నీటిపై తేలియాడుతూ ఉండటం వల్ల, నీరు ఆవిరి కాదు. జలాశయంలో నల్ల బంతుల్ని వినియోగించడం వల్ల సంవత్సరానికి దాదాపు 30 కోట్ల గ్యాలన్ల నీరు పొదుపు అవుతుంది. ఈ నీటితో ఏడాదిపాటు సుమారు 8,100 మంది ప్రజల దాహార్తిని తీర్చవచ్చు. నీటిపై తేలియాడుతున్న ఈ నల్లబంతుల్ని చూసి జంతువులు, పక్షులు జలాశయం దగ్గరకు రావు. నల్లబంతులు చూడటానికి ఆపిల్ పండు పరిమాణంలో ఉంటాయి. ఇవి నల్లరంగులో ఉండటంతో అతి నీలలోహిత కిరణాల్ని నీటిపై పడకుండా అడ్డుకుంటాయి. నల్లబంతుల్ని పాలీ ఇథైలిన్‌తో తయారు చేస్తారు. ఒక్క నల్లబంతిని తయారుచేయడానికి దాదాపు రూ. 2200 లు ఖర్చవుతుంది. లాస్ ఏంజిల్ ప్రభుత్వం ఇలా తక్కువ ఖర్చుతో నీటిని శుద్ధి చేస్తుంది.





నేను గీసిన బొమ్మ





కన్నూరి వివేక్‌బాబు,
7వ తరగతి,
శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్, తిమ్మాపురం,
విశాఖ గ్రామీణ జిల్లా

పిల్లల్లారా.. రారండి!!

కథలు, కవితలు, మీరు గీసిన బొమ్మలు, చూసిన ప్రదేశాలు, కనిపెట్టిన సైన్సు సంగతుల గురించి రాసి మీపేరు, ఫొటోతో పంపవలసిన మా చిరునామా :

చిన్నారి, జీవన, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక,
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట,
విజయవాడ-2.
ఇ మెయిల్ - jeevanapageps@gmail.com

వన్డే సిరీస్ ఆసీస్ కైవసం



రెండో వన్డేలోనూ భారత్ ఓటమి

వదోదర: భారత్-ఆస్ట్రేలియా మహిళాజట్ల మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను ఆసీస్ జట్టు 2-0తో గెలుచుకుంది. గురువారం టాస్ గెలిచిన భారత మహిళాజట్టు ఫీలింగ్ ఎంచుకుంది. దీంతో తొలిగా బ్యాటింగ్ చేసిన కంగారుజట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు ఆసీస్ బౌలర్ల ధాటికి విలవిల్లాడింది. దీంతో 49.2 ఓవర్లలో 227 పరుగులకే కుప్పకూలింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత మహిళల జట్టు సిరీస్‌ను చేజార్చుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-ఆసీస్ మధ్య నామమాత్రమైన మూడో వన్డే ఆదివారం ఇదే మైదానంలో జరగనుంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌జట్టుకు ఓపెనర్లు శుభారంభాన్ని ఇచ్చారు. తొలి వన్డేలో సెంచరీతో రాణించిన ఓపెనర్ బోల్టన్(84) ఈ మ్యాచ్‌లోనూ అర్ధసెంచరీతో ఆకట్టుకుంది. పెర్రి(70 నాటౌట్), మూనీ(56) పరుగులతో భారీస్కోర్ సాధనకు తోడ్పడ్డారు. దీంతో ఆసీస్‌జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 287 పరుగుల భారీస్కోర్ సాధించింది. భారత బౌలర్ ఏక్తా బిస్త్‌కు 3, పూనమ్ యాదవ్‌కు 2 వికెట్లు దక్కాయి. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా మహిళాజట్టు తొలివికెట్‌కు 88 పరుగులు జోడించింది. ఆ తర్వాత క్రమంగా వికెట్లు కోల్పోయి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సివచ్చింది. భారతజట్టులో ఓపెనర్ స్మృతి మంధాన(67) తప్ప మిగతా వారెవ్వరూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఫిట్‌నెస్ సాధించి తిరిగి జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాట్స్‌వుమన్ మిథాలీ రాజ్(15) కూడా నిరాశ పరిచింది. దీంతో 49.2 ఓవర్లలో 227 పరుగులకే భారత్ కుప్పకూలింది. దీంతో 60 పరుగుల తేడాతో విజయం సాధించిన ఆసీస్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును బోల్టన్ అందుకుంది.



క్వార్టర్స్‌కు సింధూ

సంచలన విజయాలతో ప్రణయ్ రాయ్ కూడా...

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ

బర్మింగ్‌హామ్ : ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల విభాగంలో పివి సింధూ జోరు కొనసాగుతోంది. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో థాయ్‌లాండ్ షట్లర్‌పై గెలిచి ఆల్ ఇంగ్లండ్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. హోరా హోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో సింధూ 21-13, 13-21, 21-18 పాయింట్ల తేడాతో జింథాపోల్(థాయ్)పై గెలిచింది. తొలిసెట్‌ను గెలిచిన సింధూ... రెండో సెట్‌లో అదే స్కోర్‌తో ప్రత్యర్థికి సమర్పించుకొని 1-1తో ఇరువురు షట్లర్లు సమంగా నిలిచారు. నిర్ణయాత్మకమైన మూడో సెట్‌లో సైతం సింధూ 12-16 పాయిం ట్లతో ప్రత్యర్థి కంటే 4 పాయింట్లు వెనుకబడింది. ఆ దశలో విజృంభించి ఆడిన సింధూ 16-16 పాయింట్లతో స్కోర్‌ను సమం చేసింది. అనం తరం 17-17, 18-18తో ఇరువురు షట్లర్లు రాణించారు. చివర్లో సింధూ వరుసగా మూడు పాయింట్లు సాధించి మ్యాచ్ గెలవడమే కాకుండా టోర్నీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది.

గురువారం జరిగిన పురుషుల ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రణయ్ రాయ్ గెలుపొందాడు. ఇండోనేషియాకు చెందిన టామీ సుజి యార్టోపై 21-10, 21-19 పాయింట్ల సునా యాస విజయంతో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో ప్రణయ్ 7వ సీడ్ తైవాన్‌కు చెందిన చెన్‌ఛోపై 9-21, 21-18, 21-18తో సంచలన విజయం సాధించి ప్రీ క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాడు.

భారీస్కోర్ దిశగా విదర్భ

- జాఫర్ 285 నాటౌట్
- ఇరానీ ట్రోఫీ

నాగ్‌పూర్ : ఇరానీ కప్‌లో భాగంగా రెస్ట్ ఆఫ్ ఇండియా-విదర్భ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో విదర్భజట్టు భారీస్కోర్ దిశగా పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 289 పరుగులు గురువారం బ్యాటింగ్‌కు దిగిన విదర్భజట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 598 పరుగుల భారీస్కోర్ సాధించింది. ఆ జట్టు సీనియర్ బ్యాట్స్‌మన్ వసీం జాఫర్ అజేయంగా 285 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్నాడు. తద్వారా 40 ఏళ్ల వయసులో 250కి పైగా పరుగులు సాధించిన తొలి ఆసియా క్రికెటర్‌గా జాఫర్ రికార్డ్ సాధించాడు. సతీష్ 120 పరుగులు చేసి కౌర్ బౌలింగ్‌లో భరత్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు.

విండీస్‌కు షాక్

ప్రపంచకప్ అర్హతటోర్నీలో ఆఫ్ఘన్ చేతిలో పరాభవం

హరారే : ప్రపంచకప్ అర్హతటోర్నీ క్వార్టర్‌ఫైనల్ తొలి లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు సంచలనం సృష్టించింది. గురువారం పటిష్ట వెస్టిండీస్‌పై 3 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేసింది. ముజీబ్ రెహమాన్ 3, మహ్మద్ నబి 2 వికెట్లు పడగొట్టి వెస్టిండీస్ పతనాన్ని శాసించారు. అనంతరం ఆ లక్ష్యాని ఆఫ్ఘన్ జట్టు 47.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి సాధించింది. రహ్మత్ షా 68 పరుగులు చేయగా... హోల్డర్‌కు 3, కీమో పాల్‌కు 2 వికెట్లు లభించాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ముజీబ్-ఉల్-రెహమాన్‌కు లభించింది. క్వార్టర్‌ఫైనల్ తొలి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ఐసీసీ ప్రపంచకప్ టోర్నీ రేస్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిలిచినట్లైంది.

తప్పుచేస్తే ఉరి తీయండి : షమి



కోల్‌కతా: భారత్ క్రికెట్ నియంత్రణమండలి (బీసీసీఐ) అవినీతి నిరోధక విభాగం చేపట్టిన విచారణలో 'తప్పు నాది అని తేలితే ఉరి తీయండి' అంటూ టీమిండియా పేస్ బౌలర్ మహ్మద్ షమి అన్నాడు. ఒక మ్యాచ్‌ను ఫిక్స్ చేసేందుకు తాను పాకిస్థాన్ అమ్మాయినుండి డబ్బు తీసుకున్నట్లు తన భార్య హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన షమి పైవిధంగా స్పందించాడు. బీసీసీఐ చేపట్టిన విచారణలో నాది తప్పు అని తేలితే నన్ను ఉరితీయండి అంటూ షమి వాపోయాడు. అంతేగాక తన భార్యకు ఇంతకుముందే వివాహమైన విషయం తనకు తెలియదని... ఆ విషయాన్ని దాచిపెట్టి తనను మోసంచేసి పెళ్ళి చేసుకుందన్నాడు.

18 ఏళ్లకే పరిణతి..

- నిదహాస్ టోర్నీలో రాణిస్తున్న యువ కెరటం
- టీ20ల్లో వాషింగ్టన్ సుందర్ అసమాన ప్రతిభ

(ప్రజాశక్తి స్పోర్ట్స్ డెస్క్)

వాషింగ్టన్ సుందర్... ఈ పేరు పెద్దగా ఎవరికీ తెలియక పోవచ్చు. ఈ 18 ఏళ్ల కుర్రాడు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు ఆడింది కూడా ఆరు మాత్రమే. శ్రీలంకలో జరిగే టీ20 నిదహాస్ ట్రై సిరీస్‌లో అనూహ్యంగా చోటు లభించింది. అయితే ఈ టోర్నీలో అంచనాలకు మించి బౌలింగ్‌తో క్రికెట్ విమర్శకులను సైతం ఆకట్టుకుంటున్నాడు.

కేవలం 18 ఏళ్ళకే అంతర్జాతీయ క్రికెట్‌లో చోటు లభించిన 7వ భారతీయ క్రికెటర్ సుందర్. కుడిచేతివాటం ఆఫ్ స్పిన్నర్ మాత్రమే కాక ఆల్‌రౌండర్‌గా రాణించే సుందర్ ఈ టోర్నీలో అద్భుతమైన బౌలింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు 4 మ్యాచుల్లో బౌలింగ్ చేసి 7 వికెట్లు సాధించడమే కాకుండా... పొదుపుగా బౌలింగ్ చేస్తున్నాడు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ రాణిస్తే భారత్‌జట్టులో సుస్థిర స్థానంతో పాటు మన జట్టుకు లభించిన మరో యువ ఆఫ్‌స్పిన్నర్‌గా రాణించే అవకాశముంది.

వన్డేలు వేరు... టీ20లు వేరు... ఎంతటి హేమా హేమీ బౌలర్లనైనా చీల్చి చెండాడే సత్తా టీ20 క్రీడాకారులది. ఒక మ్యాచ్‌లో కాకపోయినా మరో మ్యాచ్‌లో అయినా ధారాళంగా పరుగులు సమర్పించుకోవాల్సిందే. అటువంటిది నాలుగు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసిన సుందర్ ఒక్క మ్యాచ్‌లోనూ అధికంగా పరుగులు ఇచ్చిన సందర్భం లేదు. ఇదే ప్రదర్శన ఫైనల్లోనూ చూపిస్తే భారతజట్టు టైటిల్ సాధించడం నల్లేరుమీద నడకే అవుతుంది.

నేడు లంకతో బంగ్లా అమీతుమీ...

శ్రీలంకతో శుక్రవారం జరిగే చివరి లీగ్‌మ్యాచ్‌లో బంగ్లా దేశ్ తలపడనుంది. ఇరుజట్లు ఒక్కో విజయాలతో రెండేసి పాయింట్లు సాధించాయి. అయితే నిర్ణయాత్మకమైన చివరిమ్యాచ్ నేడు ఇరుజట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలుపొందిన జట్టు ఆదివారం టైటిల్‌కై భారత్‌తో తలపడనుంది.

బంగ్లాజట్టులో షకిబుల్‌కు స్థానం

ఈ మ్యాచ్‌తో బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకిబుల్ హసన్ అందుబాటులోకి రానున్నాడు. ఇటీవల ఢాకాలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో గాయపడిన షకిబుల్.. గాయం ఇంకా పూర్తిగా నయం కాకపోవడంతో బంగ్లా తలపడిన తొలి మూడు మ్యాచ్‌లలో ఆడలేదు.

కాగా ముక్కోణపు సిరీస్‌లో లంకేయులతో అమీతుమీ తేల్చుకో వాల్సిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో షకిబుల్‌ను తుది జట్టులో చేర్చుతూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది.



వాషింగ్టన్ సుందర్
పుట్టిన తేదీ : అక్టోబర్ 5, 1999
జన్మస్థలం : చెన్నై
తొలి టీ20 : డిసెంబర్-24, 2017 శ్రీలంకపై

టీ20 ట్రై సిరీస్‌లో ప్రదర్శన...

మార్చి 6 : శ్రీలంకపై 4-0-28-2
మార్చి 8 : బంగ్లాదేశ్‌పై 4-0-23-0
మార్చి 12 : శ్రీలంకపై 4-0-21-2
మార్చి 14 : బంగ్లాదేశ్‌పై4-0-22-3

కదం తొక్కిన పంచాయతీ కార్మికులు

'చలో అసెంబ్లీ'తో దిగొచ్చిన అధికారులు

ప్రజాశక్తి - గాంధీనగర్ (విజయవాడ)

సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం కదంతొక్కారు. చలో అసెంబ్లీ కార్యక్రమంతో యాజమాన్యం దిగొచ్చింది. 13 జిల్లాల నుంచి వచ్చిన కార్మికులు రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ నుంచి ధర్నా చౌక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మికులనుద్దేశించి ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకూ పోరాటం చేస్తూనే ఉండాలని కార్మికులను కోరారు.శాసన మండలిలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డి.వెంకటరామయ్య, కె.ఉమామహేశ్వరరావులతో పంచాయతీ రాజ్ శాఖ అదనపు కమిషనర్ రంగా, ఆఫీసు సూపరింటెండెంటు బుచ్చిరాజు స్థానిక ధర్నా చౌక్ వద్దకు చేరుకుని చర్చలు జరిపారు. తొమ్మిది డిమాండ్లకు గానూ నాలుగు డిమాండ్లు పరిష్కరించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ రంగా మాట్లాడుతూ గ్రామ కార్యదర్శుల పోస్టుల భర్తీలో 30 శాతం పోస్తుల భర్తీకి అవకాశం కల్పించేందుకు, కార్మికులందరికీ యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు, బకాయి పడ్డ వేతనాలు చెల్లించేందుకు, దహన సంస్కారానికి రూ.5 వేల నుంచి రూ.20 వేలకు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిగిలిన డిమాండ్లు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

రైల్వే స్టేషన్లో పంచాయతీ కార్మికుల నిర్బంధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు చలో విజయ వాడ వెళ్తున్న కాతేరు, ధవళేశ్వరం, లాలాచెరువు పంచాయతీలకు చెందిన సుమారు 50 మంది కార్మికులను త్రీటౌన్ పోలీసులు గోదావరి రైల్వేస్టేషన్లో గురువారం నిర్బంధించారు. ఉదయం ఆరు గంటలకు నిర్బంధించిన పోలీసులు మధ్యాహ్నం రెండు గంటల వరకూ వారి సమాచారం తెలీకుండా ఉంచారు. కార్మికుల వద్ద సెల్ ఫోన్లు తీసుకుని స్టేషన్ లోపల పెట్టారని పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, సారంగ, ధర్మ, రామారావు, రాంబాబు, వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్బంధాలతో తమ పోరాటాలు ఆగవని హెచ్చరించారు.

ఏప్రిల్ 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

జిల్లాల్లో ఫైర్ టాస్క్ ఫోర్స్

ఫైర్ ఎడిజి సత్యనారాయణ వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వచ్చే నెల 14 నుంచి 20 వరకు అగ్నిఆకప వారోత్సవాలు నిర్వహిస్తామని అగ్ని మాపక శాఖ అదనపు డిజి సత్యనారాయణ తెలిపారు. గురువారం విజయవాడ అగ్ని మాపక రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. గడ్డివాములు, గుడిసెలు, అడవులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువగా ప్రచారం చేస్తామన్నారు. ఈ నెలలో 18 ఫైర్ వాటర్ టెండర్స్, 2 వాటర్ బ్రౌజర్‌లను కొనుగోలు చేశామన్నారు. రసాయన పరిశ్రమలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అక్కడ కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు అగ్ని ప్రమాదాలు జరిగిన వాటిలో 98 శాతం భవనాలకు ఫైర్ ఎన్‌ఓసిలు లేవని తెలిపారు. తాడేపల్లితోపాటు సింహాచలం, తిరుపతి అడవుల్లో మంటలు చెలరేగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రెక్కింగ్‌కు వెళ్లే వారు సిగరెట్, అగ్గిపెట్టెలు వంటి ఫైర్ వస్తువులను తీసుకెళ్లరాదని సూచించారు. విజయవాడలో భారీ భవంతుల కోసం హైడ్రాలిక్ ప్లాట్‌ఫామ్స్ తీసుకువస్తామన్నారు. ప్రతి జిల్లాలో ఫైర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామని, ఒక్కో టాస్క్‌ఫోర్స్‌లో 14 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. ఆ సిబ్బందికి పోస్టల్ ఎరుపు రంగులో యూనిఫామ్, ఫైర్ రిటార్డెంట్ దుస్తుల్ని అందజేస్తామన్నారు. దేశంలోనే ప్రథమంగా మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా సివిల్ డిఫెన్స్ వాలంటీర్ల నియమాకాన్ని చేపడుతున్నామని తెలిపారు.

దీక్షా పరునికి జగన్ పరామర్శ

రెండున్నర గంటల్లోనే పాదయాత్ర ముగించి హైదరాబాద్‌కు పయనం

ప్రజాశక్తి - పొన్నూరు (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లాలో వైఎస్‌ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్ నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం రెండున్నర గంటల్లోనే ముగిసింది. శుక్రవారం హైదరాబాద్ కోర్టుకు హాజరవ్వాల్సిన నేపథ్యంలో పాదయాత్ర హడావుడిగా సాగింది. పొన్నూరు శివార్లలో బసచేసిన జగన్ ముందుగా ప్రకటించిన విధంగానే ఉదయం 7.30 గంటలకు పాదయాత్ర మొదలుపెట్టారు. కసుకర్రుకు చేరుకుని ప్రత్యేక హోదా కోసం నిరవధిక దీక్ష చేస్తున్న పూల సుబ్రహ్మణ్యాన్ని పరామర్శించారు. వల్లభరావుపాలెం దాటాక పొలాల్లో పనిచేస్తున్న రైతు కూలీలతో ఆయన మాట్లాడారు. 9.30 గంటల వరకు ఆరు కిలో మీటర్ల పాదయాత్రచేసి పెదపాలెం శివార్లలో ఏర్పాటు చేసిన శిబిరానికి చేరుకున్నారు. దాదాపు ఉదయం పది గంటల సమయంలో పొన్నూరు మీదుగా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ యాత్ర మళ్లీ శనివారం ఉదయం 8 గంటకు ప్రారంభం కానుంది. ఆదివారం ఉగాదిని మండల కేంద్రమైన కాకుమానులో నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



ప్రత్యేక హోదా కోసం నిరవధిక దీక్ష చేస్తున్న పూల సుబ్రహ్మణ్యాన్ని పరామర్శిస్తున్న జగన్

వ్యవసాయ కళాశాలల్లో సౌర విద్యుత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ కళాశాలలు, పరిశోధనా కేంద్రాల్లో సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు హైదరాబాద్ తింక్ ఎనర్జీ సంస్థతో అవగాహన ఒప్పందాన్ని (ఎంఎయు) గురువారం కుదుర్చుకున్నట్లు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వల్లభనేని దామోదర నాయుడు తెలిపారు. ముందుగా గుంటూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బాపట్ల, తిరుపతి, మహానంది వ్యవసాయ కళాశాలల్లో, బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో సోలార్ ప్రాజెక్టులకు తొలి విడతగా ఏర్పాటు చేసేందుకు ఒప్పందాన్ని చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఒప్పందంలో భాగంగా సోలార్ ఎనర్జీ ప్యానళ్లు, గ్రిడ్లు ఆ కంపెనీ వారే ఉచితంగా ఏర్పాటు చేస్తారని, యూనిట్ విద్యుత్తుకు రూ. 3.93 పైసలు వసూలు చేస్తారని తెలిపారు. రిజిస్ట్రార్ టి.వి. సత్యనారాయణ, తింక్ ఎనర్జీ సంస్థ డిప్యూటీ మేనేజర్ (బిజినెస్) సత్యనారాయణ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు.

తెలంగాణ బడ్జెట్ లక్షా 74 వేల కోట్లు

అప్పుల ఊబిలోకి రాష్ట్రం : సిపిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదో భారీ బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 2018-19 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను రూపొందించింది. కొత్తగా అమలు చేసే పంట పెట్టుబడి, రైతు బీమాకు ఈ బడ్జెట్లో ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించారు. మొత్తంగా వ్యవసాయానికి, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చిన సర్కారు, సంక్షేమ రంగానికి గతేడాది మాదిరిగానే నిధులు కేటాయించింది. గత నాలుగేళ్ల మాదిరిగానే ఈసారి కూడా బడ్జెట్‌ను పెంచి రూ.1.74,453.84 కోట్లతో ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. పేద, బలహీన వర్గాల అభివ ద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తమది ఎన్నికల బడ్జెట్ కాదని.. ప్రజల బడ్జెట్ అని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యయం రూ. 1.25.454 లక్షల కోట్లుగా పేర్కొన్నారు. క్యాపిటల్ వ్యయం రూ.33.369 కోట్లు, రాష్ట్ర ఆదాయం రూ.73. 751 కోట్లు వస్తుందన్నారు. కేంద్రం నుంచి రూ.29. 41 వేల కోట్లు వస్తుందని పేర్కొన్నారు. రెవిన్యూ మిగులు రూ.5,520కోట్లు ఉంటుందన్నారు. రాష్ట్ర జిడిపి ఏటేటా పెరుగుతోందని, ఈ ఏడాది వృద్ధి రేటు 10.4 గా ఉంటుందని, తయారీ రంగంలో 7.5 శాతం వృద్ధి ఉంటుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యమిస్తున్నామని, కాళేశ్వరం ప్రాజెక్టును తొందరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. జిఎస్‌టి కారణంగా గతేడాదికంటే ఆదాయం తగ్గిందని ఆయన తెలిపారు.

అప్పుల ఊబిలోకి రాష్ట్రం; సిపిఎం

తెలంగాణ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతోందని సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కేటాయింపులు చేస్తున్నా.. ఖర్చు చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం తన లక్ష్యాలను పెద్దగా చెప్పుకుంటోందని, కానీ ఆచరణలో ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని వర్గాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.

అతిసార లక్షణాలతో మరో ముగ్గురు మృతి

- వైద్యుల తప్పిదమే కారణమని బాధితుల ఆందోళన
- ముఖ్యమంత్రి సీరియస్, ఆస్పత్రికి వెళ్లాలని మంత్రులకు ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

అతిసారతో మరో ముగ్గురు గురువారం వారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందారు. గతంలో అతిసార వ్యాధి తీవ్రంగా ఉందని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి నగరంలోని రమేష్ ఆస్పత్రికి దాదాపు 10 మందిని తరలించారు. అయితే ఆకస్మికంగా రమేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగుర్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు కొద్దిసేపటికే మృతి చెందారు. పొత్తూరివారి తోట 5వ లైనుకు చెందిన సింగంపల్లి నూకరాజు (63) బుధవారం రాత్రి 11.30 గంటలకు మృతి చెందడం తో ఇందుకు వైద్యుల తప్పిదమే కారణమని పేర్కొం టూ మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. నూక రాజు ఈ నెల 8న అతిసార లక్షణాలతో జీజీహెచ్‌కు వచ్చాడు. అదే రోజు రమేష్ ఆసుపత్రికి పంపారు. అప్పటికే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న నూకరాజును బుధవారం సాయంత్రం జిజిహెచ్‌కు తీసుకొచ్చారు. వెంటనే చికిత్స అందించకుండా తాత్సరం చేయటంతో రెండు గంటల్లోనే మృతిచెందాడని బంధువులు ఆందోళనకు దిగారు. ఇదే విధంగా కొత్తపేటకు చెందిన తమ్మన గంగాభవాని (65) కూడా 9న అతిసార లక్షణాలతో జీజీహెచ్‌లో చేరింది. అదే రోజు రమేష్ ఆసుపత్రికి తరలించారు. తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి రాగానే మరణించింది. ఈమెకు అతిసార లక్షణాలే కాకుండా చిన్నమెదడులో రక్తనాళాలు గడ్డకట్టు కుపోయాయి. అక్కడే బ్రెయిన్ డెత్ కావటంతో జీజీహెచ్‌కు తీసుకొచ్చిన కొద్ది సమయానికి పూర్తిస్థాయిలో మరణించిందని జీజీహెచ్ వైద్యులు ధ్రువీకరించారు. ఏటుకూరుకు చెందిన భవనం శంకరావు (65) గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ క్రమంలో అతిసార లక్షణాలతో మరణించిన వారి సంఖ్య 15కు చేరింది. జిజిహెచ్ సూపరింటెండెంట్ రాజు నాయుడు నిర్ణయం మేరకు వీరిని రమేష్ ఆస్పత్రి నుంచి తెచ్చామని కొందరు అధికారులు పేర్కొంటుం డగా వారే వచ్చారని సూపరింటెండెంట్ చెబుతు న్నారు. మరోవైపు దీనిపై సిఎం చంద్రబాబు సీరి యస్ అయ్యారు. మంత్రులు నారాయణ, పుల్లారావు, ఆనందబాబును గురువారం రాత్రి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరిస్థితి తెలుసుకోవాలని ఆదేశించారు. బాధితులను ప్రభుత్వం విప్ ఎంఎ షరీఫ్ పరామర్శించారు. మరో వైపు ప్రభుత్వ ఆస్పత్రికి అతిసార వ్యాధి గ్రస్తుల తాకిడి కొనసాగుతోంది.

పవన్ ఆరోపణలకు సిఎం సమాధానం చెప్పాలి

వైసిపి నేత అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనసేన అధినేత పవన్ ఇప్పటికైనా ప్రభుత్వ అవినీతిపై నోరు విప్పడం హర్షనీయమని వైసిపి అధికార ప్రతినిధి అంబటి రాంబాబు పేర్కొన్నారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2014 తరువాత తొలిసారి ఘాటుగా మాట్లాడారని తెలిపారు. వైసిపి అధినేత జగన్ తీసుకున్న ఎంపిల రాజీనామా నిర్ణయం వల్లే రాష్ట్రంలో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వెల్లడించారు. పవన్ మాట్లాడినవన్నీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి చెబుతూనే ఉందని గుర్తు చేశారు. అయినా ఈ విషయాలన్నీ రెండు రోజుల క్రితమే పవన్‌కు తెలిసాయా అంటూ ప్రశ్నించారు. ముందే తెలిసి కూడా మాట్లాడకుండా వ్యూహాత్మకంగా మాట్లాడితే మాత్రం అది రాష్ట్రానికి అన్యాయం చేసినట్లే అవుతుందని అంబటి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి ఉన్నాయని, ఇప్పుడు విడిపోయాయన్నారు. రాష్ట్రంలో నరకాసుర పాలన సాగుతుందన్న ఆయన దానిని అంతం చేయడానికి పవన్ కూడా నడుం కట్టాలన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అధికార పార్టీ కొనుగోలు చేస్తుంటే జనసేనాని ఎందుకు మాట్లాడదలేదని ప్రశ్నించారు. గత్యంతరం లేకే తాము అసెంబ్లీని బహిష్కరణ చేశామన్నారు. జగన్‌పై సిబిఐ కేసులు కేవలం కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలో భాగమేనని చెప్పారు. అవిశ్వాసం పెడితే కేంద్రంలోని ఇతర పార్టీల మద్దతు కూడగడతానని చెప్పిన పవన్ ఇప్పుడేం చేస్తాడోనన్నది ఆయన నైతికతకే వదిలేస్తు న్నామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి న్యాయం జరగడం కోసం వైసిపి ఎంపిల రాజీనామాలతో టిడిపి ఎంపిలూ కలిసి రావాలని అంబటి పిలుపునిచ్చారు.

Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68